సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక


RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 20 - ఆదివారం 26 ఫిబ్రవరి, 2017 సంపుటి : 2 సంచిక 22 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

## 'పౌరులు-చట్టాలు'




**త్వరలో 'లీగల్‌కాలమ్'**

ప్రతిపౌరుడికీ తమదేశ చట్టాలతో అవినాభావ సంబంధం ఉంటుంది. చట్టాల గురించి కనీస పరిజ్ఞానం లేకపోతే, ఎంత మేధావులకైనా ఇబ్బందులు తప్పవు. మా పాఠకులకు న్యాయ పరిజ్ఞానం కలిగించడానికి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది, రచయిత- కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ 'పౌరులు-చట్టాలు' పేరుతో 'లీగల్‌కాలమ్' నిర్వహిస్తారని తెలియజేయటానికి సంతోషిస్తున్నాం.



పాఠకులు తమ న్యాయ సందేహాలు నేరుగా ఫోను ద్వారా తెలుసు కోవచ్చు.

- కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
8495 68901, 83309 68901

- ఎడిటర్

## భక్తుల మనోభావాలు గౌరవించాలి



**మధు, రాజధాని ప్రతినిధి-అన్నవరం :** అన్నవరం పరమ పవిత్ర పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న తరుణంలో రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిమంది భక్తులు దర్శనమునకు విచ్చేయుచున్నారు. తూర్పు రాజగోపురం వద్ద ఉన్నా రావిచెట్టు చాలా ప్రశస్తమైనది. కార్తిక మాసంలో భక్తులు రావిచెట్టు చుట్టూ తిరుగుతూ భక్తితో ప్రదక్షిణాలు చేస్తూ, వత్తులు వెలిగిస్తూ మనసా వాదా కర్మణాగా వారి భక్తిని తెలుపుతూ ఉంటారు. ఈ క్రమంలో రావిచెట్టు దిగువ భాగంలో యాగశాల నిర్మాణంనకు దేవస్థానం వారు పునాదులు కొరకు గోతులు తవ్వి సిద్ధమవుతున్నారు. ఇక్కడ భక్తులు అసౌకర్యం కల్పించే చెప్పుల స్టాండు రావిచెట్టు దిగువ భాంగలో గతంలో రాజధాని వార్తల నందు భక్తుల యొక్క మనోభావాలను గౌరవించండి అని వార్త ప్రచురణ జరిగింది. ఈ అంశంపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి స్పందించకపోవడం శోచనీయం. భక్తులు మనోభావాలను గాలికి వదిలివేసి రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు, దేవాదాయ శాఖ హైదరాబాద్ వారిచ్చిన మౌలిక ఆదేశాలను పెడ చెవిన పెట్టేన తీరు, భక్తులు నమస్కరించే నమస్కారాలు కూడా రావిచెట్టు చుట్టూ తిరుగుతూ పెడుతున్నా నమస్కారాలు దేవుడికా లేక చెప్పుల స్టాండ్ కా అనే అనుమానం కార్యనిర్వహణాధికారి వారికి కలగక పోవడం కడు శోచనీయం. తూర్పుగోదావరి జిల్లా అన్నవరం దేవస్థానం నకు చెందిన పీఆర్ఓ తులారాముడును హిందూ ధార్మిక పరిరక్షణ సమితి కార్యదర్శిగా నియమించారని తులారాముడు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా నందు 16 మంది సభ్యులతో కూడిన కౌన్సిల్ ను ఏర్పాటు చేస్తారని ఈరోజుకు కాకినాడ లో సభ్యులుగా, కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని పరిరక్షణ సమితి కృషికి అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తానని రాజధాని వార్తకు తెలిపినారు. పీఆర్ఓ తులారాముడును సమితి కార్యదర్శిగా నియమించడం ఆనందదాయకం అని నియామకం పట్ల దేవస్థానం సిబ్బంది గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.





తమిళనాడు అసెంబ్లీలో పేపర్లు చించి, కుర్చీలు విసిరేస్తున్న ఎమ్మెల్యేలు

# గందరగోళం

**సమర్థవంతమైన నాయకులు మృతి చెందితే రాష్ట్రం ఎంత గందరగోళ పరిస్థితులకు లోనవుతుందో మరోసారి తమిళనాడు రాజకీయాలు గుర్తు చేస్తున్నాయి.**

**చెన్నై :** కడపటి వార్తలు అందుకునే నాటికి తమిళనాడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో పళనిస్వామి బలపరీక్ష ఎదుర్కొంటున్నారు. మూజువాణి ఓటుతో బలనిరూపణ చేసుకోవాలని సీఎం పళనిస్వామికి స్పీకర్ అవకాశమిచ్చారు. రహస్య ఓటింగ్ నిర్వహించాలని డీఎంకే, పన్నీర్ వర్గం పట్టుబట్టింది. అయితే రహస్య ఓటింగ్‌ను స్పీకర్ తిరస్కరించారు. దీంతో డీఎంకే, పన్నీర్ స్వామి వర్గం ఎమ్మెల్యేల నినాదాలతో హోరెత్తించారు. నినాదాల మధ్యనే ఓటింగ్ ప్రారంభమైంది. పోటాపోటీ నినాదాలతో అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. అసెంబ్లీలో ప్రస్తుతం 231 మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కాగా ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలంటే 116 మంది మద్దతు అవసరం. సభ్యులను మొత్తం ఆరు డివిజన్లుగా విభజించి ఓటింగ్ నిర్వహించాలని స్పీకర్ నిర్ణయించారు. మొదటి డివిజన్‌లో మొత్తం 38 మంది సభ్యులు పళనిస్వామికి అనుకూలంగా ఓటు వేశారు.

### మీడియాపై ఆంక్షలు

మీడియాపై ఆంక్షలు విధించడంతో అసెంబ్లీ నుంచి ఎటువంటి సమాచారం బయటికి రావడానికి అవకాశం లేదు. శుక్రవారం ఉదయం ఎవ్వరికీ మద్దతివ్వబోమని, శాసనసభకు హాజరవ్వమని తెలిపిన డీఎంకే నాయకుడు స్టాలిన్ సాయంత్రానికి మాట మార్చారు. అసెంబ్లీకి హాజరవుతామని ఎం జరుగుతుందో చూడండని సెలవిచ్చారు. నిజానికి ఈ సమస్య అధికార పార్టీ ఏఐఏడీఎంకేది ..కాగా అసెంబ్లీలో రభస చేస్తూ తీవ్ర గందరగోళానికి తెర లేపారు. కుర్చీలు, డస్ట్‌బిన్‌లు గాల్లోకి ఎగిరాయి. దీంతో స్పీకర్ సభను ఉదయం వాయిదా వేశారు. అనంతరం ఒంటిగంటకు మొదలైన సమావేశాలు కూడా అదే తరహాలో సాగడంతో సభ ముందుకు సాగకపోవడంతో, స్పీకర్ ధన్‌పాల్ మూడు గంటలకు వాయిదా వేశారు. ఓడిపోతానన్న భయంతోనే పన్నీర్ సెల్వం డీఎంకే సభ్యులతో సమావేశంలో గందరగోళం సృష్టిస్తున్నారని పళనీస్వామి విమర్శించారు. తమిళనాడు మొత్తం అసెంబ్లీ స్థానాలు 234 కాగా, జయలలిత మరణం తర్వాత అధికార అన్నాడీఎంకే సభ్యుల సంఖ్య 233కు చేరుకున్నాయి. పన్నీర్ సెల్వం వర్గానికి 11 మంది మద్దతు లభించింది. కాంగ్రెస్ సభ్యులు 8 మందికాగా ఐయూఎంఎల్‌కు ఒక సభ్యుడు ఉన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో రెండు వేలమంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాటు చేసి, అదనపు బలగాలను సిద్ధంగా ఉంచారు. పదేపదే స్పీకర్ పోడియం వద్దకు డీఎంకే సభ్యులు చేరి రభస చేస్తున్న నేపథ్యంలో స్పీకర్ చౌక్కా కూడా చిరిగింది.

## పళనిస్వామికే పట్టం



ఎట్టకేలకు బలపరీక్షలో ముఖ్యమంత్రి పళనిస్వామి ప్రభుత్వం విజయం సాధించింది. ప్రధాన ప్రతిపక్షం డీఎంకె, కాంగ్రెస్ సభ్యులు లేకుండా శనివారం మధ్యాహ్నం మూడుగంటలకు ఓటింగ్ నిర్వహించారు స్పీకర్ ధనపాల్. అంతకుముందు సభలో సభ్యుల వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసిన సభాపతి, సభ నుంచి డీఎంకె సభ్యలను బహిష్కరించడంతో పళనిస్వామి సునాయాసంగా గట్టెక్కారు.

పళనికి అనుకూలంగా- 122 మంది, వ్యతిరేకంగా 11 మంది సభ్యులు ఓటు వేశారు. దీంతో బలపరీక్షలో పళనిస్వామి విజయం సాధించినట్టు స్పీకర్ ప్రకటించారు. అసెంబ్లీ నుంచి అన్నాడీఎంకె సభ్యులు నేరుగా జయలలిత సమాధిని సందర్శించి, అక్కడనుంచి ముఖ్యమంత్రి పళనిస్వామి బెంగుళూరుకి వెళ్లనున్నారు. సెంట్రల్ జైలులోవున్న చిన్నమ్మని కలిసి ఆశీర్వాదం తీసుకోనున్నారు.


**ప్రధాన కార్యాలయం :**
ప్లాట్ నెం : 126
4వ అంతస్తు, శ్రీవెన్ బిల్డింగ్
పిజ్జా హట్ పక్కన వినాయక్ నగర్, గచ్చిబౌలి
హైదరాబాద్ - 500032
ఫోన్ నెంబరు :040-23009648149

మై స్టోర్ MY STORE
Its your Budget Store
VV Innovations Group
www.mystores.online

**ప్రాంతీయ కార్యాలయం**
30: 64-8-10/2 ప్లాట్ నెం. 1ఏ, & 1బి
సూర్య పార్క్ వ్యూ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దగ్గర,
పటమటలంక, విజయవాడ
ఫోన్ నెం. 0866-3244744,3244944

ఖమ్మం



అనంతపురం



వివిధ ప్రదేశాల్లో డీలర్ల సమావేశాలు

వైజాగ్



విజయనగరం, శ్రీకాకుళం



భారతీయ నిత్యావసర వ్యాపార రంగంలో సరికొత్త విప్లవం మా మైస్టోర్... ధరలపై పోరాటం చేయడానికి వినియోగదారుల ముందుకు రాబోతోంది. దీన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి కొనుగోలుదారుడూ లాభాలను ఆర్జించాలనేదే మా ప్రధాన లక్ష్యం. నాణ్యమైన నిత్యావసరాలను అన్ని వర్గాల వారికి అందించడమే మా అభిమతం. ..
త్వరలో మీ ఊరిలో.. మీ వీధి చివర ప్రారంభం కాబోతోంది.

"ప్రియమైన వినియోగదారులు రండి..
మెరుగైన భారత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కండి"

**మైస్టోర్ ప్రధాన లక్ష్యాలు**

- మైస్టోర్‌లో ప్రతి వస్తువూ.. ఎం. ఆర్.పి. ధర కంటే తక్కువ ధరకే అమ్మబడును.
- కల్తీ లేని నాణ్యమైన సరుకులు అందించబడును
- నూరు శాతం బ్రాండెండ్ వస్తువులు అమ్మడమే మైస్టోర్ ప్రాధాన్యం.
- మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వినియోగదారులకు లబ్ధి చేకూర్చడమే మా ఆకాంక్ష.
- మార్కెట్‌లో నానాటికీ పెరుగుతూ పోతోన్న ధరలపై సర్జికల్ స్ట్రైక్ చేసి తక్కువ ధరలకు వినియోగదారునికి అందించాలనేది మా ప్రధాన అజెండా.
- దేశీయ వస్తువులను చౌకధరలకే అమ్మకం జరిపి మేకిన్ ఇండియాలో మైస్టోర్ సైతం భాగస్వామ్యం అవుతోంది.
- నగదు రహిత లావాదేవీలను ఆహ్వానించి... మైస్టోర్ నవ శకానికి నాంది పలుకుతోంది.
- అన్ని రకాల క్రెడిట్, డెబిట్, డిజిటల్ కార్డులతో కొనుగోలు చేసే సౌలభ్యం కల్పిస్తోంది.
- మైస్టోర్ లో భాగస్వామ్యం కావాలనుకునే యువతకు వ్యాపార అవకాశాలను కల్పించి గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఆసరా చూపుతోంది.



శ్రీనివాసరావు పోతిని
ఛైర్మన్,
వి.వి. గ్రూప్ ఆఫ్ కంపెనీస్




విజయ్‌చౌదరి త్రిపురనేని
మేనేజింగ్ డైరెక్టర్
వి.వి.ఇన్నోవేషన్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్



రాజేష్ చలసాని, ఎంబీఏ (బిట్స్)
సి.ఈ.ఓ, మైస్టోర్



అనురాగ్ పర్వతనేని, సి.ఎ
సి.యఫ్.ఓ.
వి.వి.ఇన్నోవేషన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్



డా.ఎం. ప్రసాద్‌రావు, పి.హెచ్.డి
సి.ఈ.ఓ.
వివి. ఇన్నోనేషన్స్ గ్రూఫ్ ఆఫ్ కంపెనీస్

# రాజధాని వార్తలు

కలం

## పల్లకీల మోత

చంద్రబాబునాయుడుకు రాష్ట్రంలో ఎప్పుడూ ఏదో ఉత్సవం జరుగుతూ ఉండాలి. అదిలేకపోతే సమస్యలపై ప్రజలు, ప్రతిపక్షాలు విరుచుకు పడతారేమో నని భయం కాబోలు...అందుకే జనాల్ని, పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టిస్తుంటారు. ఈనెల 10 నుంచి 12 వరకు జరిగిన మహిళా పార్లమెంటే రియన్ సదస్సు చూస్తే ఇదివరలో పెద్దలు చెబుతున్న మాటలు గుర్తుకు రాక మానవు. అదే ఇంట్లో ఈగల మోత...బయట పల్లకీ మోత అని, ఇంటి ఆడపడచును అవమానించి, ఊర్లోవాళ్లని పట్టుచీరలతో పంపినట్టు ఉంది కార్య క్రమం ఆధ్యాతం..రెండోరోజు సదస్సుకు వచ్చిన రోజాను పోలీసులు ఎందుకు వెనక్కి తిప్పి పంపారో తెలీదు. ఇప్పుడు రాష్ట్ర ప్రజలను వేధిస్తున్న ప్రశ్న ఏమంటే అసలు రోజాకు ఆహ్వానాలు ఎందుకు పంపారు? పంపితే ఎందుకు సమా వేశాలకు హాజరు కానివ్వలేదు. నిఘా వర్గాలవద్ద పక్కా సమాచారం ఉంది, ఆమె సదస్సులో అల్లర్లు సృష్టిస్తారని అంటున్నారు. నిజమే అది ఆమె గన్నవరం విమానాశ్రయంలో దిగిన తర్వాత తెలిసిందా ? అంతకుముందు నిఘాసంస్థ ఈ విషయాలపై జాగరూకతతో వ్యవహరించికదా ఆహ్వానాలు పంపాల్సింది. అంత నిస్తేజంగా నిఘా వర్గాలు ఉంటాయా ? రోజా ఏమైనా గందరగోళం సృష్టించ డానికి ప్రయత్నించి ఉంటే అక్కడ భారీ బందోబస్తు ఉందికదా? ఎవ్వరికీ తెలియని విషయం ఏమంటే బౌద్ధ మత గురువు దలైలామా విషయంలో కూడా ఇదే జరిగింది. చైనాతో సంబంధాలు కోరుకున్న ప్రధాని, ఆయన రాకతో మహిళా పార్లమెంటేరియన్ సదస్సు హాజరును రద్దు చేసుకున్నారు. ముఖ్యమంత్రి ఆయనతో అంటీ ముట్టనట్లు వ్యవహరించారు. నా మనస్సంతా అమరావతిని చూడాలని ఉందన్నా దలైలామా తెలిపినా అధికారులు స్పందించక పోవడం దారుణం. రాష్ట్రంలో ప్రతిపక్షాలు మాట్లాడితే అభివృద్ధి వ్యతిరేకులని అధికార పక్షం విరుచుకుపడటం ప్రజాస్వామ్య వాదులకు మింగుడు పడని అంశంగా ఉంది. ప్రతిపక్షనాయకుడు జగన్ ప్రత్యేక హోదాకోసం విశాఖపట్నం వస్తే విమానాశ్రయంలోనే పోలీసులను పెట్టి వెనక్కు పంపడం, ఇదే పరిస్థితి రోజాకు ఎదురవడం ప్రజలను కలవర పెడుతూ, అధికారం దుర్వినియోగం చేస్తున్నారన్న భావన సామాన్య జనంలోకి వెళుతోందని పాలకులు గుర్తించాలి.

ఆహ్వానాలు అందినవారంతా కార్పొరేట్ సంస్థలు, లేదా వ్యక్తులు రాజకీయ నాయకులే కదా? మామూలు వారికి ఒక్కరికి కూడా మాట్లాడే అవకాశం కల్పించలేదు. మేథాపాట్కర్, బృందాకారత్, అరుంధతీరాయ్, ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో ప్రాణాలకు తెగించి పోరాడుతున్న ప్రొఫెసర్ బేలా భాటియా వంటి సామాజిక రచయిత్రులకు చోటు లేకపోవడం, ప్రతినిత్యం మహిళల హక్కుల కోసం పోరాడుతున్న వామపక్ష మహిళానేతలకు కొంచెం కూడా స్థానం ఇవ్వకపోవడం శోచనీయం. అక్కడ పాల్గొన్న మహిళావేత్తలంతా ఈ కార్యక్రమం అయిపోయిన తర్వాత ఎవరి వ్యాపారాలు, లేదా రాజకీయాలు వాళ్లు చూసుకునే వారే తప్ప... నిరంతరం మహిళల కోసం నినదిస్తున్న వారు ఎవ్వరినీ ఆహ్వానించకపోవడం విచారకరం. ఇంకా గిరిజన మహిళాల సమస్యలకు చోటేలేదు. ఈ కార్యక్రమంతో అధికార పార్టీ నాయకులు డబ్బులు వెనకేస ుకున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

జమ్ముకాశ్మీర్ స్పీకర్ డాక్టర్. షెహనాజ్ మాట్లాడుతూ మహిళా సభ్యులు మైక్ అందుకోగానే కట్ చేయడం సరికాదనడం గుర్తించదగిన అంశం. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ మిత్రపార్టీలుగా ఉన్న తెలుగుదేశం, బీజేపీ పార్టీలు 33 శాతం మహిళాబిల్లును ప్రవేశపెట్టే దిశగా వారి ప్రసంగాలు లేకపోవడం నిరాశాజనకంగా ఉన్నాయి. ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజా సమస్యలను స్మ్మశించి పక్కనపెట్టడం రాజకీయ మేధావితనం అనిపించుకోబోదు. సభలు, సదస్సులు కంటే ముఖ్యమైన అంశం రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం. ప్రజలకు ప్రజాసామ్యంపై భరోసా కల్పించి, చిత్తశుద్ధితో వ్యవహరించడం అతిముఖ్యమైనది. పాలనలో పారదర్శకత పాటించి, సామాన్య మహిళకు కూడా సమాన అవకాశాలు అందిస్తారన్న భరోసా కల్పించడమే జాతీయ మహిళాసదస్సు లక్ష్యం అవ్వాలి. అప్పుడే ఏ సదస్సు, సమావేశానికికైనా ప్రయోజకత్వం చేకూరుతుంది.

## వృద్ధి రేటు మెరుగవుతుంది

### ఆర్‌బీఐ గవర్నర్



**న్యూఢిల్లీ :** రూ.500, రూ.1,000 నోట్ల రద్దు నూపథ్యంలో భారత అర్థిక వృద్ధి రేటు మెరుగ్గా కోలుకుంటుందని భారత రిజర్వు బ్యాంకు గవర్నర్ ఉర్జిత్ పటేల్ శుక్రవారం చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రక్షణాత్మక వాణిజ్య విధానానికి సమర్థవంతంగా మార్పు చెందడం, ప్రపంచీకరణతో కొనసాగడం ఒక ప్రత్యేక స్థితే అయినప్పటికీ స్వేచ్ఛా వాణి.్యం నుంచి భారత్ లబ్ధి పొందుతుందన్నారు. ఒక వార్తా చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉర్జిత్ మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థలోకి తిరిగి నోట్లను ప్రవేశపెట్టడం ప్రణాళికబద్ధంగా వేగంగా జరిగిందన్నారు. తక్కువ సమయంలో వృద్ధి రేటు పడిపోయినప్పటికీ అది మెరుగవుతుందని ప్రతి ఒక్కరూ అంగీకరిస్తున్నారని చెప్పారు. గత అర్థిక వృద్ధి రేటు 7.1 శాతం నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 6.9 శాతానికి తగ్గినట్లు ఆర్‌బీఐ గత వారం ఆర్‌బీఐ పేర్కొంది. కానీ 2017-18లో తిరిగి 7.4 శాతానికి వెళుతుందన్నారు. చెలామణిలోని 86 శాతం కరెన్సీని రద్దు ప్రయోజనాలకు కొంత సమయం పడుతుందన్నారు. భారత్ జీడీపీ వృద్ధి రేటు 9 శాతానికి ఎప్పుడు చేరుకుంటుందన్న ప్రశ్నకు ఆర్‌బీఐ గవర్నర్ మాట్లాడుతూ వృద్ధి రేట్లకు సంబంధించి స్థిరమైన అంచ నాకు రావడం కష్టసాధ్యమని వివరించారు. భూమి, కార్మికులకు సంబంధించి ప్రాథమిక సంస్కరణలు జరిగితే అత్యధిక వృద్ధి రేటు సాధ్యమవుతుందన్నారు.7.5 శాతం వృద్ధి రేటు నిరాశజనకమైనదేమీ కాదని చెప్పారు. ట్రంప్ రక్షణాత్మక విధానం వైపుగా అమెరికా అడుగులు వేస్తుండటంపై వైపుగా అమెరికా అడుగులు వేస్తుండటంపై ఆర్‌బీఐ గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ప్రపంచానికి ఆందోళన కలిగించే విషయం. అయితే ఈ విధానాన్ని సరైన విధంగా తాము నిర్వహించగలం' అని ఆయన తెలిపారు.

## రాజధాని గ్రామాల్లో విద్యుత్ బిల్లులు చెల్లింపు తేదీలు

**రాజధాని ప్రతినిధి-రాయపూడి :** తుళ్ళూరు మండల కేంద్రమైన 10 గ్రామాల్లో విద్యుత్ బిల్లులు చెల్లింపులకు సంబంధించిన తేదీలను విద్యుత్ బిల్లు కలెక్టర్ ఎస్ఎం జానీ తెలిపారు. ప్రతినెలా రాయపూడిలో 5,8,16,22 తేదీల్లోనూ, మందడంలో 14,17,23,28,31, వెలగపూడి 13,19,27 ఉద్దడ్రాయునిపాలెం 4,15,20 మాల్కాపురం 24,7, తాళ్ళాపాలెం 1,2 నెక్కల్లు 25 వడ్డమాను 2,6 ఉద్దడ్రాయునిపాలెం 4 తేదీల్లో విద్యుత్ బకాయిలను చేపడతానని జానీ తెలిపారు. మోదుగు లంకయపాలెం ఒకగంట చెల్లింపు సమయం ఏర్పాటు చెస్తామని బిల్లు కలెక్టర్ అన్నారు. వినియోగదారులు ప్రతి నెలా ఆయా తేదీల్లో విద్యుత్ బిల్లులు చెల్లింపుకు సిద్ధంగా ఉండాలని బిల్లు కలెక్టర్ రాజధాని వార్తా పత్రికకు తెలియజేశారు. మరిన్ని వివరాలకోసం 9849460485 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.

## గబ్బర్‌సింగ్‌లా మారారు!

### మోదీపై రాహుల్ గాంధీ విసుళ్లు



**రాయ్‌బరేలీ :** 'ఉత్తరప్రదేశ్ కు తాను దత్తపుత్రుడిని' అంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసినా వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. మోదీ ఎక్కడకు వెళ్తే అక్కడ బంధుత్వాలు కలుపుకోవటానికి ప్రయత్నిస్తుంటారని, అక్కడి వారికి ఏవేవో వాగ్దానాలు చేసి మరచిపోతుంటారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ రాయ్‌బరేలీలో సోదరి ప్రియాంక వాద్రాతో కలిసి ఎన్నికల సభలో ప్రసంగించారు. ఎస్పీ- కాంగ్రెస్ పొత్తున సినిమాలో విరామం తర్వాత చేతులు కలిపే శత్రువులుగా పోల్చటంపై రాహుల్ మండిపడ్డారు. "దిల్ వాలే దుల్హనియా లేజాయేంగే సినిమాలో షారుక్ ఖాన్ మాదిరిగా మంచి రోజులు వస్తాయని చెప్పిన మోదీ.. రెండున్నరేళ్లు గడిచిపోయారు షోలే సినిమాలోని గబ్బర్ సింగ్‌లా మారిపోయారు" అంటూ పెద్ద నోట్ల రద్దును గుర్తు చేశారు. నరేంద్ర మోదీ శుష్క వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత ఎన్నికల్లో మొట్టమొదటి సారిగా ప్రచార సభలో పాల్గొన్న ప్రియాంక వాద్రా ప్రధాని నరేంద్ర మోదీని లక్ష్యం చేసుకునే ప్రసంగించారు. ఆమె కొద్ది సమయం పాటు మాత్రమే మాట్లాడారు. యూపీకి దత్తపుత్రుడిని అంటూ మోదీ చేసిన వ్యాఖ్యాలను తిప్పికొట్టారు. రాష్ట్రానికి బయటి నుంచి వచ్చే నాయకుడు అవసరంలేదరన్నారు.

## మంత్రి అల్లుడికోసం రోడ్ల వెడల్పు

- యుద్ధప్రాతిపదికన ఇళ్లు, దుకాణాల కూల్చివేతకు సిద్ధం
- ఆందోళనలో స్థానికులు

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** అల్లుడంటేనే అత్తవారింట అన్ని రాజ మర్యాదలు జరుగుతాయి. ఇక మంత్రి అల్లుడి కంటే చెప్పేదేముంటుంది... రాజమర్యాదలే కదా! పక్క జిల్లాకు చెందిన మంత్రి అల్లుడు నిర్మించబోయే ఫైవ్‌స్టార్ హోటల్‌కు అనుమతులు రావాలంటే..రోడ్డు విస్తరణ జరగాలి. ప్రస్తుతం 40 అడుగుల ఉన్న రోడ్డును 60 అడుగులకు విస్తరిస్తే తప్ప అనుమతులు రావు. అందుకే అక్కడ ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయిందనే సాకు చూపుతూ రోడ్డు విస్తరించాలని నిర్ణయించి, స్థానికులకు నోటీసులు ఇచ్చేశారు. నిజానికి ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేవు. రోడ్డు విస్తరణలో ఇళ్లు, దుకాణాలు కోల్పోతున్న బాధితులు విజయవాడలో టీడీపీ ప్రజాప్రతినిధులను కలిసి, గోడు వెల్లబోసుకున్నా ఫలితం లేకుండా పోయిందని , అధికార పార్టీ ప్రజాప్రతినిధులు వెటకారంగా మాట్లాడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.


బందరు రోడ్డులో చెన్నుపాటి పెట్రోల్ బంకు నుంచి వైవీ రావు ఆస్పత్రి రోడ్డు చివరలో మంత్రి అలుడికి తన తండ్రి పేరిట ఉన్న 4 ఎకరాల స్థలంలో ఫైవ్‌స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్ నిర్మిస్తున్నారు. ఇంతటి భారీ నిర్మాణానికి అనుమతులు రావాలంటే... నిబంధనల ప్రకారం అక్కడ రోడ్డు వెడల్పు 60 అడుగులు ఉండాలి. ప్రస్తుతం 40 అడుగుల వెడల్పే ఉంది. ట్రాఫిక్ లేని రోడ్డని 40 అడుగుల అయినా అనుమతులు ఇవ్వాలని కార్పొరేషన్ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. సాధ్యం కాదని వారుతేల్చి చెప్పడంతో.. మంత్రిస్థాయిలో మంత్రాంగం నడపడంలో 40ని 60 అడుగులకు విస్తరించడానికి కార్పొరేషన్ అంగీకరించింది.

### మాకు ట్రాఫిక్ ఇబ్బందులు లేవు

40 అడుగుల రోడ్డుపై ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేవని స్థానికులు కార్పొరేషన్ అధికారులకు మొరపెట్టుకున్నా, "మంత్రి గారి అల్లుడు చెప్పారు, ట్రాఫిక్ లేకున్నా ఉన్నట్లే" అంటూ అధికారులు నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. రోడ్డును 60 అడుగులకు విస్తరించడానికి కార్పొరేషన్ సిబ్బంది మార్కింగ్ చేశారు. రేపోమాపో ఇళ్లు, దుకాణాలు కూల్చేస్తామంటున్నారు. ఈ రోడ్డు చివరన బందరు కాలువ ఉండటంతో అక్కడ భవిష్యత్తులో కూడా ట్రాఫిక్ పెరిగే అవకాశం లేదని స్థానికులు తెలిపారు. విజయవాడలో చాలా ప్రాంతాలు నిత్యం ట్రాఫిక్‌తో అస్తవ్యస్తం అవుతుంటే వాటిని 60 అడుగులకు విస్తరించకుండా, మంత్రి అల్లుడి కోసం రద్దీ లేని రోడ్డుపై అధికారులు యుద్ధప్రాతిపదికను చర్యలు చేపట్టడం స్థానికులను కలవరపెడుతోంది.

## ఏపీ మరో సిలికాన్ వ్యాలీ

- జూన్‌లో రూ.200 కోట్లతో హార్డ్‌వేర్ టెక్నాలజీ కాంప్లెక్స్
- 8 ఐటీ కంపెనీలను ప్రారంభించిన చంద్రబాబు




**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ మరో సిలికాన్ వ్యాలీగా తయారవుతుందనడంలో ఎలువంటి సందేహం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ ఆటోనగర్‌లో ఇండ్‌వెల్ టవర్స్ ఐటీ సర్వీస్ టెక్‌పార్క్‌లో ఏర్పాటు చేసిన ఎనిమిది ఐటీ కంపెనీలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే విశాఖపట్నంలో తొమ్మిది ఐటీ కంపెనీలు వచ్చాయని, రాబోయే కాలంలో వీటి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. విజయవాడలో 20 ఐటీ కంపెనీలు తమ కార్యకలాపాలను ప్రారంభించడానికి ముందుకు వచ్చాయని, ఇప్పుడు ముందుగా ఎనిమిది కంపెనీలు ఏపీఎస్ఆర్‌టీ కింద రావడం సంతోషదాయకమని, ఈ సర్వీస్ సెంటర్‌లో ట్రైనింగ్, జాబ్స్ కల్పిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలోచదువుకున్న వారు ప్రపంచం నలుమూలల ఉన్న ఐటీ కంపెనీలలో పనిచేస్తున్నారని, అటువంటి వారందర్నీ వారు పుట్టిన ప్రాంతంలో కంపెనీలు ప్రారంభిండానికి ఆహ్వానిస్తున్నామని చెప్పారు. హైదారాబాదులో ఉన్న హైటెక్ సిటీ కంటే మెరుగైన టెక్నాలజీని ఆంధ్రప్రదేశ్‌కి తెస్తామని, జూన్‌లో విజయవాడలో ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో హార్డ్‌వేర్ టెక్నాటజీని రూ.200 కోట్లతో 106 షాప్స్ ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. హార్డ్‌వేర్ ఎక్యూప్‌మెంట్ కోసం ప్రపంచ నలుమూలల నుంచి విజయవాడకు వచ్చేలాగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఒక బెస్ట్ ఎకోపార్క్ క్రియేట్ చేస్తామని చెప్పారు. హైదరాబాద్, బెంగళూరుల కంటే అమరావతి విజయవాడలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఏర్పాటుకు ప్రాముఖ్యం కల్పించనున్నట్లు తెలిపారు. గతంలో హైదరాబాద్‌ను నాలెడ్జ్ చేయడానికి అధిక ప్రాముఖ్యం ఇచ్చానని, భవిష్యత్తులో అమరావతిలో ఐటీని భారీ ఎత్తున ప్రమోట్ చేయనున్నట్లు చెప్పారు. రాబోయే కాలంలో నాలెడ్జ్‌దేహవా అన్నారు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలను ప్రమోట్ చేయడానికి ప్రపంచం అంతా తిరిగానని, దాని ఫలితంగానే నేడు హైదబారాద్ సాఫ్ట్‌వేర్ హబ్‌గా తయారైందన్నారు.

మైక్రోస్టాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌ను కలిసి ల్యాప్‌టాప్ ద్వారా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వడంతో అతను ముగ్దుడయ్యారన్నారు. ఆనాడే హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం పెట్టాలని కోరానని, దాని ఫలితంగానే హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సెంటర్ ఏర్పాటైందని వివరించారు. సమైక్యాంధ్రలో సాంకేతిక విద్యను ప్రమోట్ చేయడానికి రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీల ఏర్పాటుకు అనుమతి ఇచ్చానన్నారు. నేడు విజయవాడలో ప్రారంభించిన ఎనిమిది ఐటీ కంపెనీల ద్వారా 650 ఉద్యోగాలు లభిస్తున్నాయని, ఇది ప్రారంభం మాత్రమేనని, రాబోయే కాలంలో వేల ఉద్యోగాలు రానున్నాయని ప్రకటించారు. టెక్నాలజీ కోసం ఆలోచిస్తున్నానని, రాబోయే 10 సంవత్సరాల అమరావతి నుంచే రచిస్తానని తెలిపారు.

అమరావతి నుంచే ప్రపంచానికి నాలెడ్జ్ అందించేలాగా అన్ని కంపెనీల డెరెక్టర్లు, ప్రజలు సహాకరించాలని అప్పుడే అమరావతి ఒక నాలెడ్జ్ హబ్‌గా తయారవుతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి ఏపీ ఎన్ఆర్‌టీ రూపొందించిన ఉద్యోగ అవకాశాలు, శిక్షణకు సంబంధించిన వివరాలు ఉంటాయని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచారశాఖ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఏపీఎన్ఆర్డఈ సీఈవో రవికుమార్, ఎనిమిది కంపెనీల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## మరో మైలురాయి దాటిన ఇస్రో

- 4 టన్నుల ఉపగ్రహాలు పంపే సత్తా
- 'జీఎస్ఎల్వీ - మార్క్3' విజయవంతం
- మారించలో జీశాట్- 19తో రోదసిలోకి



**శ్రీహరికోట :** ఒకే రాకెట్‌లో 104 ఉపగ్రహాలను రొదసిలోకి విజయవంతంగా ప్రయోగించి సత్తా చాటుకున్న ఇస్రో మరో మైలురాయిని దాటింది. ఏకంగా 4 టన్నుల భారీ ఉపగ్రహాలను రోదసిలోకి చేరవేయగలిగే సత్తాను సొంతం చేసుకుంది. శుక్రవారం నిర్వహించిన జీఎస్ఎల్వీ - మార్క్ 3 క్రయో ఇంజన్‌కు పూర్తి భూస్థిర కక్ష్య పరీక్ష విజయవంతమైంది. తమిళనాడు మహేంద్ర గిరిలోని ఐపీఆర్సీ కేంద్రంలో ఈ పరీక్షను నిర్వహించారు. ప్రయోగ సమయంలో 640 సెకన్లు ఈ క్రయోఇంజన్ పనిచేయాల్సి ఉంది. ఆ సమయంలో భూస్థిర పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. దీంతో ఇక నాలుగు టన్నుల ఉపగ్రహాలు ప్రయోగించే సత్తా ఇస్రోకు సమకూరినట్లు అయ్యింది. మార్చిలో జీఎస్ఎల్వీ - మార్క్3 రాకెట్‌ను ప్రయోగించే సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ రాకెట్ ద్వారా మన దేశ కమ్యూనికేషన్ రంగానికి అవసరమైన భారీ ఉపగ్రహం 'జీశాట్ -19' ను ప్రయోగించనున్న జీఎస్ఎల్వా -ఎఫ్ 09 రాకెట్‌కు చెందిన రెండో దశ పరికాలు శుక్రవారం రాత్రి షార్‌కు చేరాయి. మహేంద్రగిరిలోని ఐపీఆర్సీ నుంచి ఈ పరికరాలను రెండు కంటైనర్లలో రోడ్డు మార్గాన షార్‌కు తీసుకువచ్చారు.అయితే మూడో దశ క్రయోఇంజన్‌లో సాంకేతిక లోపం ఉండటాన్ని ఇప్పటికే గుర్తించారు. ఈప్రయోగం ఏప్రీల్‌లో నిర్వహించే అవకాశం ఉంది.

## ములాయంకు ప్రతిష్టగా మారిన కోడలు, సోదరుడి గెలుపు

### లక్నో కన్నాట్, జస్వంత్‌నగర్‌ల్లో ప్రచారం



**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని లక్నో కన్నాట్, జస్వంత్‌నగర్ స్థానాల్లో చిన్న కోడలు అపర్ణ, సోదరుడు శివపాల్‌ల పోటీ సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్‌కు ప్రతిష్టాత్మంగా మారింది. అనేక రాజకీయ సంక్షోభాలను ఎదుర్కొన్న ఈ 77 ఏళ్ల రాజకీయ యోధుడు తొలి రెండు దశల పోలింగ్‌లో ప్రచారం చేయలేదు. అయితే తన కుటుంబ సభ్యుల కోసం ఫిబ్రవరి 19న మూడో దశ ఎన్నికల ప్రచారానికి ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారు. కుమారుడు అఖిలేష్ యాదవ్ ఎస్పీని చేజిక్కించుకున్న తర్వాత పార్టీలో సమీకరణలు మారాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల్లో పార్టీ విజయం ఎంత ముఖ్యమనే విషయాన్ని తన మూడు ఎన్నికల ప్రచార సభల్లో ములాయం పేర్కొన్నారు.' ఇక్కడ నుంచి ఆయన విజయం సాధించడం.. శివపాల్‌కు, నాకు ఎంతో అత్యంత ముఖ్యం' అని పార్టీ ప్రాబల్యం కలిగిన జస్వంత్ నగర్‌లోని రెండు ర్యాలీల్లో ములాయం స్పష్టం చేశారు. జస్వంత్ నగర్‌కు చెందిన తహ బ్లాక్‌లో తన 30 నిముషాల ప్రసంగంలో ఎస్పీ, కాంగ్రెస్ కూటమి అంశాన్ని ప్రస్తావించకుండా ప్రచారాన్ని ప్రారంభించారు. అలాగే లక్నో కన్నాట్‌లో తన చిన్న కోడలుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ ఎన్నికలు తన రాజకీయ గౌరవానికి సంబంధించినవిగా పేర్కొన్నారు. సంప్రదాయంగా కాంగ్రెస్ ప్రాబల్యం కలిగిన ఈ స్థానంలో మైనార్టీల వైపే అందరి చూపు ఉంది. అయితే తాను ముఖ్యమంత్రిగా ఉన్నపుడు అయోధ్య విషయంలో ఏవిధంగా వ్యవహారించారనే విషయాన్ని గుర్తు చేశారు. 1990ల్లో పరిస్థితి అదుపునకు తీసుకున్న కఠిన చర్యలను ప్రస్తావించారు. 'దేశ సమైగ్రత, సమైక్యత కోసం తన ప్రభుత్వాన్ని త్యాగం చేశానని తెలిపారు. పార్టీలో శివపాల్, అపర్ణలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ములాయం ఇప్పుడు పార్టీలో అంతసౌకర్యవంతంగా లేరు. పార్టీలో సమీకరణలు మారిన తర్వాత శివపాల్ ఏకాకిగా మారారు. పార్టీ ప్రముఖ ప్రచారకర్తల జాబితాలో ఆయన పేరు కూడా చేర్చలేదు,

ఇక అపర్ణ విషయానికొస్తే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా శివపాల్ లక్నో కన్నాట్ స్థానం నుంచి అపర్ణ పేరును ప్రకటించారు. అయితే ఎస్పీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు నరేష్ ఉత్తమ్ ప్రకటించిన నూతన జాబితాలో మాత్రం ఆమె పేరు లేదు. అటు తర్వాత ఆమెనే అభ్యర్థిగా ప్రకటించారు. ఇదే క్రమంలో అఖిలేష్ సతీమణి డింపుల్ తోడికోడలు అపర్ణ కోసం ప్రచారం చేశారు. ఎస్పీ-కాంగ్రెస్ కూటమికి వ్యతిరేకమైన ములాయం తొలుత ఎన్నికలు ప్రచారానికి నిరాకరించారు.

## కార్డు లావాదేవీలపై తగ్గనున్న చార్జీలు

**ముంబై :** నగదు రహిత చెల్లింపులను ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా డెబిట్ కార్డుల ద్వారా జరిపే చెల్లింపులపై వసూలు చేసే మర్చంట్ డిస్కౌంట్ రేట్లు (ఎండీఆర్) గణనీయంగా తగ్గించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల ముసాయిదా నిబంధనలు జారీ చేసింది. ఈ నెలాఖరులోగా దీనిపై అన్నివర్గాల అభిప్రాయాలు తీసుకుని వచ్చే ఏప్రిల్ నుంచే అమలు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం డెబిట్ కార్డు ద్వారా చేసే చెల్లింపులపై రూ.2,000 వరకు లావాదేవీ విలువతో 0.75 శాతం, అంతకు మించితే ఒక శాతం వరకు ఎండిఆర్‌గా వసూలు చేస్తున్నారు. ఏప్రిల్ నుంచి దీన్ని 0.3 శాతం నుంచి 0.4 శాతం మించకుండా చేయనున్నారు. పెట్రోలియం మంత్రిత్వ శాఖతో చర్చించాక డెబిట్ కార్డు ద్వారా పెట్రోల్ బంకుల్లో చెల్లించే ఎండిఆర్ చార్జీలను ఖరారు చేస్తారు. మరోవైపు ఈ సంవత్సరం జనవరి 1 నుంచి బ్యాంకులకు బకాయి ఉన్న ఎండిఆర్ చార్జీల చెల్లింపులను ఆర్‌బిఐ ప్రారంభించింది. పెద్ద నోట్ల రద్దు తర్వాత ఈ ఏడాది మార్చి వరకు ప్రభుత్వం ఎండిఆర్ ,చార్జీలు రద్దు చేసింది. అయితే ఆ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్‌బిఐ ద్వారా బ్యాంకులకు అందిస్తోంది.

## వెబ్‌సైట్లలో మాక్‌టెస్టులు

**రాజధాని ప్రతినిధి- అమరావతి :** ఏపీ ఇంజినీరింగ్- 2017, ఇతర వృత్తివిద్య ప్రవేశ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న దృష్ట్యా మాక్ టెస్టులను చేసుకునే అవకాశం కోసం ఏర్పాట్లు చేసినట్లు ఉన్నత విద్యా మండలి తెలిపింది. డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.ఎస్‌సీహెచ్ఈ.ఏపీ.గౌవ్.ఇన్/ఎంసెట్, ఐసెట్, పీజీఈసెట్, ఎడ్‌సెట్, లాసెట్, పీఈసెట్ వెబ్ సైట్ ద్వారా విద్యార్థులు ఎన్నిసారైనా, ఎప్పుడైనా మాక్ టెస్ట్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్.విజయరాజు వెల్లడించారు. విద్యార్థుల సందేహాల నివృత్తి కోసం కూడా వెబ్‌సైట్లలో అవకాశాన్ని కల్పించామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మరింత అవగాహన కోసం సీడీలను పంపామని చెప్పారు.

## నందిగామలో భారీ అగ్నిప్రమాదం

### షార్టుసర్క్యూట్‌తో రూ.కోటి ఆస్తినష్టం

**రాజధాని ప్రతినిధి-నందిగామ :** కృష్ణాజిల్లా నందిగామలో విద్యుత్తు షార్కు సర్క్యూట్ వల్ల భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఒక ఎలక్ట్రానిక్ గోడౌన్లోని పరికరాలు, ఫర్నీచర్ కాలిబూడిదయ్యాయి. దాదాపు కోటి రూపాయల వరకూ ఆస్తి బుగ్గిపాలైంది. పెద్దఎత్తున మంటలు ఎగిసిపడి, గోడౌన్లోని మూడు, నాలుగు అంతస్తులు అగ్నికి అహుతయ్యాయి. ఫ్రిజ్‌లు, టీవీలు, కూలర్లు, వాషింగ్ మిషన్లు, ఏసీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. పోలీసు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు సహాయక చర్యలు చేపట్టారు.


## ఒకే రోజులో రాజధాని ప్లాట్ల రిజిస్ట్రేషన్

### చైతన్య సదస్సులో కమిషనర్ శ్రీధర్



**రాజధాని ప్రతినిధి-అమరావతి :** రాజధాని రైతులకు అందజేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఒకే రోజులో పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ సూచించారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన అవసరం లేదన్నారు. మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ సమావేశ మందిరంలో సీఆర్‌డీఏ లోని వివిధ విభాగాల అధికారులతో విస్తృత అవగాహన సదస్సు జరిగింది. రైతులు 9.14 నమూనా ఫారాన్ని సమర్పించగానే రిజిస్ట్రేషన్ సంఖ్య ఎప్పటికప్పుడు అందుబాటు=లో ఉంచాలని శ్రీధర్ ఆదేశించారు. అలాగే సప్లిమెంటరీ అగ్రిమెంట్, ప్లాట్ రిజిస్ట్రేషన్ ఒకే రోజులో పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించే సందర్భంలో రైతులు పాస్‌పుస్తకాలు, టైటిల్‌డీడ్స్, ఇతర ఒరిజినల్ డాక్యుమెంట్లను విధిగా తీసుకురావాలనే విషయాన్ని తెలియజేయాలన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రైతులకు సహకరించే విధంగా సీఆర్‌డీఏ తరపున హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. భూసమీకరణలో భూములిచ్చిన వారి పేరు మీదే ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుందని అధికారులకు స్పష్టం చేశారు. రైతులు చెల్లించాల్సి రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంప్‌డ్యూటీలు,ఇతర రుసుములు సుమారు రూ.1.25 కోట్లు మేర సీఆర్‌డీఏ భరిస్తుందన్నారు. గ్రామాల వారీగా ఇప్పటికే గుర్తించిన ప్రభుత్వ భూములను సీఆర్‌డీఏ పరిధిలోకి తీసుకునే ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో పెగ్‌మార్కింగ్ సర్వే, జంగిల్ క్లియరెన్స్ వంటి వివిధ పనులు జరుగుతున్నందున కాంపిటెంట్ అథారిటీలు తమ గ్రామ పరిధిలోని అన్ని పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పనులు జరుగుతున్న క్రమంలో ప్రజల సూచనలను ఎప్పటికప్పుడు పరిగణనంలోకి తీసుకోవాలన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా రైతులకు అందచేసిన హెల్త్ కార్డులను వినియోగించుకునే విధానంపై అవగాహన కల్పించాలన్నారు. భూమిలేని నిరుపేదలకు ఇచ్చే పెన్షన్లకు అర్హులైన వారు నేరుగా మీసేవా కేంద్రాల్లో పేర్లను నమోదు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాజధాని యువతకు ల్యాండ్ స్కేపింగ్ అంశంపై నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నారు. ఇందుకు హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఎయిర్‌పోర్టు శిక్షణ కేంద్రం సహకారం తీసుకోవాలన్నారు. రాజధాని ప్రాంతంలో ఐదువేల ఇళ్లు మంజూరయ్యాయని, వీటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఒక్కో ఇంటిని 650 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని, ఇందుకు రూ.6.50 లక్షల వరకూ ఖర్చు కాగలదన్నారు. దీనిలో సగం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయని, మిగిలిన మొత్తం రుణంగా లబ్ధిదారులు సులభ వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుందన్నారు. భూ సమీకరణకు రాని భూములను 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సేకరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నేలపాడు డిక్లరేషన్ పూర్తయిందని శ్రీధర్ వివరించారు. ఇంకా చీఫ్ ఇంజనీర్ కాశీవిశ్వేశ్వరరావు, ఏడీసీ సీఏ రామమూర్తి, అధికారులు సూర్యానారాయణ తదితరులు సామాజిక ఆర్థికాభివృద్ధి, సర్వే, మౌలిక సదుపాయాల కల్పన, బృహత్ ప్రణాళిక, ఇంట్రిగేటెడ్ టౌన్‌సిప్, ట్రాన్స్‌పోర్టేషన్ తదితర అంశాలపై చర్చించారు.

### మహిళా బిల్లు ప్రపంచానికే మార్గదర్శకం



మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో పాస్ అయితే అది ప్రపంచానికి ఒక ఉదాహరణంగా మారుతుందని ఆధ్యాత్మిక గురువు పద్మవిభూషణ్ రవిశంకర్ చెప్పారు. పార్లమెంటులో ఈ బిల్లు పాసవుతుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. విజవాయడ సమీపంలోని పవిత్ర సంగమం ఘాట్ వద్ద జరుగుతున్న జాతీయ మహిళా పార్లమెంటు ముగింపు రోజున వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన 'రాజకీయాల్లో మహిళలు 'అనే అంశంపై మాట్లాడారు. కుటుంబానికి సంబంధించిన అన్ని పనుల్ని కచ్చితంగా చేసే నైపుణ్యం ఒక్క భారతీయ మహిళకే ఉంటుందన్నారు. రాజకీయాల్లో అయినా బ్యూరోక్రసీలో అయినా మహిళలు గొప్ప నిర్వహణా సామర్థ్యం ఉంటుందని చెప్పారు. పట్టణ ప్రాంత మహిళలు కొంత ముందుకెళ్లినా గ్రామాల్లో మహిళలకు ఇంకా అవకాశాలు లభించడంలేదన్నారు. ఈ వ్యత్యాసాన్ని పూరించడం కోసం గ్రామీణ మహిళలకు సహకారం అందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**- ఆధాత్మిక గురువు రవిశంకర్**

### లింగ వివక్ష లేకపోవడమే సాధికరత



లింగ వివక్ష లేనప్పుడే నిజమైన సాధికారత సాధ్యమని సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ చెప్పారు. స్త్రీపురుష వాస్తవరూపందాల్చే పరిస్థితుల్ని నెలకొల్పాల్సి ఉందన్నారు. 'రాజకీయాల్లో మహిళలు అనే అంశంపై ఆమె మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయాలు, కట్టుబాట్లు పురుషుడికి మహిళలను బానిసగా మార్చాయని ఆవేదని వ్యక్తం చేశారు. చట్ట సభల్లో మహిళలు సభ్యులుగా ఉన్నా.. వారి భర్తల జోక్యం ఎక్కువగా ఉంటోందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కేవలం 12 శాతం మంది మహిళాలే చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తుండడం సరికాదన్నారు. భారత్ కంటే సైదీ అరేబీయా వంటి దేశాల్లో నే చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉందన్నారు.

**- జయసుధ**

### అమ్మాయినైనందుకు గర్వంగా ఉంది



తాను అమ్మాయిగా పుట్టినందుకు గర్వంగా ఉందని బ్యాడ్మింటన్ క్వీన్, ఒలింపిక్ పతక విజేత పి.వి.సింధు చెప్పారు. జాతీయ మహిళా పార్లమెంట్ స్ఫూర్తితో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి తతుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం వరకు నిర్వహించిన 2కే రన్‌లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమానంగా మహిళలు అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నారని, ఇప్పటికే తాను ఆ దిశగా విజయంసాధించానని చెప్పారు. నిరాశ, నిస్పృహ లేకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకుసాగితే తప్పక విజయం సాధిస్తామన్నారు.

**- పీవీ సింధు**

### స్త్రీత్వాన్ని గౌరవిస్తేనే దేశం పురోభివృద్ధి



స్త్రీత్వాన్ని గౌరవించినప్పుడే సమాజం, దేశం పురోభివృద్ధి సాధించగలుగుతాయని ప్రముఖ నర్తకి సోనాల్ మాన్‌సింగ్ పేర్కొన్నారు. విజయవాడలో నిర్వహించిన జాతీయ మహిళా పార్లమెంట్ సదస్సు ముగింపు సమావేశంలో ఆమె ప్రసంగించారు. 'మన దేశంలోని నగరాల్లో ప్రధానరోడ్లకు ప్రముఖ నేతల పేర్లు పెట్టడంతోపాటు ముఖ్య కూడళ్లలో విగ్రహాలు ఏర్పాటు చేస్తుంటాం. కానీ ఢిల్లీ సహా దేశంలోని ఏ నగరంలోనూ రోడ్లకు మహిళా ప్రముఖుల పేర్లు.. విగ్రహాలూ ఏర్పాటు చేయడమే లేదు. కస్తూరీబాయి గాంధీ, సావిత్రిబాయి పూలే, నరోజినీ నాయుడు, మీరా తదితర మహిళా ప్రముఖులకు తగిన గుర్తింపే లభించడంలేదు' అని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఒత్తిడి, ప్రతిబంధకాలను ఎదురొడ్డే శక్తియుక్తులు సహజసిద్ధంగా ఉంటాయని ఆమె చెప్పారు.

**- ప్రముఖ నర్తకి సోనాల్ మాన్‌సింగ్**

# వసుధైక కుటుంబం... నా కల

## బౌద్ధ గురువు దలైలామా


### మీడియాలో పని.. తమాషా కాదు



మీడియా రంగంలో మహిళలు పని చేయడం తమాషా కాదని, కానీ దైర్యంగా దూసుకెళ్లే ఈ పురుషాధి పత్య రంగంలోనూ విజయం తథ్యమని ప్రముఖ జర్నలిస్టు సాగరికా ఘోష్ అన్నారు. జాతీయ మహిళా పార్లమెంటులో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన ఆమె.. మాట్లాడారు. టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సీఎన్ఎన్-ఐబీ ఎన్‌లలో పనిచేసిన సాగరిక... ప్రస్తుతం 'టైమ్స్ ఆఫ్ ఇండియా' కన్సల్టింగ్ ఎడిటర్‌గా ఉన్నారు. 1991లో పాత్రికేయ రంగంలోకి వచ్చాను. తొలి రోజు కార్యాలయానికి వెళ్లినప్పుడు నాకు ఏ పనీ ఇవ్వలేదు. అదేరోజు ఒక ర్యాలీ జరుగుతోంది. దాన్ని కవర్ చేసేందుకు ఒక మగ రిపోర్టర్‌ను వేశారు. నన్ను లైబ్రరీలో కూర్చుని చదువుకోమన్నారు. ర్యాలీ కవర్ చేయడానికి నేనూ వెళ్తా అని చెప్పా. ర్యాలీ అంటే తోపులాటలు, ఉద్రిక్తతలు ఉండొచ్చు... వద్దన్నారు. ఆ తర్వాత కూడా చాలా సార్లు ర్యాలీలకు వెళ్తానని పోరాడేదాన్ని చివరకు చాలాసార్లు పంపించారు. ఆ తర్వాత టీవీ మీడియా పెరగడం మహిళలకు మరిన్ని అవకాశాలు ఇచ్చిందని ఆమె తెలిపారు.

**- జర్నలిస్టు సాగరికా ఘోష్**

### శాంతిబాటకు భారత్ మార్గదర్శి



దేశాల మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకుని ప్రపంచమంతా ఒక్కటిగా కలిసి ఉండాలని బౌద్ధ గురువు దలైలామా ఆకాంక్షించారు. సైనికరహిత ప్రపంచం చర్చల ద్వారానే సాధ్యమని... ఆ స్ఫూర్తిని అన్ని దేశాలు అవలంభించాలని సూచించారు.'నైతికత... విలువలు...నడివడిక' అంశంపై దలైలామా మాట్లాడారు.సభికుల సందేహాలను నివృత్తి చేశారు. యూరోపియన్ యూనియన్ స్ఫూర్తితో మిగతా దేశాలు చేతులు కలపాలని దలైలామా కోరారు.భారత్, చైనా,జపాన్ కలిసి ఆసియా యూనియన్ కావాలన్నారు. ఆఫ్రికా యూనియన్,లాటిన్ అమెరికా యూనియన్లు ఏర్పడాలని ఆకాంక్షించారు. ఇవన్నీ కలిసి ప్రపంచమంతా ఒకే యూనియన్‌గా ఉండాలనేది తన కల అన్నారు. ఇటువంటి ప్రయత్నం జరగాల్సిన సమయంలో అమెరికా అమెరికా అధ్యక్షుడు దేశాల మధ్య అడ్డుగోడలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని. అమెరికా మెక్సికో మధ్య అడ్డుగోడ దీనిలో భాగమేనని ఆయన అభిప్రాయపడ్డారు. వేర్వేరు మతాలు,ప్రాంతాలున్నా అప్పుడప్పుడు సమస్యలు వచ్చినా పరస్పరం గౌరవించుకుంటూ జీవిస్తున్న భారత్ ప్రపంచదేశాలకు ఆదర్శమని కొనియాడారు.

**- దలైలామా**

### సత్ప్రవర్తనతో ఉత్తమ సమాజం: శైలజా కిరణ్

మహిళలు, పురుషులు అంశం కన్నా మనమంతా తొలుత మనుషులం. సత్ప్రవర్తనతోనే ఉత్తమ సమాజం నిర్మాణ మవుతుంది. లింగ వివక్ష వంటివి దూరమవుతాయి. అవకాశాలను వినియోగించుకుంటే మహిళలకు విజయం సొంతమవుతుంది. మరణించాక కూడా మన గురించి ఉన్నతంగా మాట్లాడుకోవాలనే తపన అందరిలో ఉండాలి. అప్పుడే ప్రతి ఒక్కరి జీవితం సరైన మార్గంలో పయనిస్తుందని మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ అన్నారు.


### నిర్ణయాధికారం పొందాలి: జోయెస్ లబోసె

మహిళలు అవకాశాలు చేజిక్కించుకోవడంతో పాటు నిర్ణయాధికారాలు పొందాలని కెన్యా జాతీయ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ జోయ్‌సెలబోసె అన్నారు. ప్రపంచంలో సామాజిక సమానత్వ లింగ వివక్ష ఎక్కువగా ఉందని, తమ దేశంలో మహిళల హక్కుల కోసం ఎప్పటి నుంచో పోరాడుతున్నామని తెలిపారు.

## సాధికారత అంటే..?

జాతీయ మహిళా పార్లమెంటుకు వచ్చిన వారినుంచి జరిపిన అభిప్రాయ సేకరణలో వెల్లడైన కొన్ని ఆసక్తికర అంశాలను సీఎం చంద్రబాబు సభికులతో పంచుకొన్నారు. "మహిళా సాధికారత అంటే ఏమిటి అని ప్రశ్నించగా.. తమకు తగిన గౌరవం లభించడమనే జవాబు 20 శాతం మంది వ్యక్తం చేశారు. ఇక..తమకు నచ్చిన విధంగా జీవితాన్ని తీర్చిదిద్దుకొనే అవకాశం రావడమని 13 శాతం మంది అభిప్రాయపడ్డారు" అని సీఎం వివరించారు. సమావేశాల్లో వ్యక్తమైన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడానికి ఐక్యరాజ్యసమితి ముందుకొచ్చిందని, సభికులు అభిప్రాయాలను తర్జుమా చేసి తమ సభ్య దేశాలకు అన్నింటికి పంపుతామని హామీ ఇచ్చిందని వివరించారు. అలాగే, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు సమావేశాల్లో వచ్చిన ఆలోచనలను, అభిప్రాయాలను పంపుతామని ఆయన తెలిపారు. "అమరావతి సమావేశాలపై సామాజిక వేదికల్లో ఆరు కోట్ల ప్రతిస్పందనలు నమోదయ్యాయి. ఒక్క ట్విట్టర్‌లోనే కోటిన్నర మంది ప్రతిస్పందించారు. ఇందులో 47 శాతం మహిళాలే ఉన్నారు" అని తెలిపారు.

### విద్యతోనే విజయం



మహిళల విజయానికి అనేక అంశాలు దోహదపడతాయని, అందులో విద్యదే ప్రధాన పాత్ర అని హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి చెప్పారు. విద్య సాధికారతను , స్వతంత్రాన్ని ఇస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. జాతీయ మహిళా పార్లమెంటులో రెండో రోజైన 'మహిళల స్థితిగతులు - నిర్ణయాత్మక శక్తి' అనే అంశంపై బ్రాహ్మణి మాట్లాడారు. మహిళలు ఎవరి సహాయంకోసమో ఆగవద్దని, అవకాశాలను అంది పుచ్చుకోవాలని సూచించారు. రాష్ట్రానికే చెందిన పీవీ సింధు విజయం ఒక తరానికంతా స్ఫూర్తిగా నిలిచిందని చెప్పారు.దేశంలో దార్శనికత ఉన్న ఎంతోమంది నాయకులున్నా లింగఅసమానతలు మాత్రం అంతం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివక్షకు తాజా ఉదాహరణ.... ఇటీవలి అమెరికా అధ్యక్ష ఎన్నికలేనని బ్రాహ్మణి చెప్పారు. కార్పొరేట్ నాయకత్వంలో 20 శాతమే మహిళలు ఉన్నారని, మహిళలు రాణించే క్రమంలో ఎదురవుతున్న శారీరక- మానసిక వేధింపులు ఇందుకు కారణమన్నారు.

**- నారా బ్రాహ్మణి**

## ఆరోగ్య సేవలు పెంచండి

### ప్రపంచ ఆరోగ్యసంస్థ పిలుపు

**కోల్‌కతా :** ప్రజలు తీవ్రంగా నష్టపోకుండా ఆరోగ్య సేవలను పెంచే వ్యూహాలపై కేంద్రం దృష్టిసారించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) పిలుపునిచ్చింది.'ప్రజలు పేదలు కాకుండా ప్రభుత్వం తన యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం భారత్‌లో ఉంది.

వైద్య సేవలను మెరుగుపర్చాల్సి ఉంది' అని డబ్ల్యూహెచ్‌వో యూనివర్సల్ హెల్త్ కవరేజి జాతీయ అధికారి డాక్టర్ చంద్రకాంత్ లహరియా తెలిపారు. ఇక్కడ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటివ్, సోషల్ మెడిసన్ (ఐఏపీఎస్ఎం) 44వ జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'భారత్‌లో ఆరోగ్య రంగ సేవలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం మరిన్ని నిధులను కేటాయించాలి' అని అన్నారు. ప్రజారోగ్య సేవల్లో పెట్టుబడులను పెంచి కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించాలి. వ్యాధులపై నిఘా పెట్టాలి' అని డబ్ల్యూహెచ్‌వో అధికారి పిలుపునిచ్చారు. భారత్‌లో సమగ్ర ఆరోగ్య బీమా (యూహెచ్‌సీ) ముందుకు సాగేందుకు డిమాండు - సమతుల సరఫరా జోక్యం దోహదపడుతుందని తెలిపారు. 'సామాజిక ఆరోగ్య బీమా డిమాండుకు అనుగుణంగా ప్రభుత్వ ద్వారా ఆరోగ్య సేవల సమతుల సరఫరాతోనే యూహెచ్‌సీ ముందుకు సాగుతుంది' అని లహరియా చెప్పారు. 2030 నాటికి యూహెచ్‌సీ లక్ష్య సాధనకు థాయ్‌లాండ్, మెక్సికో, చైనా వంటి 10 నుంచి 15 ఏళ్ల కాలం వంటి విధానాలు భారత్‌కు అవసరమని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రులతో సహా ప్రముఖ నాయకులు, కేంద్ర, రాష్ట్రాలు చొరవ తీసుకోవాలన్నారు. ' ఈ ప్రక్రియకు నిపుణుల ద్వారా మార్గదర్శకం చేయాలి. అందుకు తగిన విధంగా భారత్‌లో నిపుణులున్నారు. బహుళ రంగాల (న్యూట్రిషన్, పారిశుద్ధ్యం, సామాజిక న్యాయం) ఒకదంబడిక ద్వారా ఆరోగ్యం రంగం మెరుగు సాధ్యమవుతుంది. పీఎస్ఎం విభాగాల బోధనా సభ్యులు ఇతర రంగా లకు, సామాజిక సభ్యులకు మధ్య సమన్వ యకర్తలుగా వ్యవహరించాలి' అని లహరియా వివరించారు.

## వివక్ష నిరోధానికి అమ్మకు వందనం

**అమరావతి :** అమరావతిలో మూడురోజుల పాటు మహిళా పార్లమెంటు దిగ్విజయంగా జరగడంతో స్త్రీలపట్ల వివక్షను నిరోధించేందుకు అమ్మకు వందనం కార్యక్రమాన్ని మంత్రిమండలి నిర్ణయిస్తూ తీర్మానించింది. ఈ విద్యా ఏడాది నుంచి దీన్ని ప్రారంభించనున్నారు.

మహిళల రాజకీయ ,ఆర్థిక, సామాజిక సాధికారత పట్ల మన ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి గల నిబద్ధత మరొకసారి యావత్ దేశానికీ ఈవిశిష్ట కార్యక్రమం సృష్టం చేస్తోంది. మహిళల పట్ల గౌరవం పెంపొందించే చర్యలను, కార్యక్రమాలను నిరంతరం మన సమాజంలో కొనసాగితే స్త్రీల పట్ల వివక్షను పూర్తిగా తొలుగుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. స్త్రీ మాతృమూర్తి, జగజ్జనని, వాత్సల్యానికి, ఓర్పుకు, కార్యదక్షతకు మారుపేరు. చిన్ననాటి నుంచి అమ్మను పూజ్యభావంతో సన్మానించుకోవడం, ప్రతి స్త్రీని మాతృమూర్తిగా గుర్తించడం అలవడితే సమాజంలో స్త్రీల పట్ల గౌరవం సుస్థిరమౌతుంది. ఈ ఉద్దేశ్యంతో ప్రతి బడిలోనూ, విద్యాసంస్థలలోను "అమ్మకు వందనం" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించింది. విద్యార్థినీ, విద్యార్థుల తల్లులకు విద్యాలయాలకు సగౌరవంగా ఆహ్వానించి వారికి పాదపూజ జరిపి తమ తల్లుల పట్ల భక్తి ప్రపత్తులను ప్రకటించడం ఈ కార్యక్రమ లక్ష్యం.

## ఇస్రో విజయంతో కలాంకు ఘననివాళి

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఇస్రో ప్రయోగం భారతదేశానికి ప్రపంచ స్థాయిలో ఖ్యాతిని తెచ్చే పెట్టే విధంగా మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం శాస్త్ర సాంకేతిక రంగంలో చూపిన ప్రతిభకు నిదర్శనమని స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కొల్లి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఉదయం అసెంబ్లీ సమావేశంలో బుధవారం ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహం విజయవంతమైన సందర్భంగా హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న అబ్దుల్‌కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఏ దేశం చూపని ప్రతిభను మన శాస్త్రవేత్తలు కనబర్చారరని అన్నారు. ఏకంగా 104 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఒకేసారి ప్రవేశపెట్టిన ఘనత మనదేశానికి దక్కిందన్నారు. అందుకు అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా చూపిన సామర్థ్యం కారణమని దానిని ఇప్పటి మన శాస్త్రవేత్తలు ఆదర్శంగా ఇస్రో ప్రయోగాన్ని విజయవంతం చేశారన్నారు. ఈ విజయం కలాంకు అంకితంగా భావించవచ్చని ఆయన అన్నారు. కలాం ఆశయాలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో బోదనా సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజధానిలో స్వైన్‌ఫ్లూ కలవరం

- తెనాలికి చెందిన వ్యక్తి మృతి
- వ్యాధిని నిర్ధారిస్తూ ల్యాబ్ నుంచి నివేదిక

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఎల్. విశ్వేశ్వరరావు (48) స్వైన్‌ఫ్లూతో మృతి చెందాడు. దీనిని ధ్రువీకరిస్తూ వైరల్‌ల్యాబ్ నుంచి ప్రభుత్వాస్పత్రికి నివేదిక అందింది. తెనాలి పట్టణంలో నివసించే విశ్వేశ్వరరావు రోల్డ్‌గోల్డ్ వర్క్ చేస్తూంటాడు. అతను ఈ నెత 6న అనారోగ్యానికి గురికాగా, తొలుత తెనాలిలోని ఓ అస్పత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యులు పరీక్షించి విజయవాడ తీసుకెళ్లాలని సూచించారు. దీంతో ఈ నెత 7వ తేదీ రాత్రి విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. అతన్ని పరీక్షించిన వైద్యులు స్వైన్‌ఫ్లూ లక్షణాలు ఉన్నట్లు గుర్తించి ప్రత్యేక వార్డుకు తరలించారు. ఈ క్రమంలో 9న పరిస్థితి విషమించడంతో విజయవాడలోని ఓ కార్పొరేట్ అస్పత్రికి తీసుకెళ్లాగా, అక్కడ చికిత్స పొందుతూ విశ్వేశ్వరరావు మృతి చెందాడు. కాగా, విశ్వేశ్వరరావుకు స్వైన్‌ఫ్లూ లక్షణాలుండటంతో ఈనెల 8న శాంపిల్ సేకరించి తిరుపతిలోని వైరల్ ల్యాబ్‌కు పంపించారు. ఆ శాంపిల్ రిపోర్టు ప్రభుత్వాస్పత్రికి చెరింది. రిపోర్టులో స్వైన్‌ఫ్లూ పాజిటివ్ అని తేలడంతో వైద్యులు ఉలిక్కిపడ్డారు. విషయం బయటకు తెలియకుండా ఉంచారు. దీనిపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. జగన్మోహనరావును వివరణ కోరగా వాస్తవమేనని నిర్ధారించారు. ముగ్గురు అనుమానితులు ప్రభుత్వాస్పత్రికి రాగా, వారి నుంచి శాంపిల్స్ సేకరించి తిరుపతి ల్యాబ్‌కు పంపించామని, ఒకరికి పాజిటివ్ వచ్చిందన్నారు.

**రిపోర్టు ఆలస్యం వల్లే రోగి మృతి?**

రిపోర్టు అందడంలో ఆసల్యం వల్లే రోగి మృతి చెందాడని వైద్యాధికారులు అభిప్రాయపడ్డారు. అదే గుంటూరులో వైరల్ ల్యాబ్ ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదని పేర్కొన్నారు. స్వైన్‌ఫ్లూ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, గుంటూరులో వైరల్ ల్యాబ్ ఏర్పాటేస్తామని ఇటీవల ప్రకటించిన వైద్య మంత్రి మాటలు నీటిమూటలుగానే మిగిలాయి. దీంతో శాంపిల్‌ను విజయవాడ నుంచి తిరుపతి పంపించాల్సి వస్తోంది. శాంపిల్ పంపించేందుకు సైతం ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు మీడియా కిట్‌లు పంపిణీ చేయకపోవడంతో, పలువురు వైద్యాధికారులు ఒక్కో కిట్‌ను రూ.10 వేలు వెచ్చించి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొన్నట్లు చెవుతున్నారు.



# రాజధానిలో ఐటీ

- 500 నుంచి వెయ్యి మందికి ఉద్యోగాలు
- మంగళగిరి కేంద్రంగా శిక్షణకు సన్నాహాలు



**రాజధాని ప్రతినిధి- అమరావతి :** రాష్ట్ర విభజన నేపథ్యంలో అమరావతి కేంద్రంగా ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ(ఐటీ) కార్యకలాపాలను ప్రారంభించాలని ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ ఆఫ్ తెలుగు సొసైటీ(ఏపీఎన్ఆర్‌టీ)తోడు అయింది. ఈ సంస్థ సీఈఓ, రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీఎన్ఆర్టీ తరపున సలహాదారుగా వ్యవహరిస్తున్న డాక్టర్ రవి.పి.వేమూరి కృషితో 10 ఐటీ కంపెనీలు ఇక్కడ ఏర్పాటుకానున్నాయి. ఈ కంపెనీ కార్యకలాపాలు ఈ నెల 16న విజయవాడ కేంద్రంగా ప్రారంభం కానున్నాయి. ఈ పది కంపెనీలకు ఆటోనగర్‌లో అత్యాధునికమైన భవనాన్ని కేటాయించి పని ప్రదేశంలో మంచి ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకున్నారు. అమెరికా నుంచి వచ్చే ఐటీ కంపెనీలకు అవసరమైన మానవ వనరులను కూడా అందించటానికి ఏపీఎన్ ఆర్టీ ఇప్పటికే తగు చర్యలు తీసుకుంది. నవ్యాంధ్రలో ఉన్న ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఐటీ కంపెనీలో పనిచేయటానికి అవసరమైన నైపుణ్యాలను నేర్పించడానికి హైదరాబాద్, బెంగళూరు నుంచి మరో 14 కంప్యూటర్ శిక్షణా కేంద్రాలను ఇక్కడకు తీసుకురాబోతున్నారు. శిక్షణార్థులకు మంగళగిరి కేంద్రంగా శిక్షణ ఇవ్వటానికి కంప్యూటర్ శిక్షణ కేంద్రాలకు మంగళగిరి వద్ద ఉన్న ఐటీ టవర్‌లో స్థలం కేటాయించారు. 10 ఐటీ కంపెనీలకు 500 నుంచి వెయ్యి మంది దాకా మానవ వనరుల అవసరం ఉందని తెలియజేశాయి. దీంతో ఆ కంపెనీలకు అవసరమైన మానవ వనరుల అందించటానికి ఇబ్రహింపట్నంలో కృష్ణాజిల్లాలోని అన్ని ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యాలతో ఏపీఎన్ఆర్టీ సంస్థ ప్రతినిధులు సమావేశం కాబోతున్నారు. కేవలం వీరికిమూడు మాసాల్లో శిక్షణ పూర్తి చేసి జూన్ నాటికి ఐటీ కంపెనీల్లో వారు ఉద్యోగాలు చేసుకునేలా అవకాశం కల్పిస్తామని ఏపీఎన్ఆర్టీ సీఈఓ డాక్టర్ రవి.పి.వేమూరికు వెల్లడించారు. మరికొన్ని ఐటీ కంపెనీలు అమరావతికి రావటానికి ఆస్తకి కనబరుస్తున్నాయని ఆయన వివరించారు. తాము గత కొంతకాలంగా అమెరికాలో నవ్యాంధ్రప్రదేశ్‌లో ఐటీ కంపెనీలు ప్రారంభించాలని చేసిన కృషికి గుర్తింపుగా తొలుత 10 కంపెనీలు వెంటనే కార్యకలాపాలు ప్రారంభిస్తామని ముందుకొచ్చాయని తెలిపారు. ఈనెల 16న ప్రారంభించనున్న ఐటీ కంపెనీల్లో యాక్సెల్ ఐటీ, హార్జన్ ఐటీ, ఎంఎస్ఆర్ కాస్మోస్, అడాప్ట్ సొల్యూషన్స్, అడ్వాన్స్ సాఫ్ట్, ఇంటెల్లి సాఫ్ట్, టైమ్ స్పిరిట్ తదితర కంపెనీలు ఉన్నాయని వివరించారు.

### ఇస్లామాబాద్‌లో ప్రేమికుల రోజు నిషేధం

**ఇస్లామాబాద్ :** పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో ప్రేమికుల రోజుపై నిషేధంవిధించారు. వేడుకలు నిర్వహించకూడదని ఆ దేశ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రేమికుల రోజు ఇస్లాం సంప్రదాయాలకు వ్యతిరేకమని చెప్పింది. ప్రేమికుల రోజు పేరుతో అనైతికంగా, అమర్యాదగా, పాశ్చాత్య సంప్రదాయాలను పాటిస్తున్నారని ఒక వ్యక్తి కోర్టులో పిటిషన్ దాఖలు చేయటంతో విచారించిన ప్రేమికుల దినోత్సవం గురించి టీవీల్లో, వార్తా పత్రికల్లో కూడా ప్రచారాలు నిలిపివేయాలని కోర్టు ఆదేశించినట్లు పాకిస్థాన్ న్యూస్‌ఏజెన్సీ ఒకటి వెల్లడించింది.

### బాబాకు మంత్రి కామినేని ప్రత్యేక పూజలు

**రాజధాని ప్రతినిధి ,(మంగళగిరి) :** వైద్యారోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పెదవడ్లపూడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉదయాన్నే బాబా ఆలయానికి వచ్చిన మంత్రి కామినేనిని ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. బాబాకు పాలాభిషేకం చేసి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం కామినేనికి బాబా జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పాతూరి శ్రీనివాసరావు, యేళ్ళ ప్రవీణ్, అన్నే శరత్, చల్లపల్లి కిరణ్ , శీలం శ్రీను, ముసునూరి ప్రసాదరావు, జవ్వాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

#### మహిళలను కించపరిచానని నిరూపిస్తే

## రాజకీయాల నుంచి తప్పుకుంటా

### కోడెల శివప్రసాద్



**నరసరావుపేట :** మహిళ లను కించపరిచానని తనపై కొందరు చేస్తున్న తప్పుడు ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి విరమిం చుకుంటానని శాసన సభాపతి డాక్టర్ కోడెలా శివప్రసాదరావు స్పష్టం చేశారు. గుంటూరుజిల్లా నరసరావు పేట షారీఖానాలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సభకు ఎంపీడీవో ఎం.బాలూ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కోడెల మాట్లాడుతూ మహిళల పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని, అందువల్లనే వారికి మేలుచేయాలనే ఉద్దేశ్యంతో మహిళ సాధికారత లక్ష్యంతో జాతీయ మహిళా పార్లమెంటేరియన్ సదస్సు నిర్వహించా మన్నారు. అంతర్జాతీయంగా పలు దేశాల నుండి ప్రతినిధులు విచ్చేశారని, అనేక మంది మహిళా ప్రముఖులు చేసిన స్ఫూర్తిదా యకమైన ప్రసంగాలు విద్యార్థినులను ఉత్తేజితులను చేయడం తనకెంతో సంతోషం కలిగించిందన్నారు. గతంలో ఉన్న పింఛన్ల సంఖ్యతో పాటు చెల్లింపు మొత్తాలను కూడా ఐదు రెట్లు పెంచామన్నారు. పేదలకు ఈ ప్రభుత్వం ద్వారానే న్యాయం జరుగుతుందన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో కొత్తగా 1923 ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతాంగం కంది, మినుము, పత్తి తదితర పంటలకు గిట్టుబాటు ధర వచ్చేవరకు అమ్మ రాదన్నారు. అవసరమైతే మార్కెట్‌యార్డులో రైతు బంధుపథకం ద్వారా వడ్డీలేని రుణాలు పొందాలని సూచించారు. స్టేడియంలో ఇటీవల ఖేలో ఇండియా జాతీయక్రీడలు నిర్వహిస్తే కొందరు అపోహలు సృష్టించే విధంగా నిధులు, లెక్కల గురించిమాట్లా డుతున్నారని, దానికి అధికారులు లెక్కలు చెప్పారని కోడెల అన్నారు. అనంతరం పంఛన్లను పంపిణీ చేశారు. ఈ సభలో మున్సిపల్ ఛైర్మన్ సుబ్బరాయగుప్తా, వైస్ ఛైర్మన్ మీరావలి, ఆర్డీవో జి.రవీందర్ మున్సిపల్ కమిషనర్ ఎ.భానుప్రతాప్, ఎంపీపీ కొమ్మాల పాటి ప్రభాకర్, అంజుమన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మన్నాన్ షరీఫ్, షేక్ బుడే, కోశాధికారి జాని మౌలాలి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, మున్సిపల్ ఛైర్మన్ సుబ్బరాయగుప్తా తది తరులు కోడెలను ఘనంగా సత్కరించారు.

## వేగం పెంచండి

### సీఎం చంద్రబాబు ఆదేశం

**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణపనుల్లో వేగం పెంచాలని, ఎట్టిపరిస్థితుల్లో 2019కల్లా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నా హృదయంలో నిలుపుకున్న ప్రాజెక్టు పోలవరం. అందుకే దానిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అత్యధిక సమయం కేటాయిస్తున్నాను. పనులపై ప్రతి వారం సమీక్షిస్తున్నాను. అవసరమైతే వారం రోజులు అక్కడే వుండి కూడా సమీక్షించాలనుకుంటున్నాను. అందువల్ల ఏ ఒక్కరు ప్రాజెక్టు పనుల విషయమై నిర్లక్ష్యం వహించినా సహించనని చంద్రబాబు హెచ్చరించారు. వెలగపూడి సచివాలయంలోని తన కార్యాలయంలో సీఎం పోలవరం పనులపై వర్చ్యువల్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్ల ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రాజెక్టుకి సంబంధించి ఏ సమస్యవున్నా తన దృష్టికి తీసుకురావాలని, దానిపై ఎప్పుడైనా, ఎన్ని గంటలైనా చర్చించడానికి తాను సిద్ధంగా వుంటానని తెలిపారు. అలాగే ప్రాజెక్టుకు అవసరమైన స్టీల్,సిమెంట్ కొనుగోలుకు ఆయా కంపెనీలతో నేరుగా తానే మాట్లాడుతానని, అవసరమైతే ప్రభుత్వం తరపున ఒక లైజన్ అధికారిని నియమిస్తానని చెప్పారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి నిర్మాణసంస్థలు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని, ఒకవేళ వ్యవధిలోగా పనులు పూర్తి చేయడానికి ఇబ్బందులు ఎదురైన పక్షంలో ఇంజనీరింగ్ అధికారులు జోక్యం చేసుకొని అవసరమైన సాంకేతిక, ఇతర సహకారాన్ని అందించాలని సూచించారు. ప్రజల అవగాహన కోసం పోలవరం ప్రాజెక్టు దగ్గర ఎగ్జిబిషన్, మ్యూజియం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈనెల 1 నుంచి12వ తేదీ వరకు స్పిల్‌వే నిర్మాణానికి సంబందించిన మట్టితవ్వకం పనుల్లో 5.25లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వాల్సి వుండగా 4.75 లక్షల క్యూబిక్ మీటర్ల తవ్వకం పనులు జరిగాయి. స్పిల్ ఛానల్ నిర్మాణానికి సంబంధించిన పనుల్లో 29.30 లక్షల క్యూబిక్ మీటర్ల తవ్వకం జరగాల్సి వుండగా 12.78 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తి చేశారు. ఎడమభాగం పనుల్లో 5.16 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 1.49లక్షల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తి చేశారు. అప్రోచ్ 1.70 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు జరిగాయి. అనంతరం వివిధ ప్రాజక్టులపై సమీక్షించారు. గాలేరు-నగరి తొలిదశ నిర్మాణ పనులు పూర్తయినందున రెండవదశకు తక్షణమే టెండర్లు పిలవాలని ఆదేశించారు. మడకశిర, కుప్పం ప్రాంతాలకు ఏప్రిల్ 15లోగా నీరందించాలని, వెలిగొండ ప్రాజెక్టు సొరంగం పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు వంశధార, నాగావళి నదుల అనుసంధానమే పరిష్కారమని, దీనికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వంశధార బాధితులందరికీ నష్టపరిహారం అందజేయాలని సీఎం ఆదేశించారు.

## కాయకష్టానికి కేరాఫ్ మహిళ

**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :** ఆహార ఉత్పత్తులను పండించి ఆహార భద్రతను కల్పించడంలో పురుషులకంటే అధికంగా మహిళలు చెమట చిందిస్తున్నారు. వ్యవసాయ రంగంలో మన రాష్ట్రంలో 58 శాతం మంది పని చేస్తుంటే అదే నవ్యనగరిలో 54 శాతం మంది ఉన్నారు. 1950లో మహిళలు.. ఆర్థిక ప్రపంచం అనే అంశంలో వివిధ రంగాల్లో కార్మికులు, తయారీదారులు, పారిశ్రామికవేత్తలు, మేనేజర్లుగా మొత్తం పనిచేసే వారిలో ఒక భాగం కంటే తక్కువమంది ఉన్నారు. అదే 2011కి వచ్చేసరికి సగానికి పైబడి మూడో వంతు వరకు పారిశ్రామిక, సేవారంగంలో పని చేస్తున్నారు. పారిశ్రామిక శాఖ వద్ద నమోదైన మహిళా పారిశ్రామిక వేత్తలు రెండు జిల్లాల్లో 1200 మంది పైమాటే...

## చింతలపూడి ఎత్తిపోతల

## పథకం సర్వేపై రైతుల అభ్యంతరాలు

- గ్రామ సభలు నిర్వహించకుండా నిర్ణయాలు....!
- గవరవరం జడ్.పి. హైస్కూల్‌కు ఆనుకుని ఉన్న విద్యాసంస్థ ఆటస్థలంలో కాలువ ప్రతిపాదనా?
- ప్రలోభాల కారణంగానే మార్గం మార్చారని ఆరోపణలు

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** చింతల పూడి ఎత్తి పోతల పథకం 4 వ ఉపకాలువ ప్రతిపాదిత మార్గం సర్వేపై ఆ ఉపకాల్వ తవ్వకం వల్ల భూములు కోల్పుతున్న కొయ్యలగూడెం మండలం గవరవరం, బొప్ప రామన్న గూడెం గ్రామాల రైతులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. మొదలు ప్రతిపాదించి, సర్వే జరిపిన మార్గాన్ని ప్రలోభాల ప్రభావంతో జలవనరుల శాఖ జంగారెడ్డి గూడెం కార్యాలయం విభాగానికి చెందిన యంత్రాంగం వ్యవహరించి కొందరి ప్రయోజనాలకు అనుకూలంగా ఉపకాలువ -4 మార్గాన్ని మార్చారని రైతులు విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ విషయమై డిప్యూటీ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయటం జరిగిందని గవరవరం మాజీ సర్పంచ్ ఎస్.ఆర్.ఆర్. నరసింహరాజు విలేకర్లకు చెప్పారు. ఉపకాలువ మార్గం మార్చటం వల్ల దాదాపు వందమంది సన్న , చిన్న కారు రైతులకు చెందిన సారవంతమైన వ్యవసాయభూములను కోల్పోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేసారు. గవరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆనుకుని ఉన్న హైస్కూల్ ఆటస్థలం భూమిలో, దాదాపు 43.సెంట్లు (2100. చదరపు గజాల) స్థలం ఉపకాలవ తవ్వకంలో పోతుందని స్థలదాత నరసింహరాజు పేర్కొన్నారు. విద్యా సంస్థ ఆటస్థలంలో ఉపకాలువ తవ్వటం వల్ల విద్యార్థులకు శ్రేయస్కరం కాకపోగా, అత్యంత ప్రమాదకరమని ఆయన అన్నారు. ఉపకాలువ-4 కోసం భూసేకరణ నిమిత్తం సర్వే జరిపే ముందు జలవనరుల శాఖ అధికారులు ముందుగా రైతులకు సమాచారం ఇచ్చి, రైతులతో గ్రామసభలు నిర్వహించవలసి ఉండగా అలాంటివి ఏవి నిర్వహించకుండానే ఏక పక్షంగా రైతులకు తెలియకుండా సర్వే జరిపి, భూములలో ఎర్రజెండాలు పాతటం ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. అంతా చేసిన తర్వాత అధికారులు రైతులకు ఫారం-7, నోటీసులు జారీచేయటం దారుణమని అన్నారు. తమ కుటుంబాలకు జీవనాధారమైన ఈ భూములు ఉపకాలువ -4లో పోవటం వల్ల తమకు ఉపాధి లేక తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపరిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ పరిస్థితిపై పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావుకు కూడా వినతి పత్రం ఇచ్చినట్లు చెప్పారు. రైతులు సెంగార ప్రసాయిబాబు, పరస సత్యనారాయణ, ఉప్పాటి పీటర్ రాజు, సత్యనారాయణరాజు, జి. వెంకటరావు, కొససుబ్బారావు, గూడపాటి సత్యనారాయణ, అమిరిశెట్టి వి.నాగేశ్వరరావు, రాఘవరాజు నాగేశ్వరరావు, కోటయ్య, గనిశెట్టి సింహాచలం, కొడమంచి వి.రామారావు కనికినేటి దుర్గారావు, అన్నం రెడ్డి బాబుగారు, సుంకర పద్మ, సూర్యప్రకాష్, చుక్కల భద్రమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

## నెదర్లాండ్‌లో మహిళాసాధికారత

**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :** నెదర్లాండ్స్ .. నారీమణుల సాధికారతకు కేరాఫ్ అడ్రస్! అక్కడ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉండవు! అన్ని రంగాల్లోనూ పురుషులతోపాటు సమాన హోదాలు,



హక్కులు ఉంటాయి. ఎక్కువ, తక్కువ అన్న భావన కనిపించదు. మహిళా సాధికారతకు ఆ దేశం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమే ఫ్రీడం యూనివర్సిటీ ఆ వర్సిటీ నుంచి జాతీయ మహిళా పార్లమెంటుకు కొందరు విద్యార్థినులు హాజరయ్యారు. సదస్సు ప్రాంగణంలో వారిని పలకరించింది. "మా దేశంలో స్త్రీ, పురుషుల మధ్య విభజన రేఖ లేదు. మేమంతా సమానమే. విద్యార్థి దశలోనే ఆ బీజీలుమాలో పడిపోతాయి" అని సోఫియా, మాథియన్ వివరించారు.

# అమరావతికి అప్పు ఎలా



**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :**

**ప్రపంచబ్యాంకు విషమ షరతులు..**

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నగర నిర్మాణానికి అవసరమైన నిధులను సమీకరించడం సీఆర్‌డీఏకు అగ్నిపరీక్షగా మారింది. ఒకవైపు రాజధాని నగర నిర్మాణానికి భూములిచ్చిన రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. మరొక వైపు రుణ మంజూరుకు ప్రపంచబ్యాంకు విధించిన విషమషరతులను ఏ విధంగా ఆమోదించాలో సీఆర్‌డీఏ తేల్చుకోలేక పోతోంది. 2017 అక్టోబరులోగా విధించిన షరతులకు ఆమోదం తెలపాలని ప్రపంచబ్యాంకు గడువు విధించింది. దీంతో రాజధాని నిర్మాణ రుణంపై అనిశ్చిత నెలకొన్నట్లయింది. ప్రపంచ బ్యాంకుకు అనుబంధంగా ఉన్న ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ (ఐబీఆర్డీ) ద్వారా 300మిలియన్ల డాలర్ల మేర రాజధాని నిర్మాణ రుణాన్ని అందజేయడానికి ప్రతిపాదన ఉంది. ఇదికాక, రాష్ట్రప్రభుత్వం 200మిలియను డాలర్లను, ఆసియాన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌బ్యాంక్ మరో 215మిలియను డాలర్లను సమకూర్చేందుకు ముందుకు వచ్చాయి. రాజధాని నిర్మాణానికిగాను 29గ్రామాల్లో రైతుల నుంచి సీఆర్‌డీఏ ద్వారా రాష్ట్రప్రభుత్వం భూములు సమీకరించిన సంగతి తెలిసిందే. మూడు పంటలు పండే భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం పూర్తిగా ఇంతవరకు చెల్లించింది లేదు. ప్రపంచబ్యాంకు విధించిన షరతులను పరిశీలించేందుకు దాఖలు చేసిన రైతుల తనిఖీ అభ్యర్థనల (ఆర్‌ఎఫ్‌ఐ) నూ ప్రపంచబ్యాంకు తిరస్కరించింది. ఈచర్య రైతుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. తమ తనిఖీ అభ్యర్థనలను ఆమోదిస్తే తప్ప తమ తమ భూముల మీద ఆధారపడి సుమారు 1.53లక్షల మంది జీవనం సాగిస్తున్నారు. తమ జీవనోపాధిని కోల్పోవడానికి రైతులు సిద్ధంగా లేరుజ భూసమీకరణ (ఎల్‌పీఎస్) పథకం కింద సమీకరించిన భూముల్లో కృష్ణనది ఒడ్డున దీవులున్నాయి. ఈ దీవుల్లో నివసించే వారికి ఏవిధమైన నష్టపరిహారం చెల్లిస్తామనే హామీ లేదా వివరణ ఏదీ భూసమీకరణ పథకంలో ప్రస్తావించలేదు. దీనిపై ఆయా దీవుల్లోని ప్రజల్లో తీవ్ర అభద్రతా భావం నెలకొంది. ఈ దీవులను, వీటికి అనుబంధంగా విస్తరించిన భూములను గంపగుత్తగా తీసేసుకున్న ప్రభుత్వ వైఖరి చివరకు స్థానిక సుసంపన్న జీవవైవిధ్యానికి విఘాలం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుసంపన్న జీవవైవిధ్యాన్ని సంతరించుకున్న భూముల్లో రహదారులు, వంతెనలు భవనాలంటూ నిర్మాణాలు జరిపితే అంతిమంగా ఈ ప్రాంత పర్యావరణంపైనా దుష్ప్రభావాలు సోకుతాయనే అభిప్రాయం రైతుల్లో బలంగా ఉంది. కృష్ణ నది తీరం వెంబడే 30కి.మీ.మేర పొడవునా జరిగే కాంక్రీటు నిర్మాణాల ప్రభావం ముమ్మందు దీన్ని ఆనుకునే ఉన్న తాడేపల్లి, తుళ్లూరు, మంగళగిరి మండలాలు వరద ముంపుకు గురవుతాయనే రైతుల గోడును ప్రపంచబ్యాంకు పరిగణనలోకి ఆందోళన చెందుతున్న రైతులను ముందుగా సంతృప్తి పరచకుండా ప్రపంచబ్యాంకు షరతులను ఔదలదాల్చేందుకు దారి కనిపించక సీఆర్‌డీఏ అగ్నిపరీక్షను ఎదుర్కొంటోంది.

# దేశంలో అపార ఆక్వా వనరులు

**భీమవరం :** ఆక్వా సాగుకు దేశంలో అపార వనరులు న్నప్పటికీ దిగుబడుల్లో వెనుకబడే ఉన్నామని, పరిమిత వనరులతో చైనా ఆక్వా రంగాన్ని శాసిస్తుందని ప్రముఖ ఆక్వాశాస్త్రవేత్త డాక్టర్ ఎం.వి.గుప్తా అన్నారు సేంద్రియ విధానంతో మనమూ ఆ స్థాయికి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, ఆషియన్ టెక్నాలజీ లాబ్ (థాయిలాండ్) ఆధ్వర్యంలో రెండు రోజులుగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరుగుతున్న 'ప్రాఫిట్ ఆన్ ఆక్వాకల్చర్' అంతర్జాతీయ సదస్సులో గుప్తా సేంద్రియ సాగుపై కీలకోపన్యాసం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 580 రకాల చేపలు సాగు చేస్తుండగా చైనాలో 250 రకాల ఉత్పత్తితో ఆక్వా రంగంలో అధిక దిగుబడులు సాధిస్తున్న చైనీయుల విధానాలు అనుసరించడం ద్వారా ఇక్కడా లాభాలు ఆర్జించాలన్నారు. ఆనంద గ్రూపు సంస్థల ఛైర్మన్ యు.కె. విశ్వనాథరాజు, కేరళ యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్సలన్ నాయర్, కంతేటి వెంకట్రాజు, చైనా, థాయిలాండ్, మలేషియా, వియత్నాం, అమెరికా తదితర దేశాల నుండి ఆక్వా శాస్త్రవేత్తలు విచ్చేశారు. ఆయా దేశాల్లో ఆక్వా సాగులో దిగుబడులపై వారి మాటల్లో...

**సాంకేతిక మెళకువలు అవసరం**

బయోఫిక్ విధానంలో మంచి దిగుబడులు సాధించవచ్చు. దీనిలో నిరంతరం లాభాలు వస్తాయి. వనామిలో సేంద్రియ సాగు రైతులకు ఎంతో మేలు చేస్తుంది రైతులు ఎప్పటికప్పుడు సాంకేతిక మెళకువలు పాటించడం ఎంతో అవసరం.

**- నయన్‌తా, మలేషియా.**

**సక్రమ నీటి యాజమాన్య పద్ధతులు కీలకం**

తైవాన్‌లో సక్రమ నీటి యాజమాన్య పద్ధతులు అవలంబిసూత మంచి దిగుబడులు సాధిస్తున్నాం. ఆక్వా సాగుకు ఆక్సిజన్ అత్యంత కీలకం. సాగు మొదట్లో ఎంత జాగ్రత్తలు తీసుకుంటామో చివరి వరకు సక్రమ యాజమాన్య పద్ధతులు పాటించాల్సిందే.

**- ఇహుఫైన్, తైవాన్**

**నాణ్యత లేని సీడ్‌తోనే వైరస్**

వనామి సాగులో నర్సరీ స్థాయి నుంచి అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలి. బయోపిక్ సెక్యూరిటీ పద్ధతిలో సీడ్ సేకరించాలి. నాణ్యతలేని సీడ్‌ను ఆదిలోనే తొలగిస్తే వైరస్ వ్యాపించదు. పంటకు నష్టం ఉండదు ఎస్.పి.ఆర్. విధానం సాగుకు అనుకూలం.

**- బూన్‌ప్రిమ్‌వితాచు, థాయిలాండ్**

**డైనమిక్ ప్రొటోకాల్‌లో దిగుబడులు**

ఆక్వాలో డైనమిక్ ప్రొటోకాల్ పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చు. ఆగ్నేయాసియా దేశాల్లో ఈ విధానం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్నది. తమ దేశంలో ఫ్రీఫిష్ ఫీడ్ విధానం అమలు చేస్తున్నాం.

**- వీరాచన్‌ప్రమోతరన్, చైనా**

## ఉన్నతచదువుల్లో వెనుకబడుతున్నాం

### వనితా దాట్ల

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** " మహిళలు బాగా చదువుకొంటున్నారని అందరూ అనుకొంటున్నారు. కానీ, కొన్ని వాస్తవాలు దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. ఐఐటీల్లో చదువుతున్నవారిలో మహిళాలు ఆరుశాతమే ఉండటం ఎంతమాత్రం అభిలషణీయంకాదు"అని సీఐఐ ఏపీ చాప్టర్ టాస్క్‌ఫోర్స్ చైర్‌పర్సన్ వనితా దాట్ల అన్నారు. మహిళా పార్లమెంటు రెండోవరోజు సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. "లింగ విపక్ష ఇండెక్స్‌లో భారత దేశం బాగా వెనుకబడి ఉంది. రాజకీయ, వ్యాపార,సామాజిక ఆర్థిక రంగాల్లో మహిళలు ఇప్పటికీ వెనుకు బడే ఉన్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కోసం మగవారు నిర్ణయాలు తీసుకొని అమలు చేయడం కాకుండా తమ నిర్ణయాలు తాము తీసుకొనే స్థాయికి మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. "జీడీపీ బాగా పెరుగుతున్న దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. దేశం ఇంకా ముందుకుమ పోవాలంటే, ఆర్థికాభివృద్ధిలో మహిళల క్రియాశీల పాత్ర మరింత పెరగాలి. దానికోసం ప్రభుత్వాల నుంచి విధానపరమైన మద్దతు పెరగాలి. దానికోసం ప్రభుత్వాల నుంచి విదానపరమైన మద్దతు పెరగాలి " అని కోరారు. విద్యార్థినులు తమ సమస్యలను ప్రస్తావించాలన్నారు.

# సాధికారతకు కుటుంబ మద్దతే కీలకం

**ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ రోహిణి**

**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :** సాంఘికంగా, ఆర్థికంగా మహిళల్ని ప్రోత్సహిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ రోహిణి అన్నారు. జాతీయ మహిళా పార్లమెంటు సదస్సులో ఆమె మాట్లాడుతూ మహిళల సాధికారతకు కుటుంబ ప్రోత్సాహం ఎంతో అవసరమన్నారు. విద్యఅధికారం, ధనం... మహిళా సాధికారతకు తోడ్పడుతాయని, అయితే వీటికన్నా కనీస గౌరవం లభించడం ముఖ్యమన్నారు. ఆడ, మగ అనే భేదభావం లేకుండా పిల్లల్ని పెంచాలని, అప్పుడే మహిళలు మనోధైర్యంతో ముందుకెళ్లగలరని చెప్పారు "నేను ఈ స్థాయికి చేరుకోవడానికి నా సోదరులతో సమానంగా తల్లిదండ్రులు నన్ను పెంచడమే కారణ&. అనంతరం న్యాయవాదిగా హైకోర్టులో ఆపసోపాలు పడుతున్న నేను.... ఎన్టీఆర్



తీసుకొచ్చిన 33 శాతం రిజర్వేషన్లే పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయ్యేలా తోడ్పడింది' అని వివరించారు. నైతిక విలువలతో కూడిన విద్యను బాలికలకు అందించడం ద్వారా మహిళలపై జరిగే దాడులను నిరోధించవచ్చని జస్టిస్ రోహిణి అభిప్రాయపడ్డారు. వరకట్న వేధింపులు, గృహహింస, ఇతర దాడులను ఎదుర్కొనేందుకు విద్య తోడ్పడుతుందన్నారు. రాజ్యాంగం మనకిచ్చిన హక్కుల్లో సమా నత్వం ఒకటని, దాంతోపాటు రాజకీయ, సామాజిక, ఆర్థికరనంగాల్లో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని మహిళలు తక్కువగా ఉండటంతో బాల్య వివాహాలు జరుతున్నాయని, ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరించి పరిస్థితిలో మార్పు తీసుకురావాలని జస్టిస్ రోహిణి అన్నారు.

**వివక్షతో వృద్ధి దూరం : ఐరాస**

ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం ప్రతినిధి అసా టర్కల్‌సన్ మాట్లాడుతూ లింగ వివక్షను ఎదుర్కొనే సమాజాలు అభివృద్ధి చెందబోవన్నారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లోనూ మహిళా సాధికారత గురించే ప్రధానంగా నిబంధన రూపొందించినట్లు వెల్లడించారు. ఆనందమయ సమాజానికి అమరావతిలో జరుగుతోన్న సదస్సుల్లాంటివి అవసరమన్నారు.

## పొగడ్తలు సరే.. రిజర్వేషన్లు కల్పించండి!

### వెంకయ్య చురకలంటించిన ఆప్ ఎమ్మెల్యే

**రాజధాని ప్రతినిధి,అమరావతి :** " మహిళలు దేవతా స్వరూపులనీ, మహాలక్ష్మీలని, ఆదిశక్తులని కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు ఆకాశానికెత్తేస్తే సరిపోదు. .. ప్రధాని మోదీకి చెప్పి మహిళా రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ఆమోదింపజేయాలి."అని ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ (చాందినీ చౌక్) ఎమ్మెల్యే అల్కా లాంబా డిమాండ్ చేశారు. మహిళా పార్లమెంటు సదస్సు రెండో రోజు 'మీరే హీరోలు ' (బీ యువర్ ఓన్ హారోస్) అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ తొలిరోజు సమావేశాల్లో వెంకయ్య చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూనే చురకలు అంటించారు. ప్రధాని మోదీతో తనకున్న సాన్నిహిత్యంతో చంద్రబాబు ఆయనతో మాట్లాడి మహిళా రిజర్వేషన్ల బిల్లును ఆమోదింపజేయాలని మాజీ మంత్రి డీకే అరుణ సూచించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే బిల్లు విషయంలో చంద్రబాబు, వెంకయ్య చొరవ తీసుకోవాలని ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి కోరారు. తమ రాష్ట్రంలో తల్లిదండ్రులు ఆడపిల్లలను గర్భంలోనే చంపేస్తున్నారని, అందుకు ప్రధాన కారణం వారికి పెళ్లిళ్లు చేసేందుకు భారీగా కట్నం ఇవ్వాల్సి వస్తుందనే భయమేనని హరియాణా ఎమ్మెల్యే ప్రేమ్‌లత ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు చిన్నప్పటి నుంచి లింగ సమానత్వం నేర్పించాలని దేశ తొలి కమాండో ట్రైనర్ సీమారావు అన్నారు.

# సెప్టెంబరు 1న అమరావతిలో మిలీనియం మార్చ్

**సీపీఎస్ ఉద్యోగుల మహాసభలో తీర్మానం**

**రాజధాని ప్రతినిధి-కాకినాడ :** నూతన పింఛను పథకం రద్దుకు చర్యలు తీసుకోకపోతే సెప్టెంబరు 1న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కుటుంబాలతో కలిపి మిలీనియం మార్చ్ నిర్వహించాలని ఏపీ సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పింఛను పథకం) ఉద్యోగుల సంఘం తీర్మానించింది. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ 57 రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు వేలామంది మహాశాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఎస్ ఉద్యోగుల జిల్లా మహసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ యుగంధర్ మాట్లాడుతూ.. 2004, సెప్టెంబరు 1న ఉద్యోగుల మధ్య విధించిన విభజన రేఖను బద్దలుకొటాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానం రద్దుచేస్తే రూ.4 వేల కోట్లు ప్రభుత్వం వద్ద ఉంటాయని, ఆ నిధులతో నూతన రాజధాని అమరావతి నిర్మాణం చేపట్టవచ్చునన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరేలా ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దుచేసే వరకూ పోరాడతామన్నారు. వాస్తవాలను సీఎం చంద్రబాబుకు వివరిస్తే సీపీఎస్ విధానాన్ని ఆయనే రద్దు చేస్తారన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు దీనిని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఐకాస ఛైర్మన్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దు ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తామన్నారు. అవసరమైతే ఢిల్లీలో జంతర్ వద్ద నిరసన తెలపడానికి వెనుకడాబోమన్నారు.

# ఆన్‌లైన్‌లో నమోదైన అర్హులందరికీ త్వరలో పెన్షన్‌లు

**పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు**

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** ఆన్‌లైన్‌లో పేర్లు నమోదైన అర్హులైన ధరఖాస్తులందరికీ త్వరలో పెన్షన్‌లు మంజూరవుతాయని, ఎవరూ నిరుత్సాపడవద్దని పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు పేర్కొన్నారు.రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న అందరికీ తెలుగు దేశం ప్రభుత్వం పెన్షన్‌లు అందిస్తోందని ఆయన అన్నారు. కొయ్యలగూడెం, జీలుగుమల్లి, పోలవరం అన్నారు. కొయ్యలగూడెం, జిలుగుమిల్లి, పోలవరం మండలాల్లో అక్కడి మండల ప్రజాపరిషత్ కార్యాలయాల వద్ద ఈ నెల 8న జరిగిన కార్యాక్రమాలలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని గత 4వ విడత జన్మభూమి సందర్భంగా మంజూరైన పెన్షన్‌లను ఎం.పి.పి.లు జడ్.పి.టి.సి. సభ్యులు, ఆయా గ్రామాల జన్మభూమి కమిటీలతో కలసి లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను,పెన్షన్ నగదును పంపిణీ చేసారు. కొయ్యలగూడెం మండలంలో 4 వ విడత జన్మభూమి వరకు మొత్తం 6210 మందికి ఎన్.టి.ఆర్.భరోసా పథకంలో ఫించన్‌లు పంపిణీ జరుగుతోందని 4 వ విడత జన్మభూమిలో మండలంలో 440 పెన్షన్‌లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పుడు మంజూరైన క్రొ పెన్షన్ లబ్దిదారులతో కలిపి మండలంలో మొత్తం 6650 మంది లబ్దిదారులకు ప్రతి నెల రూ.70.62 లక్షలు పెన్షన్ సొమ్మును ప్రభుత్వం పంపిణీ చేస్తోందని ఆయన వివరించారు.మండలంలో ప్రస్తుతం మంజూరైన పెన్షన్‌లతో కలిసి 3073 మంది వృద్ధులకు 2406 మంది వితంతువులకు 863 మంది వికలాంగులకు,19. మంది కల్లగీత కార్మికులకు, అభయహస్తం పథకంలో 275. మందికి మొత్తం 6650 మందికి నెలనెలా పెన్షన్ సొమ్మును తెలుగుదేశం ప్రభుత్వం పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అదనపు తరగతి గదుల భవనాలు నిర్మించటానికి రూ.42 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలోనే నిర్మాణం పనులు ప్రారంభమవుతాయని ఆయన అన్నారు. రానున్న రెండున్నర సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామలు,వీధులను సిమెంటు రోడ్లుగా అభివృద్ధి పరుస్తానని, అలా చేయలేకపోతే వచ్చే ఎన్నికల్లో తాను ప్రజలను ఓట్లు అడగనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏలూరు



లబ్దిదారులకు పెన్షన్‌లను అందచేస్తున్న ఎమ్మెల్యే

ఎం.పి. మాగంటిబాబు ఇచ్చిన హామీ ప్రకారం కొయ్యలగూడెం తూర్పు కాపుల పేటలో గత దశాబ్దకాలంగా నిధుల లేమితో అసంపూర్తిగా నిలిచిన సామాజిక భవనం పనులకు మండల పరిషత్ నిధులు 3 లక్షల రూపాయలను జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, జడ్.పి.సి.ఇ.వోల సూచనల మేరకు కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షురాలు చందన శ్రీదేవి, ఎం.పి.పి.ఓ. రాజు ఈ సమావేశంలోనే మంజూరు చేయటం హర్షణీయమని ఎమ్మెల్యే అభినందించారు. ఎం.పి.పి. అయిన పర్తి చందన శ్రీదేవి అధ్యక్షతన జరిగిన పెన్షన్ పంపిణీ మేళం కార్యక్రమంలో జడ్.పి.వైస్ చైర్‌పర్సన్ చింతల వెంకటరమణ, ఎ.పి. మహిళా సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి, ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లి రామారావు, మండల పరిషత్ ప్రత్యేకాధికారి కె. కమలాకరశర్మ, తాహశీల్దార్ ఆకుల కృష్ణజ్యోతి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పారేపల్లి శ్రీనివాస్,ఆయాగ్రామాల ఎం.పి.టి.సి. సభ్యులు, ఆయా గ్రామాల జన్మభూమి కమిటి సభ్యులు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెనుక బడిన తరగతుల వారి అభివృద్ధికి ఋణములు మంజూరు




**మచిలీపట్నం, రాజధాని ప్రతినిధి, వి. నాగేశ్వరరావు :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారికి అభివృద్ధి కొరకు ఋణములు మంజూరుకు 2016-17 ఆర్థిక సంవత్సరం నకు 200కోట్లు 50,000 మందికి లబ్ధి చేకూరే విధంగా అదనపు కేటాయింపులు చేసి నిధులను మంజూరు చేసింది. ఆ నిధులు ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ విజయవాడ వారి ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు కేటాయించారు. కృష్ణాజిల్లాకు మార్జిన్ పథకం క్రింద గ్రామీణ ప్రాంతాల వారికి 17.45 కోట్లు 4,361మందికి లబ్ధి చేకూరే విధముగా మరియు బిసి అభ్యుదయ ప్రయోజన పథకం క్రింద పట్టణ ప్రాంతముల వారికి 3.08కోట్లు 770 మందికి లబ్ధి చేకూరే విధంగాను మొత్తం 20.52 కోట్లు 5,130 మందికి లబ్ధి చేకూరే విధంగా కేటాయించారు. ఈ కేటాయింపులు జిల్లా బిసి కార్పొరేషన్ ద్వారా అమలుకు చర్యలు చేపడుతుందని, ఎంఎస్‌ఎంఇ గ్రూపుల క్రింద లబ్ధి చేకూరు విధంగా చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి బోర్డు మీటింగ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బొల్లా వెంకన్న కోరారు.

# భారతీయుడి గుండె ఉప్పొంగిన వేళ



**శక్తియుక్తులను దేశానికి అర్పించే సంస్థలు ఈ దేశంలో రెండే రెండు. ఒకటి సైనికులుకాగా,రెండోది సైంటిస్టులు అదీ అంతరిక్ష పరిశోధకులు. వీరిద్దరి కృషితోనే దేశం ముందడుగు వేస్తుందనడంలో సందేహం లేదు. రోజుకు 20 గంటలకు పైగా కష్టించే తత్వం వీరిది. కుటుంబాలను, వ్యక్తిగత వ్యవహారాలను, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి కూడా తీరిక ఉండని వీరు భారతదేశాన్ని అంతరిక్షంలో నిలపడానికి అహరహం ఆరాటపడే వీరి త్యాగాలను ప్రతిభారతీయుడూ గుర్తుంచుకోవాలి.**

ఫిబ్రవరి 15 (బుధవారం)ఉదయం 9.28 గంటలకు 1,378 కిలోల బరువుకలిగిన 104 ఉపగ్రహాలను ఒకే సారి పీఎస్ఎల్వీ సీ 37 రాకెట్ ద్వారా రోదసీలోకి ప్రవేశపెట్టి అంతరిక్షంలో అత్యద్భుతాన్ని ఆవిష్కరించడంతో భారతీయుడి గుండె ఉప్పొంగింది. 30 నిముషాల్లో శ్రీహరికోటలోని షార్ ప్రయోగాలు విజయవంతమైనట్లు శాస్త్రవేత్తలు ప్రకటించారు. దీనిలో 96 ఉపగ్రహాలు అగ్రరాజ్యం అమెరికావి కాగా, నెదర్లాండ్, స్విట్జర్లాండ్, కజికిస్తాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇజ్రాయేల్ దేశానికి చెందిన ఒక్కో నానో ఉపగ్రహాలు ఉన్నాయి. 2013లో అమెరికా అంతరిక్ష సంస్థ నాసా 29 ఉపగ్రాహాలను 2014లో రష్యా అంతరిక్ష సంస్థ 39 ఉపగ్రహాలను పంపగా బుధవారం 104 ఉపగ్రహాలను వేర్వేరు కక్ష్యల్లో విజయవంతంగా ప్రవేశపెట్టి ఇస్రో ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. తెలివితేటలే పెట్టుబడిగా పెట్టిన ఇస్రో నిరంతర కృషితో అంచెలంచెలుగా ఎదిగింది. ఇక్కడి శాస్త్రవేత్తలకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, లేదా కంప్యూటర్లను విక్రయించడానికి ఇష్టపడని అమెరికా 97 ఉపగ్రహాలను ఇస్రో నుంచి ప్రయోగించడం గుర్తించదగిన అంశం. దేశంలో అంతరిక్ష పరిశోధనలు ప్రారంభ దశలో ఉండగా మన శాస్త్రవేత్తలు ఉపగ్రహాలను సైకిళ్లు, ఎడ్లబండ్లపై తీసుకెళ్లేవారు. అప్పటికే అగ్రదేశాలైన అమెరికా, రష్యాలు అత్యాధునిక సాంకేతికను అందిపుచ్చుకొని అర్భాటంగా రోదసీ పరీక్షలు జరుపుతున్నారు. భారత శాస్త్రవేత్తలు మాత్రం ఉన్న అతికొద్ది వనరులను ఉపయోగించుకొని ఈ రోజు ప్రపంచమే నివ్వెరపోయే దిశకు చేరుకోవడం ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేస్తోంది. పీఎస్ఎల్వీ ద్వారా 226 ఉపగ్రహాలను ప్రయోగించగా , దానిలో 179 విదేశాలవే.. 37 స్వదేశీ ఉపగ్రహాలు కాగా, యూనివర్సిటీలకు చెందినవి 8 ఉపగ్రహాలు ఉన్నాయి.



### ప్రపంచ మీడియా ప్రశంసలు

ఇస్రోకి ప్రపంచ మీడియా నీరాజనాలు పలికింది. తక్కువ ఖర్చుతో ప్రయోగాలను

## పీఎస్ఎల్వీ సీ 37,నిప్పులు చిమ్ముతు నింగికి చేరుతుంటే సంభ్రమాశ్చర్యాలతో తిలకించిన యావత్ ప్రపంచం

విజయవంతం చేపడుతూ ప్రపంచ ఖ్యాతిని పొందుతున్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో విజయమంటూ వాషింగ్టన్ పోస్టు ప్రస్తుతించడగా, నిఘా, సమాచార వ్యవస్థల్లో వాణిజ్య మార్కెట్ పెరుగుతున్న తరుణంలో భారత్ కీలక దేశంగా నిరూపించుకుందని న్యూయార్క్ టైమ్స్ ప్రశంసించగా, అమెరికా- రష్యాల సంగతి మరచిపొండి అసలైన పోటీ ఆసియాలో నెలకొంటోంది అంటూ సీఎన్ఎన్ పేర్కొంది. తక్కువ ఖర్చుతో అంతరిక్షంలో విజయం సాధించిందని లండన్‌కు చెందిన టైమ్స్, బీబీసీలు పొగిడాయి.

### విజ్ఞానం అంతా ఒకే చోటకు : ఇస్రో ఛైర్మన్



విజ్ఞానం అంతా ఒకే చోటకు చేరితే ఈ అద్భుతం చోటు చేసుకుందని ఇస్త్రో ఛైర్మన్ కిరణ్‌కుమార్ సవినయంగా తెలిపారు. న్యూటన్ భూమ్యాకర్ష సిద్ధాంతంతోనే ప్రపంచంలో రోదసీ ప్రయోణం మొదలైందని ఆయన తెలిపారు. భారత్ ప్రయోగించిన కార్టోషాట్ భౌగోళిక సమాచారం పంపనుండగా, ఐఎన్ఎస్ 1ఏ, 1బీలు అత్యాధునిక శాస్త్ర సాంకేతికత, ప్రయోగించే బరువుల స్థాయిని అధ్యయనం చేసేందుకు ఉపయోగపడనుంది.

### ఇస్రోది 400 ఉపగ్రహాల సామర్థ్యత...



ఏకకాలంలో 104 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిన భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం (ఇస్రో) ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటుకుంది. ఈ అద్భుత ఘనతపై ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త జి. మాధవన్ నాయర్ స్పందిస్తూ ఇందుకోసం ఇస్రో ఉపమోగించిన రాకెట్ ఏకకాలంలో 400 నానో స్పేస్‌క్రాఫ్టులను లాంచ్ చేసే సామార్థాన్ని కలిగి ఉందన్నారు. 'ఇది కొత్త టెక్నాలజీ కాదు. మేం (ఇస్రో) తొలుత 10 ఉపగ్రహాల (ఒక రాకెట్‌లో) తో మొదులు పెట్టి తర్వాత 18.. ఆపై 35 ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించాం. ఇప్పుడు ఆ సంఖ్య 100కు ఒకేసారి తీసుకెళ్లే సామర్థ్యాత పీఎస్ఎల్వీకి ఉంది' అని ఇస్త్రో మాజీ చైర్మన్ తెలిపారు. 104 ఉపగ్రహాలను ప్రయోగించి ఇస్రో సృష్టించింది.

– బోస్






## అలా మొదలైంది...


**1963లో** భారత్‌లో రాకెట్ వ్యవస్థను ప్రవేశ పెట్టాలనే ఆలోచన తొలిసారి అహ్మదాబాద్‌లో పురుడు పోసుకుంది. ప్రముఖ శాస్త్రవేత్త విక్రమ్‌సారాభాయి, డాక్టర్ సత్య ప్రకాశ్, డాక్టర్ ప్రఫుల్ భవ్‌శరాంద్, ప్రొఫెసర్ యూడీ దేశాయ్, తదితరుల ఈ సమావేశంలో పాల్గొన్నారు. నేటి రాకెట్ విజయానికి తొలి కల అలా మొదలైంది. నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్(ఎన్‌సీఎస్ఆర్) అహ్మదాబాద్‌లో సారాబాయి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఆ సమయంలో వారు అమెరికా అప్పటికే ప్రారంభించిన రాకెట్ మిషన్స్ గురించి చర్చించారు. ఆ సమయంలో తమకు తిరువనంతపురంలో తుంబా రాకెట్ ప్రయోగ క్షేత్రం నిర్మించుకునేందుకు సహాయం చేయాలని అమెరికాను, నాసాను కోరారు. ఆ సమయంలో అమెరికా తయారు చేసిన 725 కేజీల నైక్-అపాచీతో ప్రయోగం నిర్వహించగా దానికి ప్రొఫెసర్ భవ్‌సార్, జీఎస్ మూర్తి ఇంచార్జ్‌గా ఉన్నారు. నవంబర్ 21, 1963లో ఈ తొలి అడుగు మొదలైంది. అది గంటకు 3,800 కిలోమీటర్లు వెళ్లింది. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రపరిజ్ఞానం సహాయంతో దేశంలోని పేదరికాన్ని పూర్తిగా రూపుమాపవచ్చని సారాబాయి ధృడ విశ్వాసం. దానికి తగినట్లుగానే ఆయన దేశంలో కొన్ని సంస్థలకు అంకురార్పణ చేశారు. తొలిసారి తనను 1948 సారబాయి తీసుకెళ్లారని, ఆ సమయంలో తామిద్దరం కాస్మిక్ కిరణాలు, రాకెట్లు, ఉపగ్రహాలపై తీవ్రంగా పరిశోధించామని డాక్టర్ భవసార్ తెలిపారు.

తాము చేసిన పరిశోధన ఫలితంగా 1967 నవంబర్ 20న తొలిసారి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన రోహిణి ఆర్‌హెచ్-75ని తుంబా నుంచి ప్రయోగించినట్లు చెప్పారు. ఆ సమయంలో అసలు తాము రాకెట్ ద్వారా ఉపగ్రహాలను ప్రవేశపెట్టగలమా లేదా అని తెలుసుకునేందుకే ఆ ప్రయోగం నిర్వహించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు అత్యధికంగా



ఒకేసారి 37 ఉపగ్రహాలు ప్రవేశ పెట్టిన దేశంగా రష్యా ఉండగా, తన రికార్డును ఇప్పట్లో ఎవరూ బద్ధలుకొట్టలేనంత దూరంలో 104 ఉపగ్రహాలు అంతరిక్షంలో ప్రవేశపెట్టి భారత్ ముందుంది.

## ఇస్రోను పొగుడుతూనే సవాల్ విసిరిన చైనా స్పేస్ ఎక్స్



ఒకే రాకెట్ పీఎస్ఎల్వీ-సీ 37 ద్వారా ఒకేసారి 104 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యల్లో ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోపై ప్రశంసల జల్లు కురుస్తోంది. స్పేస్ ఎక్స్ వ్యవస్థాపకుడు, ఎలాన్ ముస్క్ ఇస్రోను పొగడ్తల్లో ముంచెత్తారు. ఇండియా తమ సామర్థ్యాన్ని నిర్లక్ష్యం చేసుకోదని అనుకుంటున్నానని, తమ సంస్థ నుంచి వెళ్లే రాకెట్ తిరిగి భూమ్మీద కొస్తుందని, అలాంటి సాంకేతిక పరిజ్ఞానం భారత్‌కు పెద్ద సవాలే అని వ్యంగ్య బాణాలు విసిరారు ... ఇస్రో త్వరలో ఈ సాంకేతికను కూడా సాధిస్తుందని ఆశిద్దాం...

## తెల్ల రేషన్ కార్డులున్న ప్రతి ముస్లిం కుటుంబం దుల్హన్ పథకానికి అర్హులు

### ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి కార్యదర్శి సలీమ్‌భాష



**వాహిద్, రాజధాని ప్రతినిధి,గుంటూరు :** తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ముస్లిం కుటుంబం దుల్హన్ పథకం కింద తమ ఆడ పిల్లల వివాహాలకు యాభై వేలు రాష్ట్ర ప్రభుత్వం తరపున కానుకగా పొందవచ్చని ముస్లిం వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటి కార్యదర్శి సలీమ్‌పాష అన్నారు. మన రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డులు కలిగిన ముస్లిం కుటుంబాలు సుమారు 11 లక్షలు అయితే గుంటూరు జిల్లాలో మాత్రం 1,68,305 మంది ముస్లింలకు తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని అన్నారు. ఇక మంచి ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సూచన మేరకు ముస్లిం ఆడపిల్లల వివాహానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున యాభై వేలు ఆర్థిక సహాయం చేయాలని దుల్హన్ పథకం ప్రవేశపెట్టారని అన్నారు. వివాహానికి ఒక రోజు ముందు పెళ్ళి కుమార్తె తల్లి ఖాతాలోకి వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల విజయవాడలో జరిగిన ససమావేశంలో ప్రకటించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముస్లిం ల అభివృద్ధి కోసం అంకిత భావంతో పని చేస్తున్నారని సలీమ్‌పాషా అన్నారు.

## ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు సానుకూల స్పందన

**వాహిద్, రాజధాని ప్రతినిధి,గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ఇస్లామిక్ రీసెర్చ్ కల్చరల్ మరియు కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు కు కేంద్ర మైనార్టీ మంత్రిత్వ శాఖ నుండి సానుకూల లభించిందని గుంటూరు జిల్లా వ్యవసాయమార్కెటింగ్ కమిటి డైరెక్టర్ మాజీ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యాక్షులు షేక్ షంషుపీర్ జాదా అన్నారు. లాలాపేటలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాదా మాట్లాడుతూ గుంటూరు నగరంలో 2 లక్షల 50 వేల మంది ముస్లింలు ఉన్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ముస్లింలు పండుగలకు ప్రార్థనలు జరుపుకోవడానికి ఈద్గా లేకుండా పోయిందని అన్నారు. ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ కోసం రాజధాని నగరంలో 25 ఎకరాల స్థలం మరియు గుంటూరు నగరంలో ఈద్గా ఏర్పాటు కోసం 5 ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతూ కేంద్ర మైనార్టీ మంత్రిత్వ శాఖ మరియు విశాఖ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు లకు లేఖ వ్రాసినట్లుగా చెప్పారు. దీనికి ఆయా మంత్రిత్వ శాఖల నుండి రాష్ట్ర మైనార్టీ డిపార్ట్‌మెంట్ ప్రత్యేక అధికారి పరిశీల నిమిత్తం లేఖ వచ్చిందని అన్నారు. అదే విధంగా బిజేపి పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు సైతం సానుకూలంగా స్పందిస్తూ జిల్లా కలెక్టర్ కు పరిశీలిన నిమిత్తం పంపించారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని అన్నారు. ఈ సంధర్భంగా ఎన్నికల మ్యానిఫేస్టోలో చెప్పిన విధంగా పేష్ ఇమామ్‌లు మౌజన్ లకు గౌరవ వేతనం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మైనార్టీ విద్యార్థుల సంక్షేమమే నా లక్ష్యం

### పదో తరగతి విధ్యార్థులకు స్టడి మెటిరియల్ పంపిణి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుబాని





**వాహిద్, రాజధాని ప్రతినిధి,గుంటూరు :** మారిన నూతన విద్యా విధానంతో పదో తరగతి విధ్యార్థులు అవగాహన ఆత్మవిశ్వాసంతో పరిక్షలకు హాజరు కావాలని మాజీ శాసనసభ్యులు ఆంధ్రముస్లిం కళాశాల కరాస్పాండెంట్ మరియు సెక్రటరి షేక్ సుబాని అన్నారు. శనివారం ఉదయం స్థానిక ముస్లిం కళాశాలలో మాజి ఎమ్మెల్యే నంబూరు సుబాని సౌజన్యంతో అంజుమన్ ఇస్లామియా హైస్కూల్‌లోని 82 మంది విధ్యార్థులకు ఉచితంగా స్టడి మెటిరియల్ మరియు సిసిఇ మోడల్ విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మస్తాన్‌వలి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా నంబూరు సుబాని మాట్లాడుతూ పేద విధ్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే సదుద్దేశంతో అంజుమన్ ఇస్లామియా హైస్కూల్ ను స్థాపించడం జరిగిందని అన్నారు. స్థాపించిన నాటి నుండి నేటి విధ్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. అయితే ఈ ఏడాది విద్యా విధానంలో మార్పులు వచ్చిన దృష్ట్యా విధ్యార్థులు గందరగోళానికి గురి కాకుండా ఉండేందుకు స్థానిక ఆంధ్రముస్లిం కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఆయా సబ్జెక్టుల్లో రూపొందించిన స్టడి మెటిరియల్ ను కూడా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులకు ఉచితంగా స్టడి మెటిరియల్ ను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రముస్లిం కళాశాల అధ్యక్షులు సమీవుల్లా షరీఫ్ సభ్యులు రహమాన్ సాహెబ్, హుమాయున్ ,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ హాజీ షేక్ లాల్‌వజీర్, బాబర్ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు జబీవుల్లా, ఇర్షాద్‌బేగ్, ఫహమిదా, అంజుమన్ ఇస్లామియా ప్రధానోపాధ్యాయురాలు వసీమా సూల్తానా, షాహినాబేగం, మైనార్టీ నాయకులు అహ్మద్‌అలీ, సికిందర్, హాజీ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా ఏర్పాటుకు ఐదు ఎకరాల స్థలం కేటాయించాలి

- మైనార్టీ నేత నంబూరు సుబాని
- ఎంపి ఆసదుద్దీన్ లేఖను కలెక్టర్‌కు అందించిన బాజిత్‌బాష

**వాహిద్, రాజధాని ప్రతినిధి,గుంటూరు :** గుంటూరు నగరంలో ముస్లిల కోసం ఈద్గా ఏర్పాటు చేయాలని కోరుతూ మైనార్టీ నాయకులు మాజి శాసనసభ్యులు నంబూరు సుబాని మరియు ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షులు బాజిత్‌బాషాలు జిల్లా కలెక్టర్ ను కోరారు. మైనార్టీ నేత నంబూరు సుబాని తో పాటు ఎంఐఎం పార్టీ నేతలు కలెక్టర్ కాంతిలాల్ దండే ను కలిసారు. ఆల్ ఇండియా మజ్లిస్ పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఒవైసి కూడా గుంటూరు నగరంలో ఈద్గా ఏర్పాటు కు ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతు రాసిన లేఖను జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండే కు కలిసి ఎంఐఎం పార్టీ నేతలు లేఖ అందించారు. ఈ సంధర్భంగా మాజి శాసనసభ్యులు మైనార్టీ నాయకులు నంబూరు సుబాని మాట్లాడుతూ గుంటూరు నగరంలో సుమారు 2.50 లక్షల ముస్లిం జనాభ ఉన్నారని అన్నారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం ఈద్గాలో ప్రార్థనలు నిర్వహించడానికి ఎటువంటి స్థలం కేటాయించలేదని అన్నారు. పవిత్రమైన పండుగ దినాల్లో ప్రార్థనలు నిర్వహించుకునేందుకు ఎటువంటి ఈద్గా స్థలం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గుంటూరు నగర ఎంఐఎం పార్టీ అధ్యక్షులు బాజిత్‌బాష మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని ప్రాంతం అయిన గుంటూరు నగరంలో ఈద్గా కు ప్రభుత్వ స్థలం లేకుండా పోవడం శోచనీయమని అన్నారు. గుంటూరు జిల్లా ప్రజల చిరకాల స్వప్నం అయిన ఈద్గా ఏర్పాటు కు సహకరించాలని కోరుతూ ఎంఐఎం పార్టీ నేత పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసి కూడా జిల్లా కలెక్టర్ కు లేఖ అందించారని అన్నారు. రాష్ట్రంలో అత్యంత ముస్లిం జనాభ ఎక్కువగా కలిగిన గుంటూరు నగరంలో ఈద్గా ఏర్పాటు కు అన్ని రాజకీయ పార్టీల నుండి వినతులు వస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి ఈద్గా కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రభుత్వ ఖాజి ముఫ్తి జావిద్, మైనార్టీ నాయకులు అమీన్, తూర్పు నియెజకవర్గ ఇన్‌చార్జీ రహీమ్, ఎంఐఎం నాయకులు ఫజల్ అహ్మద్ అలీఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు అందరివారు

### మంచి మాటలు – స్వర్గానికి బాటలు

మానవులకు అల్లాహ్ ప్రసాదించిన వరాలు అనంతం. వాటిని ఊహించడం గాని, వర్ణించడం గాని అసాధ్యం. అటువంటి అసంఖ్యాక అనుగ్రహాల్లో వాక్కు కూడా ఒకటి. సంభాషణకు, మానవుల మధ్య పరస్పర సంబంధాలకు అదే వారిధి. దీని వినియోగం పైనే జయాపజయాలు, సాఫల్య వైఫల్యాలు ఆధారపడి ఉన్నాయి. దీన్ని సద్వినియోగం చేసుకుంటే అమృతపు జల్లు జాలువారుతుంది. మంచిని పంచి మనిషి గౌరవ మర్యాదలను ఇనుమడింపజేస్తుంది. సంఘంలో ఉన్నత స్థానంలో కూర్చోబెడుతుంది. శాంతి సామరస్యాలను వెదజల్లుతుంది.

వాక్కును దుర్వినియోగం చేస్తే విద్వేషం పెచ్చరిల్లుతుంది. అశాంతి పెల్లుబుకుతుంది. సమాజంలో స్థాయిని దిగజార్చుతుంది. ఇహ వరాల్లో ఆపదలు తెచ్చిపెడుతుంది. వైఫల్యాలకు కారణం అవుతుంది. అల్లాహ్ దృష్టిలో నోటి దురుసు, దుర్భాష, అశీలం తీవ్రమైన నేరాలు. దీనికి ఇహలోకంలో పరాభవం, పరలోకంలో నరక శిక్ష అనుభవించాల్సి వస్తుంది.

ముహమ్మద్ ప్రవక్త (స) ప్రవచనం ఇలా ఉంది. 'ప్రళయ దినాన విశ్వాసి త్రాసులో తూగబడే అత్యంత విలువైన, బరువైన వస్తువు మానవుడి సత్ప్రవర్తనే' అశ్లీల మాటలు పలికే వారిని, దుర్భాషలాడేవారిని అల్లాహ్ అసహ్యించుకుంటాడు. అందరివారు. కొంతమంది పైకి భక్తిపరులుగా కనిపిస్తారు. కాని నోటితో ఇతరుల్ని ఇబ్బంది పెడుతుంటారు. పరుల మనను గాయపరుస్తుంటారు. అలాంటి వారి గురించి దైవ ప్రవక్త (స) ఇలా అన్నాడు. 'ఒక స్త్రీ ఎన్నో నఫీల్ నమాజులు చేస్తుంది. మరెన్నో నఫీల్ ఉపవాసాలు పాటిస్తుంది. పెద్దఎత్తున దానధర్మాలు చేస్తుంటుంది. ఆమె గొప్పదాతగా ప్రసిద్ధి చెందింది. కాని ఆమెను నోటి దురుసు ఎక్కువ. ఏదో ఒకటి అని పొరుగు వారి మనను బాధపెడుతుంటుంది. అని ప్రవక్త (స) వారికి నివేదించాడు. అయితే ఆమె నరకానికి పోతుందని చెప్పాడు.

'ఒక స్త్రీ ఫర్జ్ నమాజులు ఫర్జ్ రోజూలు మాత్రమే ఆచరిస్తుంది. నఫీల్ నమాజులు, నఫీల్ రోజూలు పాటించడం చాలా తక్కువ దానధర్మాలు కూడా తక్కువే. ఉన్నంతలోనే అప్పుడప్పుడూ కొన్ని జున్ను ముక్కలు దానం చేస్తుంది. అయితే ఆమె ఎప్పుడూ ఇరుగుపొరుగు వారిని పల్లెత్తు మాట అనదు. వారి మనసు నొప్పించదు. అందరినీ చిరునవ్వుతో పలకరిస్తుంది.' ఆమెకు దైవ ప్రవక్త (స) స్వర్గవాసి అని సెలవిచారు. అందుకే దేహంలోని అవయవాలన్నీ ఉదయం లేవగానే నాలుకతో (నోటితో) మొర పెట్టుకుంటాయట.. 'తల్లీ నువ్వు కాస్త జాగ్రత్తగా ఉండు. దైవానికి భయపడుతూ ఉండు. నువ్వు చల్లగా ఉంటే మేము చల్లగా ఉంటాము. నువ్వు ఏ మాత్రం తూలావో మేమంతా హూనమై పోతాం. ఎందుకంటే మేమంతా (అవయవాలు) నీతోనే అనుసంధానమై ఉన్నామ'ని అంటాయట. అందుకని నరం లేని ఈ నాలుక విషయంలో దైవానికి భయపడుతూ ఆచితూచి ప్రయోజనకరమైన మాటలనే పలకాలి. పరుషంగా మాట్లాడకూడదు. ఉపయోగం లేని మాటల కన్నా మౌనమే మేలు. లేకపోతే అనర్థాలు జరిగిపోతాయి. దైవానికి సమాధానం కచ్చితంగా ఇచ్చుకోవాల్సి ఉంటుంది.

– మున్వర్‌బేగ్ (యం. బేగ్)
8143307812

# సాహిత్యం

## ప్రజా సాహిత్యానికి అంతర్నేత్రాలుండాలి!



– కె. వెంకటేశ్వరరెడ్డి

నానాటికి మనచుట్టు కల్లోలిత సంక్షుభిత ప్రపంచ దర్శనమిస్తుంది. అనేక ప్రజ్వలిత సందర్భాలు అనుభవంలోకి వస్తున్నాయి. ఎక్కడ చూసినా ప్రతి మనిషిలో ఒక ఉద్విగ్న మానవుడు విస్ఫోటిస్తున్నాడు. అనాలోచితమైన పనుల్లోకి తలదూర్చ డానికి ఆర్థికపరమైన అంశాలు ప్రధాన కారణాలవుతున్నాయ్. మనిషిలో వస్తు వ్యామోహం పెరిగినంతగా పని నైపుణ్య,నాణ్యతలు పెరగడంలేదు. శ్రమించాలనే దృక్పథము పెరగడంలేదు. అనివార్య అనిశ్చిత, అసహనంతో మనిషితనాన్ని కోల్పోతున్న సందర్భాలు అనేకం తారసపడుతున్నాయ్. వెరసి, మనిషి ఒక కల్లోలిత సముద్రమైపోతున్నాడు. మనిషి మెలుకువ నుండి జారిపోతున్నాడు. కార్పోరేట్ వ్యవస్థలు వెళ్లగ్రక్కే కాలుష్యానికి మనిషి తన సహజ రూపాన్ని కోల్పోయి, మరమనిషిగా మారి, ఆర్థిక ప్రలోభాలకు బానిసై ధర్మాధర్మాలు విచక్షణకోల్పోతున్నాడు. శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధమైన ఆలోచనలకు తిలోదకాలిస్తూ, మూఢవిశ్వాసాలతో, వ్యవస్థతో తన్నుతాను సంధానించు కోలేకపోతున్నాడు. వ్యవస్థకు దూరమైన వ్యక్తిగా ఎదగాలనుకునే స్వార్థచింతనతో సైద్ధాంతిక కట్టుబాట్లు తెంచుకోడానికి ప్రతియ్నస్తున్నాడు. భయాన్ని కప్పుకొని పూజామందిరాల్లోకెళ్లి ధైన్యాన్ని వెంటతెచ్చుకోవాలను కుంటున్నాడు. ఎన్ని దుర్మార్గాలు చేసినా దేవుని హుండీలో కానుకలు వేసి పాపాలను కడిగి వేసుకోవాలనుకుంటున్నారు. మనిషి జీవితంలో భ్రమలు ఏమిటో నిజాలు ఏమిటో తేచ్చుకోలేని స్థితిలోకి జారిపోతున్నారు.

కారుచీకట్లో కాగడాలా వెలుగుతూ దారిచూపించే ప్రజాసాహిత్యం పాలకుల నిరాధారణకు గురి అవుతోంది. ప్రజా సాహిత్యం మరుగునపడుతోంది. మనిషి జ్ఞాననేత్రం, సమాజానికి బలాన్ని అందించేది సాహిత్యం. సామాజిక అభివృద్ధికి మేధాశక్తితో పాటు శ్రామిక శక్తికూడా అవసరమే. ఈ రెండింటికీ మానవుడే కేంద్రం. సామాజిక పురోగమన వేగాన్ని పుంజుకునే విధంగా మేధోశక్తి, శ్రమశక్తి చేదోడు వాదోడుగా కలిసి పనిచేయాలి. ఈనాడు మేధావులు పెట్టుబడిదారివర్గాల చేతుల్లో కీలుబొమ్మలై పోతున్నారు. శ్రమశక్తిని దోచుకుని యాజమాన్యానికి ఇబ్బిది ముబ్బడిలాభాలను సంపాదించిపెట్టి వారిమెప్పుతో వారు విసిరే ఎంగిలి మెతుకులకు అలవాటుపడి భోగాలాస, విలాసాలు గడపడానికి శ్రామిక వర్గాలు కూడా ఇష్టపడుతున్నాయి. శ్రామిక శక్తుల్ని మాటలతో మభ్యపెడుతూ, పెట్టుబడిదార్లు చేతలతో దోపిడీకి గురి చేస్తూ, యాజమాన్యాన్ని పైకిత్తుతున్నారు.

సమాజంపై జాగరుకతతో అహర్నిశలు స్పందిస్తూ, ప్రతిఘాతకాన్ని స్పర్శిస్తూ, కవులు తమ నిద్రిస్తున్న అక్షరాన్ని తట్టి లేపుతారు. తన అనుభూతిని అనుభవంగా స్వీకరించి, దాన్ని అక్షరంగా మార్చి, సమాజం ముందుంచుతాడు, ఈపనిని సమాజాన్ని సమతూకంలో నడపాలనుకునే ప్రజాకవులే చేయగలుగుతారు. ఈనాడు సాహిత్యం రెండు విధాలుగా సాగిపోతుంది. ఒకటి ప్రజల్ని కళ్లుతెరిపించి,సామాజిక విధ్యంసక శక్తు యెడల,మెలుకులతో జాగరూకతతో ఉండమనే సాహిత్యం. రెండోది, ప్రజల్ని మూఢవిశ్వాసాలతో, నమ్మకాలతో నిద్రలోకిజార్చి అలౌకిక శక్తుల్ని విశ్వసించి,ఆధ్యాత్మిక ముసుగులో బతకమనే సాహిత్యం, మొదటిది శ్రామిక వర్గంలో చైతన్యాన్ని తెచ్చి శ్రమదోపిడిప్రశ్నించే, గొంతిచ్చేదిగా ఉంటుంది. అన్యాయాలను అక్రమాలను కాల్చి మసిచేయడం నేర్పిస్తుంది. ఇది ప్రజాసాహిత్యంగా గుర్తించబడింది. దీనికి పాలకులు ఆశీస్సులుగాని, ఆదరణగాని ఉండదు. ఒక్కొసారి నిషేధానికి కూడా గురౌతుంది. రెండోరకమైనది ఆధ్యాత్మిక సాహిత్యం. కర్మసిద్ధాంతాన్ని తెరపైకి తెచ్చి, మనిషి నిమిత్తమాత్రుడు, అంతా ఆపైవాని దయ అంటూ పెట్టుబడిదారి వర్గాల,పాలకవర్గ, కొమ్ముకాస్తూ మనిషిని బానిస మనస్తత్వంలోకి లాగి, దోపీడికి అనువుగా మారుస్తుంది. నేడు ఈ ఆధ్యాత్మిక సాహిత్యానికి ఉన్న ఆదరణ భౌతికవాద సాహిత్యానికి లేదు. మనిషిని ప్రస్తుత సామాజిక సిత్థిగతుల నుంచి యేమార్చడమే ఆధ్యాత్మికవాదుల ముఖ్యోఉద్దేశ్యం. జాతి జీవితాన్ని ప్రతిభించించే సాహిత్యం ఈ రీతిలో సాగుతుందా?లేదా? అనేది పాఠకుల దృష్టికి తీసుకుపోవాల్సిన అవసరం సాహిత్యవేత్తల మీద ఉంది. ప్రజా సాహిత్యాన్ని ప్రభుత్యాలు ఎటూ ఆదరించవు. ఆదరించాల్సిన సాహితీవేత్త మొదట తన్నుతాను శోధించుకోవాలి. తరువాత చుట్టూవున్న సమాజాన్ని శోధించాలి. అప్పుడే అతడు సామూహిక చైతన్యాన్నీ, శక్తిని ఆవహించుకోగలుగుతాడు... అప్పుడే జనసమూహంలోని జీవశక్తి అంతరించకుండా ప్రాణం పోయగలుగుతాడు. సమాజంలో నవ నాగరికత ప్రజ్వరిల్లుతుందని, అనుకుంటున్నామేకాని, సమాజంలో అసంబద్ధత, అన్యాయం, అక్రమార్జన, హింస దౌర్జన్యం, హెచ్చుతున్న విషయాన్ని గ్రహించలేక పోతున్నాం. వీటిన్నింటికి పాలకులు అండదండలు మెండుగా ఉండడమే దౌర్భాగ్యంగా భావించాల్సివుంది. అనంతదు:ఖాన్ని ,వివాదాన్ని, అసమానతలను సమాజానికి పాలకపక్షాలు బహుకరిస్తున్నాయి. కులం,మతం, ప్రాంతీయ తత్వాలతో సాహితవేత్తలను సైతం విడగొడుతున్నారు. పాలకపక్షం అడుగులకు మడుగులతో విధంగా తర్ఫీదుయిస్తున్నారు.

ఓ శాలువాకో, ఓ సత్కారానికో అవార్డులకో,రివార్డులకో భ్రమపడి సాహితీవేత్తలు పాలక పక్షం వలలోచిక్కి విలవిలలాడుతూ, విజ్ఞతన కోల్పోతున్నారు. అక్రమాల, అన్యాయాల కాపు కాస్తున్నారు. మూఢనమ్మకాలను, విశ్వాసాలను, మతఛాందసవాదాన్ని, అజ్ఞానాన్ని, సాంఘిక అసమానతలను ప్రశ్నించే సాహిత్యాన్ని ప్రమోట్ చేసేపని సాహితీ వేత్తల మీద వుంది. కుల,మత,రాజకీయ ఆర్థిక పరిస్థితులపై గళమెత్తలేని సాహిత్యం, సామాజిక ద్రోహానికి ఒడిగట్టినట్టుగా భావించాల్సివుంది. మనిషి ఈనాడు అనిత్యపు ముసుగులో తననుతాను డబ్బు, సంపద, అధికారం, ఆధిపత్యం, అహంకారం అణచివేత సామార్థ్యంలోకి, లాక్ చేసుకుంటున్నాడు, లోనతిరుగుతున్న నిజ భావాల్ని వెలువరించ లేక పోతున్నాడు. ప్రతివాడు ఏదో ముసుగులో నిజాన్ని కప్పిపుచ్చుకుంటున్నాడు. మానవ ప్రగతికి అద్దం పట్టే ఆర్థిక కార్యకలాపాలు దోపీడిని ప్రోత్సహించేలా ఉండకుండా చూడాల్సి వుంది. పట్టణాలు మాత్రమే శక్తి కేంద్రాలుగా మారుతున్న వైనాన్నిగ్రహించి, పల్లెకు కూడా ఆ అవకాశాన్ని కల్పించే విధానాలను పాలకుల దృష్టికి తీసుకు వెళ్లాలి. సామాజిక అశాంతికి కారణాభూతమైన కార్పోరేట్ వ్యవస్థకు కళ్లెంవేసే సాహిత్యం వెలువడాలి. అది ప్రజల్లోకి వెళ్లాల్సి వుంది.

## రైతుల సొసైటీ నూతన భవనం ప్రారంభం



**రాజధాని ప్రతినిధి - రాయపూడి :** రాయపూడిలో రైతుల సొసైటీ భవనాన్ని సొసైటీ అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి ప్రారంభించారు. రూ. 7 లక్షలతో పై అంతస్థు నిర్మాణం చేసినట్టు మల్లెల పేర్కొన్నారు. రైతుల కార్యకలాపాలకు సౌకర్యంగా ఉండేందుకు అదనపు భవనం నిర్మించినట్టు తెలిపారు. రుణమాఫీ జరగాల్సిన రైతులు ఇంకా ఉన్నారని, మిగిలిన రైతులకు కూడా రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి, సొసైటీ సభ్యులు, ఆంధ్రాబ్యాంకు మేనేజరు ,ఆప్కాబ్ సొసైటీ మేనేజరు గుణశేఖర్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, రైతునాయకులు మూల్పూరి శ్రీను, ఎంపీటీసీ పెంటూ సాహెబ్, రైతులు పాల్గొన్నారు.

### మహిళాదినోత్సవం సందర్భంగా

## ఉత్తమ కథనాలకు ఆహ్వానం

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** మార్చి 8న జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన ఉత్తమ కథనాలకు సంబంధించి ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సమాజంలో మహిళల స్థితిగతులపై సామాజిక సందేశంతో రూపొందించిన లఘు చిత్రాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. 2016 ఏప్రిల్ నుంచి 2017 జనవరి వరకు వివిధ పత్రికల్లో ప్రచురితమైన, టీవీ ఛానళ్లలో ప్రసారమైన కథనాలలో ఉత్తమమైన వాటిని ఎంపికకు ఎంట్రీలు పంపించాల్సిదిగా సమాచార, పౌరసంబంధాల శాఖ కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఎంట్రీల నుంచి ఎంపికైన ఉత్తమ కథాంశాలకు మహిళాదినోత్సవంనాడు ప్రథమ,ద్వితీయ, తృతీయ పురస్కారాలను అందజేస్తామన్నారు. 2016 ఏప్రిల్ 2017 జనవరి మధ్య ప్రసారం/ ప్రచురణ అయిన కథనాలకు సంబంధించిన క్లిప్పింగులు, సీడీలను ఈనెల 28 సాయంత్రం 5 గంటలలోపు కమిషనర్ సమాచార పౌరసంబంధాల శాఖ, స్టేట్ గెస్ట్ హౌస్ కాంపౌండ్, గోపాల్ రెడ్డి రోడ్డు విజయవాడ -520002 అడ్రస్‌కు పంపాల్సిందిగా వెంకటేశ్వర్ కోరారు.

# సచివాలయ ఉద్యోగులకు ఇళ్లు

- ఐదు కేటగిరీలుగా బహుళ అంతస్తుల నివాసాలు
- సులభ వాయిదాల్లో రుణం చెల్లించే అవకాశం
- సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం



**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :** రాజధానిలో పనిచేసే ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు బహుళ అంతస్తుల నివాసాల (అపార్ట్‌మెంట్ల) నిర్మాణానికి రాజధాని అమరావతిలో ఉచితంగా స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఐదారు ప్రాంతాల్లో 150 నుంచి 200 ఎకరాల్ని ఉద్యోగులకు గృహ సముదాయ నిర్మాణానికి కేటాయించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలో తన నివాసంలో రాజధానిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 9.061 మంది ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయమూర్తులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులకు ఫ్లాట్ల నిర్మాణానికి రూపొందించిన ప్రతిపాదనిల్ని అధికారులు ముఖ్యమంత్రి ముందుచారు. ఉద్యోగుల నివాస సముదాయానికి అందరికీ నచ్చేవిధాంగా అనుకూలమైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వీలైనంత తక్కువ వ్యయంతో, అత్యంత నాణ్యతతో నిర్మాణాలు జరగాలని స్పష్టంచేశారు. ఉద్యోగులు నెలవారీ వాయిదాల్లో రుణం తిరిగి చెల్లించే వెసులుబాటు ఉండాలని తెలిపారు. రాజధానికి ఇప్పటికే తరలివచ్చిన ప్రభుత్వోద్యోగుల్ని . భవిష్యత్తులో అదనంగా వచ్చే వారిని దృష్టిలో ఉంచుకుని నివాస సముదాయాల నిర్మాణానికి భూమి కేటాయించాలని తెలిపారు. మొత్తం ఐదు కేటగిరిల్లో జీ+8 విధానంలో అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. మోదటి కేటగిరీలో న్యాయమూర్తులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, అఖిలభారత సర్వీసుల ఉద్యోగులకు , రెండు , మూడు కేటగిరీల్లో గెజిటెడ& అధికారులు, నాలుగో కేటరిరీలో నాన్‌గెజిటెడ్ అధికారులు, ఐదో కేటగిరీలో నాలుగో తరగతి ఉద్యోగుల్ని, పోలీసు సిబ్బంది. డ్రైవర్లను చేర్చినట్టు వివరించారు. 2,900 చ.అడుగుల నుంచి 900 చ. అడుగుల విస్తీర్ణంలో వివిధ కేటగిరీల్లో ఫ్లాట్లు నిర్మించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

అమరావతిలో ఏడు రోడ్ల నిర్మాణ ప్రక్రియ పురోగతి, ట్విన్ టవర్ల డిజైన్ల గురించి అధికారులు వివరించారు. ఎప్పటికప్పుడు లక్ష్యాలు నిర్దేశించుకుని అమరావతిలో అభివృద్ధి కార్యక్రమాల్ని అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వేగం, నాణ్యత, సృజనాత్మకత ప్రమాణాలుగా ఉండాలన్నారు. ఎక్కడా రాజీపడకుండా రాజధాని నిర్మాణం జరగాలని స్పష్టంచేశారు. దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థల నుంచి యువ ప్రతిభావంతుల్ని నియమించుకోవడం ద్వారా కొత్త ఆలోచనలకు అవకాశమివ్వాలని తెలిపారు.

సమావేశం అనంతరం మంత్రి నారాయణ విలేఖరులతో మాట్లాడుతూ... ఉద్యోగులకు గృహ సముదాయ నిర్మాణానికి రాజధాని పరిధిలో ఒక్కో కేటగిరీ వారికి చోటు స్లం కేటాయిస్తామని తెలిపారు. ఉద్యోగులు సొసైటీలుగా ఏర్పడి ముందుకు వస్తే, స్తలం కేటాయిస్తామన్నారు. ఉద్యోగులకు వ్యక్తిగతంగా ఇంటి స్థలాలు కేటాయించేందుకు అవసరమైనంత స్థలం రాజధానిలో లేదని, అందుకే అపార్ట్‌మెంట్లు నిర్మించాలని నిర్ణయించామని వెల్లడించారు. ఫ్లాట్లు కావాలని ఎంతమంది ఉద్యోగులు కోరుకుంటున్నారో తెలుసుకునేందుకు డిమాండ్ సర్వే నిర్వహిస్తామని, సీఆర్‌డీఏ వెబ్ సైట్ ద్వారా సర్వే ఈ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. అమరావతిలో నదీ తీరంలో జంట టవర్ల నిర్మాణం చేపట్టాలన్న ప్రతిపాదనపై సమావేశంలో చర్చించినట్టు తెలిపారు. డిజైన్ల రూపకల్పనకు నిపుణులతో చర్చిస్తున్నామన్నారు. జంట టవర్ల కింద అంతస్తుల్లో వాణిజ్య సముదాయాలు, మధ్యలో కార్యాలయాలు, పైభాగంలో నివాస వసతి ఉంటాయని వివరించారు. ప్రభుత్వ భవనాల సముదాయ వివరించారు. ప్రభుత్వ భవనాల సముదాయ ఆకృతులపై ప్రధాన భవన నిర్మాణ శిల్పి నార్మన్ ఫోస్టర్ సంస్థతో చర్చించేందుకు ఈ నెల 22న లండన్ వెళుతున్నట్టు ఆయన పేర్కొనిన్నారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేవంలో మంత్రి నారాయణతో పాటు, సీఆర్‌డీఏ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్, కమిషనర్ చెరుకూరి శ్రీధర్ , ఏడీసీ చైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

# మే నాటికి పోలీసు హెడ్‌క్వార్టర్స్

**రూ.39.77 కోట్లతో మూడు భవనాలు**

**రాజధాని ప్రతినిధి, (మంగళగిరి) :** రాష్ట్ర పోలీసు హెడ్ క్వార్టర్స్ రూపుదిద్దు కుంటున్న మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్‌లో పలు నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. సుమారు 39.77 కోట్ల వ్యయంతో మూడు ముఖ్యమైన భవంతులను నిర్మిస్తున్నారు. జనవరి నాటికి హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయాన్ని పూర్తి చేయగలమని డీజీపీ నండూరి సాంబశివరావు ప్రకటించినప్పటికి... విదాన ప్రక్రియలో కొంత జాప్యం అనివార్యమైంది. నిర్మాణ పనులకు అవసరమైన నిధులకు సంబంధించి ప్రభుత్వం మూడురోజులు కిందటే పాలనాపరమైన అనుమతులను మంజూరు చేసింది దీంతో ఆశించిన స్థాయిలో హెడ్‌క్వార్టర్స్ రూపుదాల్చేందుకు మరో మూడుమాసాల సమయం పట్టే అవకాశముందంటున్నారు. ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్‌లో డీజీపీ కార్యాలయ భవనాన్ని జీ+4 భవన సముదాయంగా నిర్మిస్తున్నారు. ఇందుకోసం రూ.13.77 కోట్లను ఖర్చు చేస్తున్నారు. ఇక టెక్ టెవర్‌ను జీ+3 భవన సముదాయంగా చేపట్టి ఇంచుమించు ఆ పనులను పూర్తి చేశారు. కూడా ! అయితే ప్రభుత్వం దీనిపైనే రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ ల్యాబ్‌ను నిర్మించాలని ప్రతిపాదించింది. దీంతో టెక్ టవర్‌పై మరో మూడు అంతస్తులను నిర్మించనున్నారు. అంటే టెక్‌టవర్, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు కలిసి ఒకే భవన సముదాయంలో వుంటాయన్నమాట. మొత్తంగా జీ+6 భవన సముదాయంగా రూపుదాల్చనున్న ఈ నిర్మాణానికి ప్రభుత్వం రూ.16 కోట్లను ఖర్చు చేయనుంది. ఇక రాష్ట్ర పోలీసు ఆయుధగార భవనం ఇంచుమించు పూర్తయింది. దీనికి కొద్ది పాటి తుదిమెరుగులు మాత్రమే మిగిలి వున్నాయి. ఆయుధగారాన్ని రూ.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. డీజీపీ సాంబశివరావు వారంలో రెండుమూడు పర్యాయాలు బెటాలియన్‌ను సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో అన్నీ ముఖ్యమైన పోలీసు కార్యాలయాలన్నీ ఇక్కడే ఏర్పాటవుతున్న నేపథ్యంలో సీనియర్ ఐపీఎస్ అధికారుల నివాసాలను క్యాంపు ఆవరణలోనే నిర్మించాలని డీజీపీ భావిస్తున్నారు. జీ+5 భవన సముదాయంగా క్వార్టర్స్‌ను నిర్మించే విధంగా ప్రతిపాదనలను తయారుచేయాలని డీజీపీ ఇ ప్పటికే పోలీసు హౌసింగ్ కార్పోరేషన్‌ను ఆదేవించారు. ఈ క్వార్టర్స్‌ను కూడ నిర్మించాలంటే మరో రూ.20కోట్ల మేర నిధులు అవసరమవుతాయి. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాల్సివుంది.

## భారత్‌లో ‘ జూమ్ ఎయిర్ సేవలు ప్రారంభం

**న్యూఢిల్లీ :** భారత్‌లో మరో దేశీయ ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. జూమ్ ఎయిర్ అనే సంస్థ నుంచి ప్రాంతీయ సర్వీసులు ప్రారంభించింది. న్యూఢిల్లీ నుంచి ప్రాంతీయ సర్వీసులు ప్రారంభించింది. న్యూఢిల్లీ నుంచి దుర్గాపూర్ మీదగా కోల్‌కతాకు తొలి విమానాన్ని నడిపింది. దీంతో జూమ్ ఎయిర్ 12వ దేశీయ విమానయాన సంస్థగా ఆవిరవించినయ్యింది. షెడ్యూల్ ప్రకారం విమానాలు నడిపేందుకు డీజీసీఏ నుంచి ఫిబ్రవరి 3న ఈ సంస్థ అనుమతి పొందింది. జిక్సజ్ ఎయిర్ సర్వీస్ ప్రొమోట్ చేస్తున్న జూమ్ ఎయిర్‌లైన్స్‌కు ప్రస్తుతం మూడు విమానాలున్నాయి. న్యూఢిల్లీ నుంచి అమృత్‌సర్, సూరత్, భావనగర్‌కు సర్వీసులు నడపనుంది. త్వరలో విజయవాడ, తిరుపతి, రాంచీ, ఛండీగడ్‌కు విమాన సర్వీసులు విస్తరించనున్నట్టు జూమ్ ఎయిర్ ఎండీ, సీఈవో కౌస్తవ్ మోహన్ ధర్ తెలిపారు.

# ఆసక్తిగా విలువిద్య పోటీలు





**మచిలీపట్నం, రాజధాని ప్రతినిధి, వి. నాగేశ్వరరావు :** హిందూ కళాశాలలో జరుగుతున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషులు, మహిళలు “విలువిద్య పోటీలు -2017’ ఈ నెల 14 నుంచి 19 వరకు నిర్వహించారు. జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమా మహేశ్వరావు, బీసీ సంక్షేమ మంత్రి కొల్లు రవీంద్రలు హిందూ కళాశాలను సందర్శించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మంత్రి దేవినేని ఉమ మాట్లాడుతూ చారిత్రక మచిలీపట్నంలో జాతీయ స్థాయి విలువిద్య పోటీలు జరగటం సంతోషమని, ఈ పోటీలలో 19 రాష్ట్రాల నుండి 98 విశ్వవిద్యాలయాల నుండి 1020 మంది విలువిద్య క్రీడాకారులు ఈ క్రీడలో పాల్గొనటం శుభ పరిణామమని, ఇక్కడ గెలుపొందిన వారు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటారన్నారు. ప్రముఖ ఆర్చిరీ క్రీడాకారులు లెనిన్ రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని, లెనిన్ తండ్రి సత్యం వీరి పేరిట ఆర్చిరీ అకాడమీని ప్రారంభించి 1000 మంది క్రీడాకారులను తయారు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈవెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు వసతి, సాంకేతిక ఏర్పాట్లలో క్రీడాకారులు సంతృప్తి వెలిబుచ్చారన్నారు. క్రీడల పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈవెంట్ పోస్టరును విడుదల చేశారన్నారు. ఒలంపిక్స్, ఏషియార్డ్ వంటి అంతర్జాతీయ ఈవెంట్స్‌లో మన రాష్ట్రం నుండి ఎక్కువ మందిని పంపే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాలలో క్రీడా కాంప్లెక్స్‌లు నిర్మాణం జరిపి, ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమ అన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విలువిద్య ఈవెంట్స్ ఇక్కడ నిర్వహించడం శుభపరిణామమని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాబాప్రసాద్, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి రామకృష్ణారావు, రిజిస్ట్రార్ సూర్యచంద్రరావు, టిడిపి అద్యక్షులు బచ్చుల అర్జునుడు, ఆంధ్రప్రదేశ్ ఆర్చిరీ అకాడమి సెక్రటరీ సత్యన్నారాయణ లు పాల్గొన్నారు.

**నిరంతర పర్యవేక్షణలో ఉపకులపతి రామకృష్ణారావు**

అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల ఆర్చిరీ చాంపియన్ షిప్ -2017 పోటీలకు కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్ల పట్ల క్రీడాకారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యూనివర్శిటీ ఉపకులపతి రామకృష్ణారావు నిరంతర పర్యవేక్షణలో క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు. క్రీడాస్థలం ఇరువైపుల భవనాలు ఉండటం, వెనుక వైపు పెద్దపెద్ద తెరలు ఏర్పాటు చేయడం వలన క్రీడాకారుల ఏకాగ్రత దెబ్బతినకుండా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులకు ఆరోగ్యపరమైన సమ స్యలు తలెత్తితే తక్షణం స్పందించేందుకు ఓ వైద్య బృందాన్ని క్రీడా ప్రాంగణంలో అందుబాటులో ఉంచారు. క్రీడాప్రాంగణంలో పారిశుద్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక సిబ్బందితో చర్యలు చేపట్టామన్నారు. క్రీడాకారులు బసచేసేందుకు యువతీ యువకులకు ప్రత్యేకంగా వేర్వేరుగా 7 చోట్ల వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. క్రీడా ప్రాంగణంలో సీఐ, పలువురు ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళా హోంగార్డులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో క్రీడాకారులు వారితో వచ్చిన సిబ్బంది, స్థానికులు ఆహ్లాదం పొందుతున్నారు. మచిలీపట్నం విశిష్టత తెలియజేసేలా కలంకారి, రోల్డుగోల్డు ప్రత్యేక స్టాళ్లను క్రీడాప్రాంగణంలో అతి సమీపంలో ఏర్పాటు చేయడంతో వాటిని కొనుగోలు చేసేందుకు క్రీడాకారులు ఆసక్తి కనపరుస్తున్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న యూనివర్శిటీ ఉపకులపతి రామకృష్ణారావును క్రీడాకారులు,మంత్రులు అభినందించారు.

## 33,34 వార్డులలో నిర్వహించిన టీడీపీ సంస్థాగత ఎన్నికలు




**మచిలీపట్నం, రాజధాని ప్రతినిధి, వి. నాగేశ్వరరావు :** శుక్రవారం ఉదయం మచిలీపట్నం పురపాలక సంఘ పరిధిలోని 33,34 వార్డులలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల యందు నిర్వహించబోవు సంస్థాగత ఎన్నికల గురించి కార్యకర్తలకు, అదేవిధంగా స్థానికంగా పార్టీని బలోపేతం చేయడం గురించి మున్సిపల్ చైర్మన్ బాబాప్రసాద్ వివరించారు. 34వ వార్డు నందు వార్డు కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. 34వ వార్డుకు ప్రెసిడెంట్ వీరంకి వెంకట కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ పామర్తి వెంకటేశ్వరావు, సెక్రటరీ గునుపూడి సోమయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాబాప్రసాద్, పట్టణ టిడిపి ప్రెసిడెంట్ ఇలియాస్‌పాషా, పట్టణ టిడిపి సెక్రటరీ చౌదరి, 38వ వార్డు కౌన్సిలర్ పల్లపాటి వెంకట సుబ్రమణ్యం, 33వ వార్డు కౌన్సిలర్ హేమకుసుమ, 34వ వార్డు కౌన్సిలర్ కాసాని రంగమ్మ, 34వ వార్డు ఇన్‌చార్జ్ కాసాని భాగ్యారావు, ఎన్నికల పరిశీలకులు వెంకన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# భూ సమీకరణలో రైతులకు ప్రభుత్వం మెరుగైన ప్యాకేజి

**మచిలీపట్నం, రాజధాని ప్రతినిధి, వి. నాగేశ్వరరావు :**

బందరు పోర్టు భూసమీకరణలో ప్రభుత్వం మెరుగైన ప్యాకేజి ఇస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం బందరు మండలం తపిసిపూడి, మంగినపూడి గ్రామాలను సందర్శించి రైతులతో సమావేశమై బందరు పోర్టు కోసం చేపట్టిన భూసమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం అందజేసే ప్యాకేజి లతో అవగాహన కల్పించారు. మంత్రి మాట్లాడుతూ బందరు ప్రాంత వాసుల చిరకాల స్వప్నం బందరు పోర్టుతో పాటు పారిశ్రామిక కారిడార్, పోర్టు సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి మడ ఏర్పాటు చేసి మనకు ఇచ్చిన అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మెట్ట, మాగాణి ప్యాకేజిపై స్పష్టత ఇచ్చిందని, ఈ ప్యాకేజి పట్ల చాలామంది హర్షం వ్యక్తం చేశారన్నారు. రైతులు కొన్ని భూములకు ఎలాంటి ఆదాయం లేదని కొన్ని భూములకు చాలా తక్కువ ఆదాయం పొందుతున్నారని, దీనికి ఎన్నో రెట్ల ప్రయోజనం ఈ ప్యాకేజి వల్ల కలుగుతుందన్నారు. భూసమీకరణకు భూములు ఇచ్చిన రైతులకు మెట్టకు ఎకరాకు 30వేలు, మాగాణికి 50వేలు కౌలుతో పాటు 1200గజాల ఇళ్ల ప్లాట్లు మెగాటౌన్ షిప్ అభివృద్ధి చేసి ఇస్తారని మంత్రి తెలిపారు. రైతులు ఈ విషయం అర్థం చేసుకుని బందరు పోర్టుకు సహకరించాలని అన్నారు. విశాఖ-చెన్నై కారిడాలో ఇండస్ట్రీయల్ నోడ్ క్రింద మచిలీపట్నంను గుర్తించిందని, ఈ ప్రాంత అభివృద్ధికి 3వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నదని, సాగర్ మాల క్రింద రహదారులు, హైవేలు అభివృద్ధి, కొత్త రైల్వేలైన్ల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులుతో పాటు కేంద్రం మరో 2వేల కోట్ల పెట్టుబడి పెట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇవన్ని వచ్చినట్లయితే మచిలీపట్నం రాబోయే కాలంలో అద్భుతమైన మహానగరంగా మారబోతుందన్నారు. తపిసిపూడి గ్రామంలో సుమారు 20మంది రైతులు స్వచ్ఛందంగా ఎకరం చొప్పున తమ భూములకు, మంగినపూడిలో 25 ఎకరాలు రైతులు స్వచ్ఛందం గా ఇవ్వడానికి అంగీకార పత్రాలు మంత్రికి అందజేశారు. స్వచ్ఛందంగా భూములు అంగీకార పత్రాలు ఇచ్చిన రైతులను బందరు ఎంపీపీ కాగిత వెంకటేశ్వరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యన్నారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో మడ విసి వేణుగోపాలరెడ్డి, డిప్యూటి కలెక్టర్ సమజ, పార్టీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కుంచె నాని, కాజబేగ్, ఎంపిటిసి రాజు, తహసీల్దార్ నారదమునిలు పాల్గొన్నారు.



మంత్రి కొల్లు రవీంద్రకు అంగీకార పత్రాలు అందజేస్తున్న రైతులు

# రెండు రోజుల్లో రుణం రెడీ

## కరెంటు బిల్లు చాలు...

**రాజధాని స్పెషల్ కరస్పాండెంట్ :** అత్యవసరంగా లక్ష రూపాయాలు కావాలంటే అప్పిచ్చే వాళ్లు ఎవరూ ఉందరు. పోనీ బ్యాంకుకు వెళదామంటే దాని చుట్టూ తిరగి...తిరిగి...చెప్పులు అరిగిపోవడమే తప్ప ప్రయోజనం శూన్యం. అయితే ప్రస్తుతం ఇటువంటి పరిస్థితులకు కాలం చెల్లనున్నది. రుణం కావాల్సిన వారికి వారి వద్దకే ఆర్థిక సంస్థ వచ్చి, నిమిషాల్లో అంచనాలు వేసి, ఒకటి, రెండు రోజుల్లో రుణాలిచ్చే శుభఘడియలు దగ్గరపడనున్నాయి. ఇందు కోసం ఓ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయనున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న విధానపరమైన చర్యలు,బ్యాంకులు, ఆర్థిక సంస్థల వద్ద నిధుల లభ్యత , రుణ అర్హతను నిమిషాల్లో అంచనా వేసే వినూత్న సొల్యూషన్లను ఆర్థిక-సాంకేతిక పరిజ్ఞాన (ఫిన్‌టెక్) కంపెనీలు అభివృద్ధి చేయడం, వాటిని రుణగ్రహీత బ్యాంకు ఖాతాకు, సిబిల్, ఆధార్ వంటి వ్యవస్థలకు అనుసంధానం చేయడం వంటి పరిణామాలు హామీ లేని రుణాలను పెంచనున్నాయి. దీనికి కావాల్సిందల్లా కరెంటు బిల్లు, లేదా మంచినీటి బిల్లు. దీంతో ఎంచక్కా హామీలేని రుణం ఇచ్చే అవకాశం ఉంది. 'మా సొంత బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) ద్వారా రూ.50 వేల నుంచి 3 లక్షల దాకా రుణం ఇస్తున్నాం' అని ఇన్‌స్టాఈఎంఐ అధికారి ఒకరు తెలిపారు.



### బ్యాంకుల్లో పెరిగిన 'జమ'

పెద్ద నోట్ల రద్దు అనంతరం బ్యాంకులకు పెద్ద మొత్తంలో జమ పెరిగింది. వీటిలో దాదాపు రూ. 3-4 లక్షల కోట్లు కాలపరిమితి డిపాజిట్లుగా ఉన్నాయి. దీంతో బ్యాంకుల వద్ద నగదు పెరగడంతో హామీలేని రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు, బ్యాంకింగేతర సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి.

### సమాచారంతోనే సర్వం ...

డేటా అనుసంధానత వల్ల ఒకసారి రుణం చెల్లించపోతే, మళ్లీ రుణం మంజూరవదన్న విషయాన్ని రుణగ్రహీతలు తెలుసుకుంటున్నారు. తీసుకున్న నిధులు ఎక్కడకు వెళ్లాయి? ఎవరి చేతికి చేరాయి ? అన్న విషయాలు తెలుసుకునే వ్యవస్థలు అందుబాటులోకి వచ్చాయి. 3-4 ఏళ్లలో రుణం వసూళ్ల చట్టాలను పటిష్ఠం చేశారు. అందువల్ల హామీ లేకపోయినా ఇచ్చిన రుణాలు ఎక్కడకూ పోవన్న భావన బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో పెరుగుతోంది. వడ్డీ రేట్లు తగ్గుతున్న నేపథ్యంలో గృహ రుణాల వంటి హామీ రుణాలపై లభించే వడ్డీరేటు కన్నా, హామీలేని రుణాలపై కొంత మేరకు ప్రీమియం లభిస్తుంది. కాలపరిమితి కూడా తక్కువగానే ఉంటుంది కాబట్టి ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు హామీలేని రుణాల వైపు మొగ్గు చూపుతున్నాయి.

### చిన్న సంస్థలకు మేలు

దేశీయ స్థూల ఉత్పత్తిలో 8 శాతం, ఎగుమతుల్లో 40 శాతం, తయారీ రంగంలో దాదాపు 38 శాతం వాటా కిలిగి, అధిక ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి (ఎంఎస్‌ఎంఈ) సంస్థలు సమయానికి అప్పు దొరక్క ఇబ్బందులు పడుతున్నాయి. ఈ సంస్థలకు హామీలేని రుణాలు అందించి ఆదుకో వడానికే ముద్రా బ్యాంకును ప్రభుత్వం ప్రారంభించింది. వ్యవసాయేతర రంగంలోని చిన్న ముద్రా బ్యాంక్ రీఫైనాన్స్ చేస్తుంది. ఇటువంటి సానుకూల చర్యల కారణంగా కొత్త తరం ఫిన్‌టెక్ కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు హామీ లేని రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. రుణ మంజూరీపై అంతిమ నిర్ణయం బ్యాంకు లదే అయినప్పటికీ...దరఖాస్తులు పరిశీలించడం, రుణ అర్హతను అంచనా వేయడం వంటి భారం బ్యాంకులపై లేకపోవడంతో బ్యాంకులు కూడా హామీలేని రుణాలను తర్వగా ఇచ్చేందుకు మార్గం సుగమం అవుతోంది. స్టార్టప్ కంపెనీల డేటా విశ్లేషణ, సామాజిక మాధ్యమాల వంటి మార్గాల ద్వారా అధునాతనం సాంకేతిక పరిజ్ఞానంతో రుణగ్రహీత తరపున ఉన్న నష్టభయాలు, వారి తిరిగి చెల్లింపు తత్వాన్ని, గతంలో రుణాన్ని తిరిగి చెల్లించిన చరిత్రను వెంటనే విశ్లేషించ గలుగుతున్నాయి. వ్యయాలు తగ్గించడం, లక్ష్యిత వినియోగదారులను సులభంగా చేర్చడంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలకపాత్ర పోషిస్తోందని ఫిన్‌టెక్ కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు.

## సినిమా




# ఘాజీ

( చూసి తీరాల్సిన సినిమా) రివ్యూ

**నటీనటులు :** రానా దగ్గుబాటి, కెకె మీనన్, అతుల్ కులకర్ణి, తాప్సీ, రాహుల్ సింగ్, సత్యదేవ్, ఓంపురి, భరత్ రెడ్డి తదితరులు
మాటలు: కథ: గంగరాజు గుణ్ణం, సంకల్ప్ రెడ్డి, నిరంజన్ రెడ్డి
**కూర్పు:** ఏ. శ్రీకర్ ప్రసాద్,సంగీతం: కె
ఛాయాగ్రహణం: మధి,నిర్మాతలు: ప్రసాద్ వి. పొట్లూరి, అన్వేష్ రెడ్డి, ఎన్.ఎమ్. పాషా, జగన్‌మోహన్ వంచా, వెంకటరమణా రెడ్డి
**దర్శకత్వం:** సంకల్ప్ రెడ్డి

సముద్రం మీద తీసిన సినిమాల్లో మొదటిది టైటానిక్ అయితే, తర్వాత లైఫ్ ఆఫ్ పై వచ్చింది, ఆతర్వాత సినిమా ఘాజీనే... ముందు రెండు సినిమాలు విదేశీసినిమాలు కాగా, భారత దేశంలో మొట్టమొదటి సముద్ర సినిమా ఘాజీ...

భారత తూర్పు తీరంలో పాకిస్థాన్‌కి చెందిన సబ్‌మెరీన్ ఘాజీ అనుమానాస్పద రీతిలో ధ్వంసమైంది. అది ధ్వంసం కావడానికి అంతర్గత విస్ఫోటనం కారణమనేది పాకిస్థాన్ కథనం అయితే, భారతీయ నావికా దళమే దానిని ధ్వంసం చేసిందనేది మన వైపు కథనం. భారతీయ యుద్ధ నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ని ధ్వంసం చేయడానికి, విశాఖపట్నం పోర్టుని పేల్చివేయడానికి కుట్ర జరిగిందని ప్రచారంలో వుంది. ఘాజీ అనుమానాస్పదంగా ధ్వంసమై మునిగిపోయిన మిస్టరీ వెనుక 'అసలేం జరిగి ఉంటుంది?' అనే దానిపై 'ఘాజీ' చిత్రం రూపొందింది. వాస్తవ సంఘటనకి కల్పిత కథని జోడించి చేసిన ఈ ప్రయత్నంలో కట్టి పడేసే అంశాలని నిక్షిప్తం చేయడంలో దర్శకుడు సంకల్ప్ విజయవంతమయ్యాడు. పాటలు , కామెడీ క్యారెక్టర్లు హీరోహీరోయిన్ ప్రేమకథ లేని సినిమా ఇది.

'ఘాజీ' హాలీవుడ్, విదేశీ చిత్రాల తరహాలో కథకి మాత్రమే కట్టుబడింది. ఎలాంటి డీవియేషన్స్ లేకుండా పూర్తిగా ప్లాట్ మీదే దృష్టి పెట్టింది. పూర్తిగా అందరూ పురుషులే ఉన్న చిత్రం బాగోదనో ఏమో తాప్సీని పెట్టారు కాని, ప్రేక్షకులకు ఆ పాత్ర శుద్ధ వేస్టనిపిస్తుంది. రెండు గంటల నిడివి వున్న చిత్రంలో దాదాపు తొంభై శాతం కథ సముద్ర గర్భంలోనే, సబ్‌మెరీన్‌లోనే నడుస్తుంది. లొకేషన్లు మారకుండా, సబ్‌మెరీన్ నుంచి బయటకి రాకుండా, శత్రువు ఎదురు పడకుండా లోపలే వుండి చేసే ఈ యుద్ధంతో కదలకుండా కూర్చోబెట్టడమనేది సామాన్య విషయం కాదు.


అతి తక్కువ పాత్రల మధ్య జరిగే సంభాషణల్లో ప్రతి మాటా విలువైనదై వుండాలి. ప్రేక్షకులకి సబ్ మెరీన్‌లో కూర్చున్న అనుభూతిని ఇస్తూనే, సినిమా అంతా ఇరుకైన ప్రదేశంలో జరుగుతోందనే భావన రాకుండా సినిమాటో గ్రాఫర్ చూసుకోవాలి. సబ్‌మెరీన్ల గురించి వినడమే తప్ప చూసి వుండని జనమే అత్యధికులున్నపుడు వారికి ఆ లోపలి వాతావరణం ఎలాగుంటుంది, అసలు సబ్‌మెరీన్‌లో జీవనం ఎలా గడుస్తుందనే దానిపై అవగాహనని ఆర్ట్ డైరెక్టర్ ఇవ్వాలి. పట్టుమని అయిదారు ముఖ్య పాత్రలు లేని కథతో, సింగిల్ లొకేషన్‌కే ఫిక్స్ అయిన దాంతో ఆడియన్స్‌ని అరెస్ట్ చేయడానికి కావాల్సిన ఇంటెన్సిటీని మ్యూజిక్ డైరెక్టర్ తీసుకురాగలగాలి. ఏ విధంగా చూసినా అందరికీ పెద్ద సవాల్ అయిన 'ఘాజీ' చిత్రాన్ని సాంకేతికంగా ఉన్నతంగా తీర్చిదిద్దిన విధానానికి హేట్సాఫ్ చెప్పాల్సిందే.. సబ్‌మెరీన్ ఆపరేషన్స్‌కి సంబంధించిన విషయాలని అధ్యయనం దర్శకుడు క్షుణ్ణంగా అధ్యయనం చేసారు. తన దగ్గరున్న ఇన్‌ఫర్మేషన్‌తో కథలో డ్రామా పండించడానికి అనువుగా సన్నివేశాలని మలచుకున్నాడు.

అసలు 'యాక్షన్' మొదలయ్యే వరకు పాత్రల మధ్య సంఘర్షణతో సినిమాని రసవత్తరంగా నడిపించిన విధానం ఆకట్టుకుంటుంది. కెకె మీనన్, రానా మధ్య ఏది మంచి, ఏది కాదు... ఏది రూల్, ఏది కాదు అంటూ జరిగే వాదం కట్టి పడేస్తుంది. ఇద్దరిలో ఎవరి సైడ్ తీసుకోవాలనే కన్‌ఫ్యూజన్ పేక్షకులకి కూడా కలిగించేటట్టుగా ఎవరి కోణంలో వారు క్యారెక్టర్లు రెండూ కరక్ట్ అనిపిస్తుంటాయి. దాంతో వాళ్ల మధ్య సంఘర్షణ చక్కగా కుదిరింది.

భారత సబ్‌మెరీన్ ఎస్ 21 నుంచి ఒకే ఒక్క టార్పిడో (శత్రువుల సబ్‌మెరీన్‌ని ధ్వంసం చేయడానికి వాడే మైన్‌లాంటి ఆయుధం) గమ్యం చేరుకోకపోగా, శత్రువుని అలర్ట్ చేస్తుంది. దాంతో వారి వ్యూహంలో భాగంగా ఇండియన్ సబ్‌మెరీన్ ప్రమాదానికి గురయి ఈజీ టార్గెట్ అయిపోతుంది. అలాంటి పరిస్థితిలోను రానా, తన బృందం ఏ విధంగా ఉన్న వనరులతోనే శత్రువు ఎత్తులని చిత్తు చేస్తారో, చివరిగా ఎలా వాళ్లని మట్టుబెడతారో అనేది ఉత్కంఠభరితంగా తెరకెక్కింది. సినిమా చూస్తున్నంతసేపు థియేటర్లో వున్నట్టు కాకుండా సబ్‌మెరీన్‌లోనే ఉన్న భావనని రేకెత్తించడంలో ఘాజీ బృందం పూర్తిగా విజయవంతమైంది. ప్రధాన పాత్రల్లో రానా, కెకె మీనన్ చక్కగా ఇమిడిపోయారు. సపోర్టింగ్ రోల్స్‌లో అతుల్ కులకర్ణి, భరత్ రెడ్డి, సత్యదేవ్ (నేవీ సైనికుడి గెటప్‌కి తగ్గ లుక్ మెయింటైన్ చేయాల్సింది) తమవంతు బాధ్యత నిర్వర్తించారు.

ఇలాంటి సాహసోపేత చిత్రాన్ని నిర్మించిన నిర్మాతలు అభినందనీయులు. వీళ్లు వేసిన తొలి అడుగు ఇకపై ఇలాంటి సాహసాలు చేయడానికి ఇతర నిర్మాతలలో ధైర్యం నింపుతుంది. లిమిటెడ్ అప్పీల్ ఉన్న సినిమా కావడంతో బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు చేసినా చేయకపోయినా, తెలుగు సినిమా చరిత్రలో ఘాజీకో పేజీ వుండిపోతుంది. మరుగున పడిపోయిన ఒక చరిత్ర పుటలోని సంఘటనకి తెర రూపం ఇచ్చిన ఘాజీ రెండు గంటల పాటు కట్టి పడేయడమే కాకుండా గుండెల నిండా దేశభక్తిని నింపే చిత్రం...

**-బోస్**




## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు




**అమలాపురం ప్రతినిధి కేజీఎన్ రావు :** రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం పురపాలక సంఘ పరిధిలోని ఏడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాత మంచినీటి చెరువు అభివృద్ధి అనంతరం నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రధాన మంచినీటి చెరువును ఏర్పాటుచేసిన తరువాత ఇంతవరకు సిల్టు తీయకపోవడంతో మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ చెరువుచుట్టూ జంగిల్ క్లియరెన్సుచేసి పూడుకుపోయిన సిల్టును తొలగించి శుభ్రం చేయించనున్నారు. అలాగే త్వరలో చెరువు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్ చైర్‌పర్సన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మెట్ల రమణబాబు, మున్సిపల్ విప్ నల్లా స్వామి, అల్లాడ స్వామినాయుడు, చెల్లుబోయిన శ్రీనివాస్, జంగా అబ్బాయివెంకన్న, బండారు సత్యనారాయణ, గంపల నాగలక్ష్మి, గోకొరకొండ హరిబాబు, యక్కల వీరభద్రకుమార్, మున్సిపల్ కమిషన్ సిహెచ్.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## డీఎస్పీ కార్యాలయ రికార్డులు పరిశీలించిన ఏలూరు రేంజ్ డీఐజీ

**అమలాపురం ప్రతినిధి కేజీఎన్ రావు :** ఏలూరు డిఐజి టివిఎస్.రామకృష్ణ అమలాపురం డిఎస్పి కార్యాలయ రికార్డులను 15వ తేది బుధవారం పరిశీలించారు. రికార్డులు పరిశీలించిన అనంతరం పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అమలాపురం డిఎస్పి ఎల్.అంకయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పోలీసు అధికారులతో డిఐజి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## నగదు రహిత లావాదేవీలు జరిపాలి : చైర్‌పర్సన్




**ముమ్మిడివరం ప్రతినిధి కేజీఎన్ రావు:** అవినీతి నిర్మూలనకు, నల్లధనం కట్టడికి ప్రభుత్వం చేపట్టన నగదు రహిత లావాదేవీలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముమ్మిడివరం చైర్‌పర్సన్ చెల్లి శాంతికుమారి అన్నారు. ముమ్మిడివరం శ్రీకృష్ణదేవరాయ మహిళా కళాశాల ఆధ్వర్యంలో నగర పరిధిలోని పల్లిపాలెం, రాజుపాలెం గ్రామాల్లో నిర్వహించిన నగదు రహిత లావాదేవీల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మట్లాడుతూ ప్రతి ఇక్కరూ ఏ వినియోగ వస్తువు కొనాలన్నార నగదు రహిత లావాదేవీలు జరపాలని అన్నారు. ముమ్మిడివరం ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ముమ్మిడివరం, అయినాపురం, కొత్తలంక, కొమానాపల్లి గ్రామాల్లో నగదు రహిత లావాదేవిలపై విద్యార్థినులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జి.బ్రహ్మానందం, ప్రిన్సిపల్ వై.రమణమూర్తి, పి.వేణుగోపాల్, కెబివి.మోహనరావు, ఎస్.సత్తిబాబు, కెఎస్‌వి.సత్య నారాయణరావు, ఎన్.రాజేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్‌లకు జైలు

### లంచం తీసుకున్న కేసులో శిక్ష

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** లంచం తీసుకున్న కేసులో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌కు మూడేళ్లు, అతనికి సహరించిన ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు రెండేళ్ల జైలు సహా జరిమానా విధిస్తూ విజయవాడ ఏసీబీ న్యాయస్థానం న్యాయమూర్తి ఎ.గిరిధర్ తీర్పు చేప్పారు. బాధితుడు నారాణస్వామి తూర్పుగోదావరి జిల్లా గంగవరంలో ఫ్రెండ్స్ మధ్యం దుకాణాన్ని నిర్వహించేవారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. చిరంజీవిరావు మద్యం తనిఖీ చేసి ప్రతి నెలా రూ. 5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. డబ్బు ఇచ్చేందుకు నిరాకరించడంతో తరచూ ఇబ్బందులకు గరిచేసేవాడు. దీంతో భాధితుడు రాజమండ్రి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు నారాయణస్వామి డబ్బు ఇస్తానంటూ 2002 ఫిబ్రవరి 07న ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్ చేశారు. రూ.5 వేలను ఎక్సైజ్ కానిస్టేబుల్ కె.రాజాబాబుకు ఇవ్వాలని కోరడంతో బాధితుడు ఆ సొమ్మును కానిస్టేబుల్‌కు అందించారు. ఏసీబీ అధికారులు దాడి చేసి సొమ్ము తీసుకున్న కానిస్టేబుల్ రాజాబాబు సహా.. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. చిరంజీరావులను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసు 12 మంది సాక్ష్యాన్ని ఆ న్యాయస్థాన ప్రత్యేక ఏపీపీ నమోదు చేయించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై నేరారోపణ రుజువు కావడంతో తీర్పు వెలువరించారు.

### చిన్న పిల్లల గుండె శస్త్రచికిత్సలకు

## ఎంపీ రాయపాటి రూ.20 లక్షల కేటాయింపు



**రాజధాని ప్రతినిధి- గుంటూరు :** సర్వజనాసుపత్రిలో చిన్న పిల్లల గుండె శస్త్రచికిత్సల నిర్వహణకు ఎంపీ రాయపాటి సాంబశిరావు ఎంపీ లాడ్స్ నుంచి రూ.20 లక్షల అందజేశారు. సహృదయ హెల్త్ మెడికల్, ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్యక్షులు, గుండె శస్త్రచికిత్స నిపుణులు గోపాలకృష్ణ గోఖలే ఎంపీ రాయపాటిని రాత్రి కలిసి చిన్న పిల్ల గుండె శస్త్రచికిత్సకు అవసరమైన వైద్య పరికారాల కొనుగోలుకు సాయం చేయాల్సిందిగా వినతిపత్రం ఇచ్చారు. దీనిపై స్పందించిన రాయపాటి వెంటనే నిధులు విడుదల చేస్తూ అవసరమైన పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఇప్పటికే 300 గుండె శస్త్రచికిత్సలు, ఇద్దరికి గుండె మార్పిడి శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించిన గోఖలేను అభినందించారు.. పేద ప్రజలకు ఉచితంగా సేవలందిస్తున్న గోఖలేకు అవసరమైన సాయం అందించేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాయపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశుల వంశీయుల ఆధ్వర్యంలో వీరభద్రుని బోనాలు





**ముమ్మిడివరం ప్రతినిధి:** ముమ్మిడివరం గణేశుల బ్రహ్మానందం సోదరుల ఆధ్వర్యంలో వీరభద్రుని బోనాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కులదైవంగా భావించే వీరభద్రుని ప్రతిరూపాన్ని తలపై పెట్టుకుని భాజాభజంత్రీలు, సన్నాయి మేళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. శ్రీ భగవాన్ బాలయోగీశ్వరుల ఆశ్రమ రోడ్డులో శ్రీ షిర్డిసాయి ఆలయం వద్దనున్న పంట కాలువలో స్నానాది కార్యక్రమాలు చేసిన తరువాత దత్తాత్రేయుని మందిరం వద్దనున్న జమ్మిచెట్టు వద్ద బోనాలు నిర్వహించారు. అనంతరం మెయిన్‌రోడ్డులో ఉన్న వీరభద్రా కాంపెక్లు వద్ద భక్తులకు పెద్దఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరక్టర్ గోదశి నాగేశ్వరరావు, డిసిసిబి డైరక్టర్ సానబోయిన మల్లికార్జునరావు, రాయపురెడ్డి జానకిరామయ్య, విళ్ల వీరాస్వామినాయుడు, కోమలి ప్రసాద్, వీరా పెదచింటూ, చిన చింటూ, ఉంగరాల పల్లంరాజు-సత్యవతి, గణేశుల బ్రహ్మానందం-ఉదయ, గణేశుల మల్లేశ్-కల్యాణి, గణేశుల నగేష్-అరుణ, గణేశుల శ్రీను-చందు, నామన భాస్కరరావు-లక్ష్మి, జిన్నూరి సూర్య ప్రకాశరావు-సరస్వతి, అడబాల కమల కుమారి- వెంకటరమణ, గణేశుల సతీష్, చిరంజీవులు ధనుష్, శ్రీరామ్, సత్యభవాని, పూర్ణిమ(పూరీ), వెంకటసహస్ర(బేల్‌పూరీ) తదితరులు పాల్గొన్నారు. గణేశుల గంగాభవానీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## బాలయోగి తపో ఆశ్రమాన్ని సందర్శించిన విదేశీయులు



**ముమ్మిడివరం ప్రతినిధి కేజీఎన్ రావు :** కోనసీమలో ప్రసిద్ధి చెందిన ముమ్మిడివరం భగవాన్ బాలయోగీశ్వరుల తపో ఆశ్రమాన్ని విదేశీ యాత్రికుల బృందం సందర్శించింది. ఫ్రాన్స్ దేశానికి చెందిన ప్యాట్రిక్, స్విట్జర్లాండ్‌కు చెందిన మెరికోల ఆధ్వర్యంలో స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, బెల్జియం దేశాలకు చెందిన 30 మంది విదేశీ యాత్రికుల బృందం తపో ఆశ్రమాన్ని సందర్శించారు. భారతదేశంలో ఆధ్మాత్మికంగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను ఈ బృందం సందర్శిస్తూ ముమ్మిడివరం చేరుకుంది. శ్రీభగవాన్ పెదబాలయోగీశ్వరులు, చినబాలయోగీశ్వరుల సమాధులను దర్శించుకుని అక్కడ ధ్యాన్యం చేసుకున్నారు. బాలయోగీశ్వరుల విశిష్టతను ప్యాట్రిక్ సందర్శకులకు వివరించారు. ఆధ్యాత్మికంగా, మానసికంగా ఈ తపో ఆశ్రమంలో ప్రశాంతత ఉంటుందని ఆయన వివరించారు. విదేశీ యాత్రికులకు తపో ఆశ్రమ కమిటీ, బాలయోగీశ్వరుల కుటుంబ సభ్యులు ఆతిధ్యం ఇచ్చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బి.వెంకటరమణ, ఎం.మార్కండేయులు, కె.రామకృష్ణ, బి.శివనాగరాజు, చినసుబ్బారావు, సత్యానారాయణ తదితరులు ఇక్కడ ఆలయ విశిష్టతను వివరించారు.

## వైభవంగా వీరభద్రునికి బోనాలు

**ముమ్మిడివరం ప్రతినిధి కేజీఎన్ రావు :** కొత్తలంక వీరభద్రస్వామి ఆలయంలో స్వామివారి తీర్థ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. వీరముష్ఠుల వీరనాట్యం, స్వామివారి భక్తులకు అగ్నిగుండ ప్రవేశం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. సిహెచ్.గున్నేపల్లిలో వీరభద్రస్వామి సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మాఘ పౌర్ణమి కావడంతో వీరభద్రుని విబూది పళ్ళను పల్లకీపై ఊరేగింపుగా తీసుకువెళ్ళి పవిత్ర జలాల్లో స్నానాలు ఆచరింపచేశారు. బ్రహ్మగుండాల వద్ద మహాదశ చిట్టెమ్మ ఆధ్వర్యంలో వీరభద్రుని సంబరాలు ఘనంగా నిర్వహించి భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దింట్లమ్మవారి తీర్థ కల్యాణ మహోత్సవాలు




**కోనసీమ ప్రతినిధి కేజీఎన్ రావు :** కోనసీమ పరిధి రాజోలు నియోజకవర్గం మల్కిపురం మడలం మోరిపోడు గ్రామంలో కొలువుతీరి యున్న శ్రీశ్రీశ్రీ పెద్దింట్లమ్మవారి తీర్థ కల్యాణ మహోత్సవాలు ఈ నెల 27 నుండి మార్చి 27వ తేది వరకు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అభివృద్ధి కమిటీ మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. చిన కొల్లేరుగా ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ పెద్దింట్లమ్మవారి మహోత్సవాలు పురస్కరించుకుని ఈ నెల 27 నుండి మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. మార్చి 7వ తేది మంగళవారం నాడు మధ్యహ్నం శ్రీశ్రీశ్రీ పెద్దింట్లమ్మవారి ప్రభ ఊరేగింపు, రాత్రి కల్యాణం అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ఈఉత్సవాలు పురస్కరించుకుని అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, నైవేద్యాలు అమ్మవారికి భక్తులు సమర్పించనున్నారు. ఈ నెల రోజుల పాటు ఆలయం వద్ద తీర్థం జరుగును. ఈ మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరవాలని, అమ్మవారిని దర్శించుకుని అమ్మవారకి కృపకు పాత్రులు కావాల్సింది ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది.

## సీఆర్‌డీఏ కమిషనర్‌తో జపాన్ బృందం భేటీ

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** జపాన్‌కు చెందిన బృందం రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) కమిషనర్ చెరుకూరి శ్రీధర్‌తో భేటీ అయింది. విజయవాడలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాజధాని అమరావతి నగరాభివృద్ధిలో పాలుపంచుకునేందుకు ఈ బృందం ఆసక్తి కనబరచింది. ముఖ్యంగా అమరావతిలో డిజిటల్, స్మార్ట్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ఇండస్ట్రీస్ రీసెర్చ్ సెంటర్, క్రీడానగరం, స్టేడియంల అభివృద్ధిపై బృందం చర్చించింది. వివిధ ప్రాజెక్టుల ప్లానింగ్, అభివృద్ధికి తమ వంతు సహకారం అందచేస్తామని హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా ఆరు కంపెనీలు తమ ప్రతిసాదనలను సీఆర్‌డీఏకు అందచేశాయి. ఇవి ఆమోదయోగ్యంగా ఉంటే పెట్టుబడులు రప్పించేందుకు సుముఖత వ్యక్తం చేశాయి. ఈ బృందం మినిస్ట్రీ ఆఫ్ ఎకానమీ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (మేటీ), మినిస్ట్రీ ఆఫ్ ల్యాండ్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ట్రాన్స్‌పోర్టేషన్ టూరిజం (ఎంఎల్ఐటీ), జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ (జైకా) ప్రతినిధులు, ఉన్నారు.

## ల్లాయిడ్ ఉత్పత్తుల ప్రచారకర్తగా మహేష్



**హైదరాబాద్ :** ప్రముఖ వినియోగ వస్తువుల తయారీ సంస్థ ల్లాయిడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ వారి ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబు నియమితులయ్యారు. అన్నిరకాల లాయిడ్ ఉత్పత్తులకు అడ్వటైర్జింగ్, మార్కెటింగ్ వ్యవహారాల్లో మహేష్‌బాబు ఒక ప్రచారకర్తగా వ్యవహరిస్తారని సంస్థ డైరెక్టర్ నిపుణ్ సింఘాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే శృతిహాసన్, డా.మోహన్‌లాల్‌లు ఈ సంస్థకు ప్రచారకర్తలుగా వ్యవహరిస్తున్నారు. రాయల్ ఛాలెంజర్ బెంగుళూ (ఐసిఎల్ టీం), చెన్నానియన్ ఫుట్‌బాట్ క్లబ్ (ఇండియన్ సూపర్‌లీగ్ టీం), లాయడ్ బీటి గోల్ఫ్ ప్రోఎంఎలకు లాయడ్ సంస్థ స్పాన్సరర్‌గా వ్యవహరిస్తోంది. మహేష్‌బాబు ప్రచారం ద్వారా తమ ఉత్పత్తులకు మరింత ఊతం లభిస్తుందని సింఘాల్ తెలిపారు. ఎయిర్ కండిషనర్లు, ఎల్ఇడి టివిలు, వాషింగ్ మిషన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ ప్యూరిఫయర్లు, వాటర్ డిస్పెన్సర్‌లు, ఇతర గృహోపకరాలను ల్లాయడ్ సంస్థ ఉత్పత్తి చేస్తోంది. 1956లో ఈ సంస్థ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరెన్నికగన్నది.

# తమిళ రాజకీయానికి శుభం కార్డు


జయలలిత సమాధిపై శపథం చేస్తున్న శశికళ


గవర్నర్‌నుంచి ప్రమాణ పత్రం అందుకుంటున్న పళనీస్వామి

కాల ప్రభావం రుతువుల పైనే కాదు ...వ్యక్తులపైకూడా వుంటుందని తెలపడానికి తమిళనాడు రాజకీయాలే నిదర్శనం.. క్షణం క్షణం ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ప్రస్థానంలో పీఠంపై అధిష్టించడానికి సిద్ధంగా ఉన్న శశికళ సుప్రీంకోర్టు తీర్పుతో జైలు పాలయ్యారు. ముఖ్యమంత్రి పదవికి నువ్వా..నేనా అన్నట్లుగా సాగిన రాజకీయాల్లో శశికళతోపాటు పన్నీర్ సెల్వంలు దూరం అయ్యారు. ఈ అధికార పోరాటంలో పళనీ స్వామి పదవిదక్కించు కున్నారు. విధి విచిత్రం అంటే ఇదేనేమో..

తమిళనాడు రాజకీయాల్లో మాజీ ముఖ్యమంత్రి జయలలితకు అత్యంత విధేయుడిగా పేరు తెచ్చుకున్న పన్నీర్ సెల్వం ఆమె జైలు కెళ్లినప్పుడు వినయంతో పరిపాలన సాగించిన వారిగా పేరు తెచ్చుకున్నారు. జయలలిత మరణం ముందే ఆయనను ముఖ్యమంత్రిగా నియమించడానికి కూడా అదే కారణమైంది. జయలలిత వారసురాలిగా శశికళ తనను తాను ప్రమోట్ చేసుకున్నప్పుడు కూడా ఆయన అంతగా వ్యతిరేకించలేదు, సరికదా, ఆమె పార్టీ ప్రధానకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికై, పావులు కదుపుతూ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించడానకి పన్నీర్‌ను రాజీనామా చేయాల్సిందిగా కోరినా సీతాదేవి ముందు హనుమంతుడిలా శిరసావహించి ఈనెల 6న పదవిని త్యాగం చేశారు. ఎందుకో అకస్మాత్తుగా ఆయనకుపదవిపై మోజు పుట్టింది. రోజంతా జయలలిత సమాధివద్ద మౌనంగా కూర్చొన్న పన్నీర్ అనూహ్యంగా ఎదురుతిరిగి అమ్మ ఆత్మ తనతో మాట్లాడిందని తనే పదవికి అర్హుడనంటూ తిరుగుబాటు జెండా ఎగురవేశారు. బీజేపీ ఈ ఎపిసోడ్‌ని సాగతీయడంతో విజయం సాధించింది. జయలలిత, శశికళలపై కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన అక్రమాస్తుల కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించేవరకు గవర్నర్ విద్యాసాగర్‌రావు ఏ వర్గానికీ ప్రమాణ స్వీకారానికి అనుమతించలేదు. అయితే ఇది రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్రంలో గోడదూకుడు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని బీజేపీ నేత సుబ్రమణ్యస్వామితో సహా అనేక మంది రాజకీయ పండితులు బీజేపీని విమర్శించారు.

ఇందుకు ప్రధాన కారణం శశికళ చట్టబద్ధంగా వ్యవహరించడమే.. నిజానికి శశికళకు ప్రజల మద్దతు లేదు. ఆమె రాజ్యాంగేతర శక్తిగానే ఉన్నారు. జయలలిత మరణం వెనుక శశికళ ఉందని తమిళ ప్రజల్లో అనుమానాలున్నాయి. అయినా పోయెస్ గార్డెన్ రాజకీయాలు తెలివిగా వినియోగించుకొని ,ఎక్కడా రాజ్యాంగాన్ని ఉల్లంఘించకుండా తన కండ, ధన బలంతో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తన మార్గాన్ని సుగమనం చేసుకున్నారు. పార్టీ పదవి చేజిక్కించుకొని సంతృప్తి పడతారేమోననుకున్నవారికి షాక్ ఇస్తూ పన్నీర్ సెల్వంను రాజీనామా చేయించారు. ఈ నేపథ్యంలో ఏ అవాంతరం లేకుండా పకడ్బంధీ ఏర్పాట్లు చేసుకున్నారు. అయినా విధి వక్రించి ఆమె బెంగుళూరులోని పరప్పణ అగ్రహారజైలుకు సాధారణ ఖైదీగా చేరుకున్నారు. అయినా పార్టీపై తన పట్టును కోల్పోలేదు.తన సోదరి కుమారుడు టీటీవీ దినకరన్, మేనల్లుడు వెంకటేష్‌లను రంగంలోకి దించి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఫిబ్రవరి 16 గురువారం తప్పనిసరి పరిస్థితుల్లో గవర్నర్ విద్యాసాగర్‌రావు పళనీస్వామితో ప్రమాణస్వీకారం చేయించారు. ఆయన శనివారం బలనిరూపణకు సిద్ధమయ్యారు.

శశికళ జైలుశిక్షతో గోల్డెన్ బే నుంచి ఎమ్మెల్యేలు బయటపడతారనుకున్నా ...నిరాశే మిగిలింది. పోలీసులు కరెంటు కట్ చేసినా, నీటి సౌకర్యాన్ని అడ్డుకుంటామని భయపెట్టినా అక్కడ నుంచి ఎమ్మెల్యేలు కదలలేదు. పన్నీర్ సెల్వానికి ఆయనతో కలిపి ఇప్పటికీ 10 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉండటంతో "పన్నీర్ కు కన్నీరు" మిగిలింది. ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యేలంతా మళ్లీ గోల్డెన్ బేకు తరలివెల్లడంతో బీజేపీ కూడా డీలా పడింది. తమిళ రాజకీయాలల్లో జోక్యం చేసుకోబోమని ఎప్పటిలానే తెలపడంతో పాపం పన్నీర్ సెల్వం రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.

**– ఖాన్**

## తట్టుకుంటారా ? తప్పుకుంటారా ? !

### పన్నీర్‌సెల్వం రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు



**న్యూఢిల్లీ :** అన్నాడీఎంకేలోను, రాష్ట్రంలోను సంక్షోభం ముగిసిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్ సెల్వం రాజకీయ భవిష్యత్తు ఏమిటనే ప్రశ్న తలెత్తుతోంది. శశికళ వర్గానికి చెందిన ఈ.పళని స్వామి గురువారం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో పన్నీర్‌సెల్వం క్షతగాత్రుడిగా మిగిలిపోతారా అన్న అనుమానాలు తలుత్తుతున్నాయి. తనకు 125 మంది శాసన సభ్యుల మద్దతు ఉందని పళనిస్వామి ప్రకటించగా, తనకు ఉన్న కొద్దిమంది శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల మద్దతుతో ఆయన ఏమి చేయగలరన్నది కీలక ప్రశ్న.

అన్నాడీఎంకేపై శశికళ పూర్తి పట్టు సాధించారనేది స్పష్టం. పన్నీర్‌సెల్వం మాత్రం 50 మంది పార్లమెంటు సభ్యుల్లో పదిమంది,135 శాసనసభ్యుల్లో ఎనిమిది మంది మద్దతు మాత్రమే సాధించడం పార్టీపై శశికళకు ఉన్న పట్టు తెలుస్తోంది. అన్నడీఎంకే ప్రిసీడియం చైర్మన్, పార్టీలో నెంబర్ టు అయిన ఇ.మధుసూదనన్ ఈనెల పదో తేదీన పన్నీర్ సెల్వానికి మద్దతు తెలపడం ద్వారా శశికళ తన ఎత్తుగడలకు పదను పెట్టగలిగేలా చేయగలిగారు. అయితే, ఉన్నత న్యాయస్థానం శశికళకు శిక్ష విధించడం తమకు కలిసివస్తుందని పన్నీర్ సెల్వం వర్గం భావించింది. గోల్డెన్ బే రిసార్ట్సులో ఉన్న శాసనసభ్యులు తమ వద్ద వచ్చేస్తారని, తద్వారా తమకు మెజారిటీ లభజంచగలదని పన్నీర్‌సెల్వం పెట్టుకున్న ఆశలు నెరవేరలేదు. ఆమెకు శిక్ష పడిన తరువాత 12 గంటపాటు తన వర్గం శాసనసభ్యులతోనే గడిపిన శశికళ వారిలో ధైర్యాన్ని నింపగలిగి పన్నీర్ సెల్వం వైపు వెళ్లకుండా చేయగలిగారు. తన స్థానంలో పళనిస్వామినీ శాసనసభాపక్షం నేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా పన్నీర్‌సెల్వంపై విజయం సాధించగలిగారు. పళనిస్వామి పదవీ బాధ్యతలు స్వీకరించడంలో శశికళ వర్గంపై పట్టు సాధించడంపన్నీర్ సెల్వానికి కష్టసాధ్యమైనది. అయితే, ఆయన శశికళను కట్టడిచేసే యత్నాలకు స్వస్తి చెప్పలేదు. ఇందులో భృాగంగా పార్టీ ప్రధాన కార్యదర్శిగా శశికళ ఎన్నికను ప్రశ్నిస్తూ ఎన్నికల సంఘానికి ఆయన వర్గానికి చెందిన రాజ్యసభ సభ్యుడు మైత్రేయన్ ద్వారా ఫిర్యాదు చేయించారు. ఆమె ఎన్నికను ఎన్నికల సంఘం గుర్తించకపోతే పన్నీర్ సెల్వం, ఇతరులపై శశికళ తీసుకున్న చర్యలు రద్దయిపోతాయి. జయలలిత చేత సస్పెన్షన్‌కు గురై తరువాత పార్టీలో కి తీసుకుని పార్టీ బాధ్యతలు తన కుటుంబ సభ్యులకు అప్పగిస్తూ శశికళ తీసుకున్న నిర్ణయాలు ప్రశ్నార్ధకంగా మారతాయి. చివరకు పళనిస్వామికి మద్దతు పలుకుతున్న 124 మంది శాసనసభ్యుల్ని మచ్చిక చేసుకుని విశ్వాస ప్రకటనకు ఓటు వేయకుండా చూసుకోవలసిన బాధ్యత కూడా ఇప్పుడు పన్నీర్‌సెల్వం వర్గంపై ఉన్నది.పళనిస్వామి విశ్వాసపరీక్షలో నెగ్గలేపోతేనే పన్నీర్‌సెల్వానికి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం లభిస్తుంది. అలా జరగకపోతే మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు సుదీర్ఘకాలం వారు వేచివుండాల్సిన పరిస్థితి.

## ఖబరస్తాన్ మార్కింగ్‌ను అడ్డుకున్న ముస్లిం పెద్దలు



**రాజధాని ప్రతినిధి-విజయవాడ (వన్‌టౌన్) :** తారాపేట ఖబరస్తాన్‌ను ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి పనులు చేపడతామంటూ మార్కింగ్ ఇచ్చేందుకు వచ్చిన కార్పొరేషన్ ఎ.ఈ.డి.ఈ బిల్డింగ్ ఇన్స్‌స్పెక్టర్ తదితరులను ముస్లిం సోదరులు, మత పెద్దలు అడ్డుకున్నారు. ఖబరిస్తాన్ ఏరియాకు సంబంధించి గతంలోనే మార్కింగ్ వేయగా దానిపై కోర్టులో పిటీషన్ దాఖలు చేయడంతో కోర్టు స్టే ఉత్తర్వులు ఇచ్చిందని, ఇప్పుడు మరలా అభివృద్ధి పేరుతో నిధులు వచ్చాయని మార్కింగ్ ఇవ్వడం చట్టం వ్యతిరేకమంటూ కార్పొరేషన్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ షేక్ ఆసీఫ్ అక్కడి చేరుకుని నిధుల గురించి తనకు ఎటువంటి సమాచారం లేదంటూ కోర్టు ఉత్తర్వులు ధిక్కరించి ఎలా మార్కింగ్ ఇస్తారని మండి పడ్డారు. ఈ మేరకు సిబ్బందిని పంపేసిన తరువాత కార్పొరేషన్ సిబ్బంది వైఖరిగా నిరసిస్తూ ర్యాలీగా వెళ్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సాయంత్రం జరిగిన సర్కిల్ 1 అదాలత్‌లో సైతం ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు అందించినట్లు కార్పొరేటర్ తెలపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు హబీబుల్ రహేమాన్, అల్తాఫ్, ఖాదర్, వైసీపీ నాయకులు ఎంఎస్ బేగ్, నాసర్, తదితర ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ కేంద్రాలపై కఠిన చర్యలు



**మచిలీపట్నం, రాజధాని ప్రతినిధి, వి. నాగేశ్వరరావు :** చట్టాన్ని అతిక్రమించిన గర్భస్థ శిశువు లింగనిర్ధారణ పరీక్ష కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కామేశ్వర ప్రసాద్ అన్నారు. శుక్రవారం డిఎంఅండ్‌హెచ్ఒ కార్యాలయంలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరిక్షల నిషేధ చట్టం జిల్లా స్థాయి ఎడ్వయిజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 281 అల్ట్రా స్కానింగ్ సెంటర్లు కొత్తవి నమోదు అయ్యాయని అన్నారు. ఇప్పటిదాకా 1059 స్కానింగ్ సెంటర్లకు సంబందిత వైద్యాధికారులు తనిఖీలు నిర్వహించి నెలవారి నివేదికలు సమర్పిస్తున్నారన్నారు. చట్టాన్ని అతిక్రమించిన ఒక స్కానింగ్ సెంటరును సీజ్ చేయటం జరిగిందన్నారు. ఈ అంశాన్ని ప్రతి నెల జరిగే ప్రోగ్రాం అధికారుల సమావేశం ఎజెండాలో చేర్చి సమీక్షిస్తున్నామని అన్నారు. గర్భదారణకు ముందు లింగ నిర్ధారణ మరియు జననానికి ముందు లింగ నిర్ధారణ క్రిమినల్ అపరాధమని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 1994లో పిసి మరియు పిఎన్‌డిటి చట్టం అమలులోకి తెచ్చిందన్నారు. ఈ పరీక్షలు జరిపే దయాగ్నస్టిక్ కేంద్రాల రిజిస్ట్రేషన్ తప్పని సరి అన్నారు. ఈ చట్టం అతిక్రమించిన డాక్టర్లు, పరీక్షలు చేయించుకున్న వారు ఇరువురు అపరాదులే అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాజీవ్ మాట్లాడుతూ ఈ చట్టం గురించి మరింత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని, ఇందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని, ప్రకటనల ద్వారా, పోస్టర్ల ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సహకారంతో త్వరలో వర్క్‌షాప్ నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఒ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిఎంఅండ్‌హెచ్ఒ శాస్త్రి, లక్ష్మీబాల, చాముండేశ్వరి, సుబ్రమణ్యం, లీగల్ కన్సల్టెంట్ కోటేశ్వరావు, అమృతం, సీతమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ జోవాతాన్, డెమో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలతోనే ప్రగతి



అహ్మద్, శైలజ, విశాలాక్షిలను ప్రతిభా పురస్కార్ అవార్డులతో సన్మానిస్తున్న ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్

**రాజధానిప్రతినిధి**

**ఇబ్రహీంపట్నం, :** బోస్‌తో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్, పిఆర్‌టియు సేవాదళ్ ఈ కార్యక్రమ సౌజన్యకర్త డి. శ్రీను గారు ప్రభుత్వ పాఠశాలలతోనే ప్రగతి సాధ్యమని, అందుకే పిఆర్‌టియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతిభా పురస్కార్ అవార్డులతో ఉపాధ్యాయులను సత్కరిస్తుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం నందలి వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2015-16 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించి ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ఠపరచిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పురస్కారం అందచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కొండపల్లికి చెందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కె. ఫకీర్ అహ్మద్ – హిందీ, కె. లక్ష్మీనారాయణ – తెలుగు, కె. శైలజ – ఇంగ్లీష్, వి. శ్రీనివాస శాస్త్రి – గణితం, పిండిప్రోలు విశాలాక్షి – (సోషల్), ఉపాధ్యాయిలను ప్రతిభా పురస్కార్ అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండపల్లి ప్రధానోపాధ్యాయులు జి.బి.కె. సుధారాణి మాట్లాడుతూ అందరూ అక్షరాస్యులైతేనే అసమానతలు రూపుమాపవచ్చని, మా స్కూలు విద్యార్థులను ఉన్నత విలువలు న్యాయకత్వ లక్షణాలు కలిగిన విద్యార్థులుగా స్కూలు సిబ్బంది తీర్చిదిద్దడం అభినందనీయమంటూ మనిషిలోని జ్ఞానం, విద్య శక్తి సామర్థ్యాలను ఎవరూ తీసుకోలేరని, విద్యకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, అవకాశం వున్నవారు పేద విద్యార్థులకు తమ సహాయం అందచేయాలని అన్నారు. ఫకీర్ అహ్మద్ మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణానికి మన విద్యావ్యవస్థలే మూలమని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే, వారు ఉన్నత శిఖరాలకు ఎదిగి మరికొందరు విద్యార్థులకు వారు సహాయమందిస్తారని అన్నారు. కె. శైలజ మాట్లాడుతూ మా కొండపల్లి బాలురు హైస్కూల్ ప్రతిభావంతులకు నిలయమని కొనియాడారు. కె. శ్రీనివాస శాస్త్రి తన మనసులోని మాటను చెబుతూ... మా స్కూలులో ఉత్తమ విలువలు, క్రమశిక్షణ, అత్యుత్తమ ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామన్నారు. కె. లక్ష్మీనారాయణ తన అంతరంగాన్ని చెబుతూ కాలానుగుణంగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులతో పోటీగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. విశాలాక్షి ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఉంటాయనేదానికి ఇదే నిదర్శనమని గత ఏడాది 10వ తరగతిలో కొండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో వచ్చిన ఫలితాలే అందుకు తార్కాణమని అన్నారు. ఈ ఏడాది కూడా జరుగబోయే 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించటానికి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషితోపాటు విద్యార్థుల తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా అవసరమని విశాలాక్షి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని, దాన్ని అందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. తమకు తమను సన్మానించిన రాష్ట్ర కన్వీనర్ పిఆర్‌టియు శ్రీ డి. శ్రీను గారికి స్కూలులో సబ్జెక్ట్సులో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు మరియు ప్రాధానోపాధ్యాయులను శ్రీమతి జి.బి.కె. సుధారాణి గారికి, సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియచేశారు.

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు రాష్ట్రవ్యాప్తంగా
విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెం:9440662699
Email : Info@rajadhanivartalu.com




సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక, రాజకీయ,వారపత్రిక
రాజధాని వార్తలు
క్లాసిఫైడ్స్ - రూ.500/- మాత్రమే
94406 62699, 96768 44442

Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan, Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18